రామమూర్తి, బేహరా

గంజాం రెడ్డిమహాజనసభ రెడ్ల చరిత్రసంగ్రహాము

బ్రహ్మపురస్థిత, 1918

Record no. 781

Rāmamūrti, Bēharā

Gañjām Reḍḍimahājanasabha Reḍla caritrasaṅgrahamu

Brahmapurasthita, 1918

Record no. 781

రామమూర్తి, బేహరా.

గంజాం రెడ్డిమహాజనసభ రెడ్ల చరిత్రసంగ్రహము.- 1. కూర్పు.- బ్రహ్మపురస్థిత : ఎమ్. ఎల్. భోజరాజు, 1918.

x, 79 p. ;19 cm.

Record no. 781

Rāmamūrti, Bēharā.

Gañjāṃ Reḍḍimahājanasabha Reḍla caritrasaṅgrahamu.- 1. kūrpu.- Brahmapurasthita : Em. El. Bhōjarāju, 1918.

x, 79 p. ;19 cm.

Record no. 781

తెల్గు చరిత్ర సంగ్రహము

చరిత్ర

సం॥ 499

అం॥ 12810

781

గంజాంమండల రెడ్డిమహాజనసభ

——.o:——

రెడ్లచరిత్రసంగ్రహము

బెహరా రామన

గంజాం రెడ్డిమహాజన సభ

రెడ్డచరిత్రసంగ్రహము

ఇది

గంజాం మండల రెడ్డిమహాజన సంఘమువారి ప్రేరేపణ

భేహరా రామమూర్తికవిచే

వ్రాయంబడి

శ్రీ బ్రహ్మపురస్థిత

ఎమ్॥ ఎక్॥ భోజరాజుగారి స్వకీయ

శ్రీ మత్స్యావతారసింహ

ముద్రాక్షరశాలయందు ముద్రితము

1918.

ప్రథమకూర్పు 1000 ప్రతులు

పీఠిక.

ఓ మహాశయులారా!

ప్రపంచోత్పత్తియందు మానవులకు జాతిభేదము లేదు. మొదట దిగంబరులుగాను అనాగరికులుగానుండి కంద మూలఫలంబు లాహారంబులుగా గైకొనుచుండిరి. వారుమిక్కిలి సత్యవంతులును దైవభక్తులునై యుండిరి. రానురాను కృషి చేయుట, వస్త్రాభరణములు ధరించుట, గృహనిర్మాణంబులు గావించుకొని నివసించుటయు నభ్యసించిరి. ఇటుల కాలక్రమమున మానవసృష్టి విజృంభించుటచే మానవులుసంఘములుగా నేర్పడి వేరువేరు స్థానంబులకేగి నివసింపసాగిరి. క్రమంబున ఆయాసంఘములవారికి ఐకమత్యములు తప్పి భిన్నులై మారిరి. ఆయాతెగలవారి బుద్ధిబలంబులచే దేశానుకూలములగు భాషయు వస్త్రాభరణములును, విద్యయు, భోజ్యములును యేర్పాటు చేసికొనిరి. ఒక్కొక్క కుటుంబములోనే సాత్వికగుణులు దేవతారాధనచేయుటయు, రాజసగుణులు సమరంబు సేయుటయు, తమోగుణులు వాణిజ్యము, కృషిచేయుటయు, విద్యావిహీనులు సేవకావృత్తిచేయుటయు కలిగియుండెను. మరికొంతకాలమునకు రానురాను గుణగణ్యతలచేతను బ్రాహ్మణులనియు, క్షత్రియు

లనియు, వైశ్యులనియు, శూద్రులనియు జాతిభేదంబులు పెట్టుకొనిరి. గుణముననుసరించి జాతి యేర్పడెను. పిమ్మట గుణముల వలననే జాతులుకూడా మారుచున్నటుల కానబడుచున్నది. జాతియనునది జన్మననుసరించి వచ్చుచున్నది. ఇవ్విధంబున కల్పింపబడుజాతులు మాయకు లోబడి అరిషడ్వర్గంబులుదగిలి దైవనిగ్రహులై సోదరభావమును విడచి నిష్ప్రయోజకులై తమకు పుట్టలోని చదలు పుట్టిగిట్టినరీతిని కాలుని జాలంబున దగిలి భూమిపాలగుచున్నారు.

మన పూర్వులు ఆంధ్రదేశంబున నేబుట్టి ఆంధ్రదేశంబుననే పెరగి చక్రవర్తులై చీకసముద్రము పర్యంతము రాజ్యపరిపాలన మొనర్చినటుల గ్రంథములవలన తెలియవచ్చుచున్నది. వారు వీరులును, శూరులును, ధర్మపరిపాలకులును, కీర్తివంతులును, దేవచింతాపరులును అయివుండిరి. వారివంశజులమైన మనము యీగంజాము మండలమందెట్టి అవస్థలయందున్నవారమో మనమెల్లరము యెరిగియున్నవారమే కదా! ఇందుకు కారణము విద్యను నిరాకరించుటయే. అమూల్యమైన విద్యాధనము నాశింపక కృషికులమై తమకు రానురాను దరిద్రులమైయున్నారము. మనహిందూదేశమును పాలించుచున్న ఆంగ్లేయప్రభువులు ధర్మపరిపాలకులై లోకోపకారులై పక్షపాతరహితులయి యెల్ల విద్యలుకరతలామలకలంబుగా దెలియునటుల వెల్లడిపరచి గ్రంథములు ముద్రణముచేయించుచు జాతిభేదములు నెంచకయెల్లరు

విద్యావంతులై ప్రకాశింపగలందులకు పాటుపడుచు మనదేశమందెల్లెడల విద్యాలయములు ప్రతిష్ఠించి యెల్లజాతులవారికి రాజకీయస్థానములలో నుద్యోగము లిప్పించుచుండుట మనము చూచుచున్నారము కదా! వీరిపరిపాలనలో మనదేశస్థులందరు విద్య, నాగరికతాదిభోగభాగ్యములను సంపాదించుచుండుటమనము జూచుచున్నారముగదా! మనము విద్యావిహీనులగుటచేతను మనపూర్వులయొక్క చరిత్రలను తెలుసుకొనలేకను అంధకారకూపంబునబడియున్నారము. కావున యిప్పుడయినను ప్రకాశములోబడి విద్యావంతులమగుటకు వలయు ప్రయత్నంబులు జేయవలయునని సంఘమువారిని ప్రార్థించుచున్నాడను.

మన జాతమునుగురించి మాటలాడు విషయమై ప్రస్తుతము ఛత్రపురనివాసులును, ఆంధ్రగీర్వాణోత్కలాంగ్లేయ భాషాప్రవీణులును, వైద్యవిద్యావిశారదులును, కవీశ్వరులును అగు మ॥రా॥రా॥ శ్రీ బెహరా- రామమూర్తి పట్నాయకులు గారితో మనవిచేయగా వారు నాయెడలగల దయచేతను సంతసించి నాయెడనమర్చును పూర్వగ్రంథసహాయమున నొక యుపన్యాసమిచ్చెదనని చెప్పి 500 సం॥రముల క్రిందటి మన రెడ్డి వంశముయొక్క చరిత్రసంగ్రహ పూర్వకముగా నుపన్యసించినందుకు మన రెడ్డిసంఘమువారందరము వారియెడల కృతజ్ఞులుమై గురుభావముంచగలందులకు కోరుచున్నాడను. వారుచాలా పరిశ్రమతీసుకొని అనేక గ్రంథావలోకనముచేసి యీగ్రంథ

మును వారినందుకు వారికనేక వందనములు చేయుచున్నాడను.

1918 వ సంవత్సరం మార్చి నెల తే 24, 25 దీలను లొద్దపుట్టిగ్రామంలోజరిగిన మహాసభకు [redacted] దయచేసిన

1 మ॥రా॥రా॥శ్రీ రాయ్‌సాహేబుపరశురాంపాత్రులుగారు, బి.ఎ.,బి.ఎల్,

2 ,, కోకా-అప్పారావునాయుడుగారు, బి. ఏ, బి.ఎల్,

3 ,, పాకల-నారాయణరావునాయుడుగారు,బి.ఏ,బి.ఎల్

4 ,, ఇమ్మానేని-నటరాజారావునాయుడుగారు.

వీరలు మనయందు కరుణించి మన సభలకు దయచేసినందుకుగాను వారికనేకవందనములు చేయుచున్నాడను.

ఈమహాశయులు మనజాతముయొక్క మేలుకోరినవారై మనలకు జ్ఞానోపదేశము చేసినందుకుగాను వారికి కృతజ్ఞుడనై యున్నాను. తే 24 దినాటి సభారంభమందు శ్రీమన్నారాయణుడు మా సంఘమువారియెడ కటాక్షించి పుష్పవర్షము వర్షింప జేసినాడేమో అనునట్లుగా నాదినమున చిత్రవృష్టిగా వర్షించెను.

ఈమహాకార్యము నెరవేర్చుటకుగాను నాకు యేర్పడిన నామిత్రులయిన ఆసి-నీలాద్రిరెడ్డిగారు వుద్యోగముపైనికర్నూలు జిల్లాకు వెళ్ళియున్నందున వారితండ్రిగారయిన తమ్మిరెడ్డిగారును అన్నగారగు జనార్ధనరెడ్డిగారును జగ్గయ్యరెడ్డిగారును చాట్ల-జగన్నాయకులురెడ్డిగారు, దల్లి-జగన్నాయకులు రెడ్డిగారు, పైల

అప్పలస్వామిరెడ్డిగారుకు పరమ సహాయులయి యీ మహాకార్యమును గట్టెక్కించినందుకు వారికనేకవందనములుచేయుచున్నాను.

ఈసభకు రాబడినవేలకొలది బంధుబృందమునకు భోజనాదిక్రియలందు సహాయమొనరించిన తమ్మిరెడ్డిగారియొక్కయు వారి కుటుంబములోను గ్రామములోనున్న స్త్రీ పురుషాదులయొక్క సహాయమునకు వారందరికిని కృతార్థుడగుచున్నాను.

ఈరెడ్డిమహాజనసభ సంవత్సరమున కొకతూరి యొక్కొకతావున జరుపుటకు యేర్పరచుకొని మనవారి విద్యాభివృద్ధినిగూర్చి సంభాషింప నిశ్చయింపబడెను. వచ్చెడిసభ ఇచ్ఛాపురమున జరుగును.

నేను బుద్ధియందుగాని విద్యయందుగాని, ధనమునందుగాని గొప్పవాడనుకాను. ఐనను నా తలంపుప్రకారము యీ మహాకార్యము జరిగినందుకు నాబుద్ధి కౌశలత్వమని చెప్పజాలను. శ్రీవెంకటేశ్వరస్వామివారి కటాక్షమువలనను నామిత్రులు ఆసి-తమ్మిరెడ్డిగారు, చాట్ల-జగన్నాయకులురెడ్డిగారు, దల్లి-జగన్నాయకులురెడ్డిగారు, పైల-అప్పలస్వామిరెడ్డిగారు వీరల సహాయముచేతనున్ను అనుకూలముగా జరిగెనని మనవి చేయుచున్నాను.

లొద్దపుట్టి
26—3—1918.

ఇట్లు బంధువిధేయుడు,
సుంకర - నారాయణరెడ్డి.

గంజాం రెడ్డిమహాజన సంఘమువారికి!—

ప్రెసిడెంటు సుంకర-నారాయణరెడ్డిచేయు విజ్ఞాపనము.

సీసమాలిక॥ శ్రీకరంబైన యీసృష్టిలోపల బహు
విధముల జాతులువెలయుచుండు
జగతిలోవిద్యను జదువుహీనులునైన
గొప్పవారనుచును మెప్పొంది
విద్యావిహీనులై వెలసెను నుత్తమ
జాతులు హీనులనరణినుంట
చూడగవిద్యయేసుండు ప్రధానంబు
దీనికి మనవారు హీనులైరి
గావున మనజాతి హీనంబు నొందెను
అనినాదు మిత్రుఁడౌ యాశివంశ
నీలాద్రిరెడ్డికి నెమ్మితోఁ దెల్పను
తగినయున్న నాతమ్ముఁడైన
శ్రీరామరెడ్డియు చెలిమిచంద్రారెడ్డి
లక్ష్మీనారాయణుల్ రయమ్ముతోడ
నిదిమంచిపనియని యింపుతో దిలకించి
వర్ణాభిమానంబు దీర్ఘముగను
జూపి సుంకరవంశజుడను నారాయణ
నాముఁడౌ నాతోడననిరి యిట్లు

మనమందరముగూడి మనకులస్వాములఁ
గలిగింపకార్యంబు జరుగుననుచు
ప్రబలయత్నంబులు విభవముతోఁ జేయ
నాసి-తమ్మయరెడ్డి యనుజుఁడైన
జగ్గయరెడ్డియు సరవితోవిచ్చేయ
దయముత నిచ్ఛాపురంబునకును
జని దళ్లివంశజ పదములకీర్తియా
వరజగన్నాథుని వాసిమీర
శ్రీచాట్లవంశాబ్ధి శీతకరుండు జ
గన్నాథరెడ్డితోఁ గలసి పైల
అప్పలస్వామి నామోదమును బొంద
నందరుగలసియు డెంకమలర
బంధుసమావేశ భవనంబునిర్మింప
వాగ్దానమొసగిన బరగనేను
ధైర్యంబునొందియు దరినున్న హరిపుర
వాసుఁడౌ వడ్డెనుదాసురెడ్డి
ఘనునకు దెల్పంగ ఘనకార్యమిదియని
తాను సహాయంబు తప్పకుండ
జేయుదుమనిపల్క బాయక నామిత్ర
రత్నమౌ నీలాద్రిరాయుఁగూడి
ఆహ్వానపత్రిక లతిరయంబున నచ్చు
గావించి మనబంధుగణముకెల్ల

నా మంత్రిణి మొనర్చ నా యెడ దయగల్గి
కడువేడ్క చినపాన కామిరెడ్డి
ధరణిని చాటలపరశురామా రెడ్డి
నగిరెడ్లపోలయ నామునకును
జగతిని పిన్నింటి జగ్గయ రెడ్డియు
పూతిరామయ రెడ్డి పుణ్యుడనుగ
అప్పంస్వామియు ననఘుడౌ బడేవంశ
జలధి చంద్రుండల నీలరెడ్డి
కడుసుగుణాత్ముడు కలుషవిహీనుడు
ప్రహ్లాద సదృశుడు భవ్యయశుడు
వసుధ బాపనపురవాస్తవ్యుడలకాయి
పాపయ రెడ్డియు బరగువాని
రెడ్డిరామస్వామి రెడ్డియు మరి లోక
నాథరెడ్డి యనంగ నమరువాని
బంకెయ రెడ్డియు, బాలాజి రెడ్డియు
రత్నప్రధానియౌ రామసామి
సాధిసారధి రెడ్డి సరవితో పైల మా
ధయరెడ్డి పెదనిమాధయ్య రెడ్డి
వరకేలి కులజుడౌ వాసుదేవా రెడ్డి
జామివెంకటస్వామి, జగ్గురెడ్డి
పుష్పాడతోగులు మొదలగువారికి
నాహ్వానపత్రికలందజేయ

పూతి గోపాలుడు సీతరామదాసుడు
మొదలగువారలు ముదముతోడ
ఆహ్వానపత్రికలతిరయంబున బంచ
నందరురాగ నానందమయ్యె
ఆసిజనార్దను డలవాసుదేవుడు
పరమ సహాయులై పనులజరుప
పూతిఅప్పంసామి పుడమిరామయ రెడ్డి
వరబాలకృష్ణులు వచ్చియుండ
మిత్రమండలికెల్ల మేల్మియౌ నుత్సాహ
మాయెను సత్కార్యమాయెనింక
నాప్రయత్నంబును నలువురిలోపల
బడవేసితిని నేడు భవ్యుడైతి
కరుణార్ద్రహృదయులై గరిమతోడ కులాభి
మానంబుచూపుడు మానితముగ

తే॥ గీ॥ ధనముధాన్యంబు లిల శాశ్వతంబుగావు
వస్త్రభూషణములును శాశ్వతముగావు
అరయ భూములుమేడలు స్థిరముగావు
దృశ్యమెల్లను నస్యంబు విశ్వమునను
వసుధలో కీర్తియొక్కటె వాస్తవముగ
నెన్నిజన్మంబులందైన వెన్నుదన్ని
వచ్చుచుండునుగాన నవార్యముగను
గాన విద్యాభివృద్ధికై గడగిమీరు

జేయు సాహాయమున కీర్తి జెందగలరు
ధర్మపరతంత్రులార మీ ధర్మమిదియె
బహువిధంబుల నేనెంత బ్రస్తుతింతు
నింతవిరమింతు మిత్రులిం చెంత నిపుడు.

ఇట్లు
బంధుజనవిధేయుడు
సుంకర - నారాయణ రెడ్డి.

ముకాం లొద్దపుట్టి
తే 24 మార్చి 18.

శ్రీ గంజాం రెడ్ల మహాజన సంఘము

యొక్క

ఉపన్యాసము.

శ్లో॥ హేవిశ్వవంద్యభజతాం పరిపాలక స్త్వం
దాసస్య తేస్య పురుషస్తు నచాశ్రియోస్మి
ఆధారమేవ హృదయే తవ సందధంతం
మాంపాహి దేవభగవన్ శరణాగతం తే।

పద్యం॥ నీవు విశ్వవంద్యప్రోతు నిన్ను గొల్చువారి నీ
సేవ జేయు వార లన్య జేర నొల్ల రెప్పుడున్
భావమందు నీదె ప్రాపె నమ్మియుందునో మహా
దేవ నీవె నాకు శరణు దీను నన్ను గావవే॥

ఓ రెడ్డిమహాజనులారా,

అదృష్టానుసారముగ నెల్ల కార్యములు జరుగునని నమ్మి సోమరులై యేకార్యమును జేయక పశుప్రాయులై యుండు వారికి తెలివిగలుగునటుల లోకోపకార మొనర్చుటకు మహా పూర్వు లనేక గ్రంథములు వ్రాసియున్నారు.

గ్రంథబాహుళ్యభీతిచే వాటినిచట వివరణముగా వ్రాయలేదు. ఇందుకు దైవపౌరుషవిచారము కొంత తెలియవలసినదిగా నుండుటచేత అందునుగురించి సంగ్రహముగా జెప్పుచున్నాను. మన శాస్త్రములయందు కొన్నిచోట్ల అదృష్టము ముఖ్యమనియు మఱికొన్నిచోట్ల పౌరుషమే ముఖ్యమనియు చెప్పుచున్నారు. దీనికి కారణములనేకములుగలవు. వానినెల్ల చెప్పుటకిప్పు డనావశ్యకము. గనుక కొంచెముగా సూచించి చెప్పెదను.

1 శ్లో॥ భాగ్యవంతం ప్రసూయేథా, మాశూరం మాచ పండితం ।
శూరాశ్చకృతవిద్యాశ్చ, మమపుత్రా వనంగతాః॥

2 శ్లో॥ దైవమేవ పరంమన్యే, పౌరుషంతు నిరర్థకం॥

ఈ రెండు ప్రమాణము లనేక విషయములందు ముఖ్యముగా జెప్పుచున్నారు. ఇందుల ప్రథమప్రమాణము కుంతీదేవిచే చెప్పబడెను, ధర్మాత్ములయిన తన పుత్రులు సత్యమునకు కట్టుబడి యరణ్యవాస మనుభవించిన దుఃఖమును సహింపజాలని యా కుంతి శూరులై పండితులై యున్న తనపుత్రులు వనవాసము చేయవలసివచ్చెను. ఇపుడు శౌర్యపాండిత్యంబు లనుపయుక్తంబులయ్యెను. అదృష్టంబు ముఖ్యముగావున నోయమ్మా, నీవు భాగ్యవంతుడయిన పుత్రునిబడయుమని కోడలి నాశీర్వదించుట కేమాశ్చర్యము.

పాండవులు జూదమాడకున్నను, ఆడినపిమ్మట సత్యమునకు లోనుగాకున్నను దైవముయొక్క యోగ్యత తెలిసియుం

డును. లేక అరణ్యవాససమయమున సర్వశక్తుడైన శ్రీకృష్ణుడును నుత్తమక్షత్రియ రాజ్ఞియైన ద్రౌపదియు చెప్పినమాటల నయిన ధర్మరాజు వినియుండెనేని దైవశక్తి వ్యక్తమైయుండును

రెండవది, “దైవమేవ పరంమన్యే” అనువచనము శ్రీరాముడడవికి జనుతఱి దుఃఖముచే చెప్పినదగుటను యది సిద్ధాంతరూపమగునా! ఆసమయముననే “శ్లో॥ దైవపౌరుషయోరస్యవ్యక్తావ్యక్తిర్భవిష్యతి.” అనిపలుకుచు నీవు యోపనులుం జేయకుము. నేను రాజ్యభారంబు వహించెదనని చెప్పు లక్ష్మణునివచనములు రాముడు వినియుండెనేని “దైవమేవపరంమన్యే” అను వచనప్రాబల్యము వ్యక్తమై యుండును. యుధిష్ఠిరాదులకు వనవాసము పూర్వకర్మమువలననో ఐహికకర్మము వలననో ప్రాప్తమైయుండవచ్చును. అయినను వారత్తరి ప్రయత్నించి యుండిరేని వనవాసము తప్పిపోయియుండును. వారట్లు తప్పించుకొనుటకు ప్రయత్నములుచేసిన సత్యవాక్యపితృవాక్య పరిపాలనలు జరుగనేరవుకదా! గనుకనే వారు వానికిలోనై వనవాసకష్టము లనుభవించిరి. అట్లనుభవించిన యసాధారణ సుకృతంబు నపారయశంబు నొందుటచే వారి దుఃఖంబుదుఃఖంబునుగాదు ఆకష్టంబులుకష్టంబులునుగావు. ఐనను

శ్లో॥ అవశ్యం భావిభావానాం, ప్రతీకారో భవేద్యది
తథాదుఃఖైర్నవిష్యేరన్, నలరామయుధిష్ఠిరాః॥

అనగా దైవ నియమంబున నవశ్యంబుగా ప్రాప్తింపవలసిన విషయ

ములకు ప్రీతికారముండిన నల, రామ, యుధిష్ఠిరులు దమకు ప్రాప్తములయిన దుఃఖమును ప్రతీకారము గావించుకొనియే సుఖంబు బొందియుందురు. వారలందుకు ప్రయత్నింపకుండుటచే ప్రతిక్రియలేదని తెలియవలయును. అనుట మొదలగు వచనములు బొంకులా? అనగా నట్లుగాదు యిట్టివచనములన్నియు నర్థవాదములుగాని వేరుకాదు. అతిశయోక్తులు, శాస్త్రంబులనేగాక వాడుకమాటలయందునుగూడగలవు. "అడుగునకు లక్షవరాలిచ్చినను రాను" అనుటమొదలగునవిగలవు. స్థిరచిత్తుడయిన పురుషుండు నేడొక కార్యమారంభించి యెల్లి నాకార్యంబును ముగించి తత్ఫలంబును బొందురీతి, యీ జన్మంబున స్థిరచిత్తుడై యొకపనిప్రారంభించి యది సమగ్రంబు కాకుండిన ముందటిజన్మంబుననైన నక్కార్యంబు ముగించి తత్ఫలంబు బొందవచ్చునుగాన ఆలస్యంబు విడచి యుద్యోగవంతులై మనవలయును. అను ముఖ్యమయిన యభిప్రాయంబుస్థీకరించుకొరకు అనేకమైన కథోక్తులు చెప్పవలసివచ్చెను. ఇట్లీరున నే పౌరుషస్వరూపంబు వివరించినపుడు నర్థవాదములువక్కాణించియున్నారు. ఇట్లు స్థిరమైన చిత్తంబున యెల్లకార్యములం జేయవలయుననుటకూర్చి

శ్లో॥ యంయంవాపి స్మరన్ భావం, త్యజత్యంతే కళేబరం
తంతమేవైతి కౌంతేయ, సదా తద్భావభావితః॥

అనగా పురుషుండు తన మరణసమయంబున యెవ్విధమైన యభిప్రాయము మనమున దృఢముగ నిడుకొని మృతిజెందునో

తుదకు నవ్వాసనాబలంబుననే రాగలజన్మమున నవ్విధమయిన యభిప్రాయమునుపొందును. అనిసాక్షాత్ భగవంతుని వచనమెయున్నది.

దైవవాదులు భగవద్గీతయందు:—

శ్లో॥ సదృశంచేష్టతేస్వస్యాః, ప్రకృతేర్జ్ఞానవానపి
ప్రకృతిం యాంతిభూతాని, నిగ్రహః కింకరిష్యతి॥

అనగా యెట్టిజ్ఞానవంతుడైనను వాడు వెనుక జేసియుండెడు కర్మముయొక్క వాసన ననుసరించి నడువవలయును. ప్రాణులెల్ల వారివారి ప్రకృతి ననుసరించెదరు. కావున నిరోధము పనికిరాదను నర్థముగల శ్లోకము నొక ప్రమాణముగాగొని వాదించెదరు. ఆశ్లోకము ప్రమాణమైనదియైనను శ్రీకృష్ణుడు "నియతం కురుకర్మత్వం" అను మొదలగు వచనములచేత కర్మములజేయవలయునని విధించి, యిట్లువిధించిన విషయములను విడచి నడచువారు నరకముల బొందెదరని పలికి, "సదృశం చేష్టతే" అని సెలవుయిచ్చినారు. అయ్యది భగవదాజ్ఞ మీరి దుష్కర్మముల నాచరించి పాపభాగులగుటకు నిరోధింపతగదా? అనెడుప్రశ్నకు సమాధానరూపంబుగాని వేరులేదు. ఒక్కవిషయమును పూర్వాపర సందర్భముల నొక్కటిగొని నిర్ధరించవలయునుగదా! ఈ యర్థముగల శ్లోకమునకు ముందరజీవునకు ప్రీతివిషయమునందును రాగద్వేషములు నియతములనియు, యీ జీవునకు శాస్త్ర, జ్ఞాన, గురు, శుశ్రూషాదులచే వివేకమునొంది, రాగద్వేషాదుల కధీనముగాకయుండవలెను. ఇట్టివానికి ప్రకృతి

యేమియు చేయజాలదు. రాగద్వేషములువీనికి శత్రువులు, అను నర్థముగల శ్లోకము నానతిచ్చి పౌరుషసిద్ధాంతమునుచేసినారు దైవవాదులు ప్రాక్తనకర్మములు జేసెదము. కావున నాత్మకు ముఖ్యకర్తృత్వములేదు. అనియొక్క ప్రబలమైన యుక్తిచెప్పి కొన్నిప్రమాణములు జూపెదరు. ఆమేరకు సిద్ధించిన పురుషునకు కర్తృత్వమే లేనియెడల విధి నిషేధరూపంబులైన శాస్త్రము లెల్ల వ్యర్థంబులగునుగదా! మరియొక జన్మమున పాపకర్మ మొనరించువాడు తద్వాసనా బలంబున ముందటి జన్మంబులం దెల్ల పాపకర్మముల నొనర్చుచు తుదకు నరకదుఃఖముల పొంద వలసివచ్చును ఇట్లయిన పాపములకు ప్రాయశ్చిత్తములు వ్యర్థ ములగును. స్వర్గనరకాదిస్థితులు నిర్గతికంబులగును మరియును నొక జన్మకర్మమునకు పూర్వజన్మకర్మమే ప్రేరకమై యుండెనేని యీకర్మమునకు తత్పూర్వజన్మకర్మమును దానికిదాని వెనుకటి కర్మమును ప్రేరకము గావలసివచ్చును. ఈ తీరుననే యోచిం చుచువచ్చిన ప్రథమసృష్టియందు ప్రాణులకు పూర్వకర్మము గలదని యేతీరుననైన సిద్ధాంతింపనగునా? లేదుగదా! అట్లయిన ప్రాణులందు కొందరు పుణ్యాత్ములు, గొందరుపాపులు నగుటకు కారణమేమి? కర్మములుజీవములంబోలి యసంఖ్యాతములై య నాదిభూతంబులైయుండుటచే ప్రథమసృష్టియందాయాజీవముల కాయాకర్మములు ప్రాప్తములగును. అనిచెప్పెదరేమో! అప్పు డొకనికి పుణ్యకర్మమును మఱియొకనికి పాపకర్మమును వేరవా నికి మిశ్రమకర్మమును గలుగుటకు కారణమేమనుప్రశ్నపుట్టును.

సర్వభూతసముడై, సకల జగన్నియామకుడైన భగవం తుడు స్వేచ్ఛచేత కొందరికి పుణ్యకర్మమును, కొందరికి పాప కర్మమునొసంగుటెట్లగును. ఆరీతినొసంగెనేని పక్షపాతియగును గదా! సత్యజ్ఞానానంద స్వరూపుడైన వానియందు లేని దోషం బు ఆరోపించుటెట్లు? కావున అట్లుచెప్పుటసరికాదు. మరియు “బుద్ధిఃకర్మానుసారిణీ” యను వచనమొక్కటి వాడుకయందు కలదు. దైవవాదులు దీనినొక ప్రమాణముగాచెప్పెదరు. ఇది యేగ్రంథమునం దెవ్వరిచే చెప్పబడెనో ప్రకరణజ్ఞానము లేక యర్థకల్పనచేయుట యుక్తముకాదు. అయినను యిత్తీరున చెప్పవచ్చును ఎట్లనగా బుద్ధి అనుశబ్దము, “బుధ అవగమనే” అను ధాతువుచే పుట్టినది. దీనియర్థము తెలివియగును. ఈ తెలివి మనుష్యునకు తానుచేసిన వ్యవసాయమువల్ల కలుగునది కాని వేరులేదు. వాడు పుట్టినపుడే బుద్ధియును తోడబుట్టియుం డెనేని మూడుసంవత్సరముల బాలుడును సర్వజ్ఞుడుగా నుండ వచ్చునుగదా! ఇట్లయిన బాల్యాద్యవస్థా వ్యవహారంబులు వ్య ర్థంబులగును గావున “బుద్ధిఃకర్మానుసారిణీ” అనగా పురుషు డెవ్విధమైన కర్మమునుజేయుచున్నాడో యాకర్మమున కనుగుణ ముగ బుద్ధియుండును. అనగా వానివ్యవసాయమునకు దగినట్లు విషయజ్ఞానము జనించును. అనుతాత్పర్యము యుక్తమైనదిగాని పూర్వకర్మము ప్రేరకమనిచెప్పుట యుక్తముకాదు. ఈ కారణ ములచేత పౌరుషమే ప్రధానమైనదనుటకు అనేక ప్రమాణము లుగలవు. గ్రంథవిస్తరభీతిచే వివరింపలేదు. ఈపౌరుషపారమ్య

సిద్ధినివిని, దైవపారమ్యబుద్ధిని విడచి యలసుడై యుండి తన సుస్థితిని చెరచుకొనిన రావణునిరీతిని "ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః" అను శ్లోకార్థమునవలంభించి ఫలంబుగన్న శ్రీరామమూర్తిని మనమనంబున నాలోచించుకొని యెల్ల వారును పురుషాకారము నంగీకరించుట సుశ్రేయము. కావున సౌమిత్రుండారా, పురుష ప్రయత్నములచేతను కానటువంటి కార్యముండదు. దేవుడేగలడు. వాడేసమస్తమును మనకు చేసి పెట్టగలడను వ్యర్థప్రియత్నములనువిడచి మనము విడునక చేయు ప్రయత్నములవలన కార్యసిద్ధిని పొందగలము గావున యిపుడు మీ రెడ్డిమహాజనసంఘమువారి ప్రయత్నములు నిర్విఘ్నముగా కొనసాగుటకై మీసంఘము వారందరు భిన్నాభిప్రాయములను విడచి పట్టుదలబూని, ఏకపథగాములై ప్రవర్తించి కృతార్థులగుదురుగాత!

ఇట్లు బుధవిధేయుడు,

బెహరా - రామమూర్తి.



రెడ్లయొక్క చరిత్ర సంగ్రహము.

శ్లో॥ శ్రీపద్మనాభ పురుషోత్తమ వాసుదేవ
వైకుంఠమాధవ జనార్దన చక్రపాణె
శ్రీవత్సచిహ్న శరణాగత పారిజాత
శేషాద్రిశేఖరవిభో తవసుప్రభాతం॥

తే.గీ. శ్రీకరుండును బుధజన సేవితుండు
పాపరిపు షట్క భవపుంజపారగుండు
యిలను తిరుపతి శ్రీ వెంకటేశ్వరుండు
కరుణతో మమ్ము రక్షించిగాచుగాత !

ఆ.వె. పుణ్యభూమియనుచు పొగడికనొందిప
విత్రభాగ్యకలన వెలసియున్న
ఆర్యకులులకెల్ల నాలయమైనట్టి
తెలుగు దేశమిదియె తెలియవినుడి.

ప్రమాణములంగా

ఈ తెలుగుదేశమునందు వాడుకగా యున్న అమరకోశమందు,- 'విప్ర క్షత్రియ విట్ఛూద్రా, శ్చాతుర్వర్ణ్యమితిస్మృతం" అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర లనువర్ణంబులునాలుగయ్యెను. ఇందుకు స్మృతిసారమందు "బ్రాహ్మణక్షత్రవిట్ఛూద్ర, శ్చతుర్వర్ణేజనోత్తమాః" అని చెప్పంబడి యున్నది. ఇందువలన మీరుత్తమజాతివారైనట్టు వేరుగా చెప్పనక్కరలేదు. మరియు మన తెలుగుదేశమువారికి ప్రధానమగునవి యాంధ్రగ్రంథములు. అంధ్రసూచకమును.

1 ఆంధ్రనామసంగ్రహము 3 ఆంధ్రభాషాభూషణము

2 ఆంధ్రనామశేషము 4 ఆంధ్రరత్నాకరము

5 ఆంధ్రభాషార్ణవము.

అను నీయయిదు గ్రంథములలో కడపటిదియగు నాంధ్రభాషార్ణవంబను నిఘంటికమునందు బ్రహ్మవర్గమున మొదటి సీసపద్యమునొక్క రెండవపాదమును చూడుము.

"నాలుగు చతుర్వర్ణ బాపన రాచ కో
మటి రెడ్డినాగనుమనుచునుండు"

అనగా మొదటినాలుగుజాతులు.

1 బాపనకులము 3 కోమటికులము

2 రాచకులము 4 రెడ్డికులము

అని యీప్రకారముగా చెప్పబడియున్నది. గావున శూద్ర

కులము అనగా రెడ్డికులము అని బోధించుచున్నందున నిది అనులోమవిలోమజాతులలోనిదికాక యుత్తమజాతియైయున్నది మరియు నీయాంధ్రార్ణవంబుననే శూద్రవర్గమునందు గల మొదటి సీసపద్యమును చూడుము.

"శూద్రనామంబులు శోభిలు నాల్వ
కొలమువారనియు కాపులనియు బళ్ళ
తద్విశేషమ్ములై తనరు గమ్మయని వెల్మయని
రెడ్డియనగను నటంచు"

అనియీప్రకారము వ్రాయంబడియున్నది. అనగానాలవకులమని చెప్పంబడు శూద్రకులమునకు "కాపులు" అనుపదంబు కలదు. "కాపులు" అనుమాటకర్థము వాస్తవ్యులు ప్రజలు అని చెప్పనగును. ఈదేశపు కాపులు అనగా యీ దేశపు ప్రజలని యర్థము.

శూద్రకులమనంబడు కాపులు మూడు విధములుగా చెప్పబడెను. అది యెట్లనగా:—

1 కమ్మవారు 2 వెలమవారు

3 రెడ్డివారు.

అని యీనిఘంటు ప్రమాణమైయున్నది. ఈ మూడుకులములును మొదటనొక్కటియైయుండవచ్చును. కాలక్రమమున శాఖాభేదములుపొంది వ్యాప్తియైనటుల గానుపించుచున్నది. ఇట్టిశాఖాభేదములు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యజాతులయందుకూడ గాన్పించుచున్నవి. ఇవి జాతిభేదములని చెప్పుటకు వీలుగానున్నట్టు

కానబడను. కమ్మలు, రెడ్లు, వెలమలు అను యీ మూడు జాతులవారు విశాఖపట్టణము, గోదావరి, కృష్ణామండలములందు మెండుగానున్నారు. వీరిలో జమీందారులు, గొప్ప సంసారులు అనేకులున్నారు. వారందరు సంపదలచేతను విద్యావిశేషములచేతను నిరంతర సర్వైశ్వర్య ప్రియులయి తులదూగుచున్నవారు. ఐశ్వర్యమునకు ప్రధానకరమైనది పవిత్రము, పవిత్రము నిచ్చునది జ్ఞానము. జ్ఞానోదయమునకు కారణము విద్య, విద్యావంతులయి దనరారుచున్నవారందరు నాగరికత్వమును బొందియున్నారు. ఈవంశము విశాఖపట్టణము, గోదావరి మొదలగు దక్షిణభాగములయందే విశాలముముగా కనబడుచున్నారు. గాని మన గంజాము మండలమందెక్కడను వ్రేలుచూప వీలు లేకయున్నదికదా! ఇందునుగూర్చి మన సభాసదులందరును యుక్తమైన ఆలోచనగావించి మన గంజాముమండలమందున్న రెడ్డిసంఘమువారు నాగరికులగుటకు దగిన యుద్యమము లొనర్చుట సర్వోత్తమము గనుక నిక్కార్యనిర్వహణమునకు తగిన ప్రయత్నము జేయుటయే మొదటి సారాంశమైయున్నది. అది యెద్దియనగ—

సంఘసమీకరణము.

అనగా రెడ్డికులమువారందరు నేకీభవించి సభలు గావించవలయుననుట యిందుకు ప్రధాన కారణము. సంఘమువారు సదుద్దేశములతో తమయొక్క బుద్ధియు, చాకచక్యమును, బలమును

నుపయోగపరచుమ తమ శక్త్యానుసారముగా ధనసహాయము కూడ చేసినయెడల నీబని తుదముట్టసాగుట కెంతమాత్రము నభ్యంతరముండదు. మానవులు ధనవంతులును, బలవంతులును కీర్తివంతులును అగుటకు ముఖ్యమగుసాధనము విద్యయే. విద్యావంతులు ఆచారవంతులై కులధర్మముల దెలిసికొని పవిత్ర చరిత్రములుగలవారగుదురు.

ఇందుకు దృష్టాంతములు.

పరాశరస్మృతిలో

"శ్లో॥ చతుర్ణామపి వర్ణానా, మచారోధర్మపాలకః
ఆచారభ్రష్టదేహానాం, భవేద్ధర్మపరాఙ్ముఖః"

అనగా బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు వర్ణములను నాచారమనునది ధర్మమును కాపాడుచున్నది. ఆచారభ్రష్టులజూచి ధర్మముమరలిపోవుచున్నదని తాత్పర్యము.

శ్రీభగవచ్ఛాస్త్రే శ్రీరువాచ.

"శ్లో॥ అవిప్లవాయ ధర్మాణాం, పాలనాయకులస్యచ
సంగ్రహాయచలోకానాం, మర్యాదాస్థాపనాయచ
ప్రియాయ మమవిష్ణోశ్చ, దేవదేవస్య శార్ఙ్గిణః
మనీషిణ్యైదిశ చారం, మనసాపిన లంఘయేత్."

అనగా ధర్మములు చెడకుండుటకును, కులములను పరిపాలించుకొరకును, లోకసంగ్రహార్థముకొరకును, మర్యాదాస్థాపనము కొరకును, నాయొక్కయు, శ్రీభగవంతునియొక్కయు ప్రియ

ము కొఱకును బుద్ధిమంతులు వేదోక్తానుష్ఠానమును మనస్సుచేత నైనను మీరి నడువకూడదు.

భారతానుశాసనికపర్వమునందు:—

"శ్లో॥ ఆచారాల్లభతేహ్యాయు, రాచారాల్లభతే శ్రియం
ఆచారాత్కీర్తి మాప్నోతి, పురుషః ప్రేత్య చేహచ
దురాచారోహి పురుషో, నేహాయుర్విందతే మహత్
త్రాసయంతి చ భూతాని, తథా పరిభవంతి చ
తస్మాత్కుర్యాదిహాచారం, యదీచ్ఛేద్భూతిమాత్మనః
అపిపాపశరీరస్య, ఆచారో హంత్యలక్షణం
ఆచారలక్షణో ధర్మః, సంతశ్చాచార లక్షణాః
సాధూనాంచ యథావృత్త, మే తదాచార లక్షణం॥"

అనగా పురుషుడు ఆచారముచే నాయువును సంపాదించ గలడు, ఐశ్వర్యమును పొందగలడు, దేహవియోగానంతరము కీర్తిని పొందగలడు. ఆచారభ్రష్టుడు దీర్ఘాయువును పొంద నేరడు. వానిని పిశాచములు భయమును అవమానపరచును. కావున తనకు ఐశ్వర్యముకోరువాడు యీభూమియందాచారము నవలంభింపవలయును. పాపదేహము గలవానికిని ఆచారమవలక్షణములను పోగొట్టుచున్నది. ధర్మమునకు నాచారమే లక్షణముగనున్నది. సత్పురుషులు ఆచారమే లక్షణముగ గలిగియున్నారు. సాధువులు యేలాగున నడుచుచున్నారో ఆచారలక్షణము లాలాగునేయున్నవి.

మఱియు, వాశిష్ఠసంహితయందు.

శ్లో॥ తస్మాత్సర్వ ప్రయత్నేనా, సత్కృత్యం సర్వదాచరేత్
ఆజ్ఞాతిక్రమణాద్విష్ణో, ర్విముక్తోపి నిబధ్యతే॥"

అనగా సర్వప్రయత్నములచేతను సర్వకాలములందు సత్కృత్యములనే ఆచరింపవలెను. భగవదాజ్ఞ మీరి నడచువాడు ముక్తుడుగాక బద్ధుడగును.

మఱియు, శ్రీరంగరాజస్తవమునందు—

"శ్లో॥ హార్దంతమస్సదసతీచ వివేక్తుమీశో
మానం ప్రదీపమివ కారుణికో దదాతి
తేనావలోక్య కృతినః పరిభుంజతేత
తత్రైవకేపి చపలాశ్శలభీభవంతి."

అనగా పరమదయాళుడయిన భగవంతుడు చేతనులయిన వారి అజ్ఞానాంధకారమును దెలిసికొని వీరికి సదసద్వివేకము కలుగ జేయుటకై ప్రదీపమువలె శాస్త్రము నుపకరించెను. బుద్ధిమంతులు ఆశాస్త్రదీపముచే సర్వేశ్వరుని స్వరూపమగు రూపగుణ విభూతి చేష్టితములంతయు దెలిసికొని ఉజ్జీవించు చున్నారు. దీపమునార్పెడు పురుగులు దీపమునార్పి తాము నశించునట్లు విద్యావిహీనులు శాస్త్రార్థములను తెలుసుకొనజాలక భగవన్నిగ్రహపాత్రులై తాము నశించుచున్నారు.

ఈకారణములచేత మనజాతము కేవలము విద్యావిహీనత్వమునుబొంది పరమ మూర్ఖత్వమును పొందియున్నది.

ఓ రెడ్డివంశసంభూతులగు సోదరులారా,

ఈ గంజాం మండలమందున్న మన రెడ్డిజాతము యీ జిల్లాయందలివారు కారు. మనజాతమునకు పూర్వజన్మభూమి గోదావరిమండలమైనట్టు నిశ్చయముగ తెలియ బడుచున్నది. ఇందుల పూర్వవృత్తాంతమును ముందుముందు విశదముగజెప్పచున్నాను గనుక సావకాశముగావినుండు. ఇప్పు డీదేశములో కమ్మలని చెప్పబడువారి జాతిలో స్త్రీపురుషాదులెట్టి నాగరికులై యున్నారో మీరు చూచుచున్నారుగదా! వస్త్రములు, అలంకారములు, ఆచారము, భాష యిత్యాదులెంత మృదుకరము గాను నాగరికతగాను వాడుక చేయుచున్నారో చూడుడు. ఇప్పుడు వీరికిగలనాగరికత మీకుపూర్వమునందే యుండెను. ఇటీవల మీజాతము పాటకపుజాతములలో నొక జాతమువలె పరిణమించినది. ఇందులకారణము గన్గొంటిరా? మీరు ఉత్తమ జాతివారయినను విద్యావిహీనత్వముచేతను, కేవల నీచజాతులయిన చాకలి, మంగలిజాతులవలె మీజాతమందు పురుషులు సారాషాపులు, కల్లుదుకాణములకు పోయి మితిలేక త్రాగి మైకముతప్పి రోడ్లపయిని పొర్లాడుతూ పడియుండెడి వారనేకులను చూచుచున్నారముగదా! పురుషులయొక్క స్థితియిట్లున్నది ఇకను స్త్రీలయొక్క స్థితినిగురించికూడ గొంచెము చెప్పెదను. స్త్రీలుధరియించు వస్త్రములును, అలంకారములును ఆచరించు అనాచారములనుగురించి వ్రాయతరముగాదు. పంటకాపుల యొక్క ఇండ్లలోని స్త్రీలు యేదోనొకసమయమునందు పొలము

నకుగాని, గుడ్డ అనుగరువునకుగాని కొళ్ళమునకుగానివెళ్లి తమ స్వంతపనులు చూచుకొనుట మాత్రము ఆచారమైయున్నది. గోదావరికృష్ణామండలములలోని మీ రెడ్డిజాతమునందు స్త్రీలు రాజుల యిండ్లలోని స్త్రీలవలె రాణివాసము చేయుచున్నారు గాని మన గంజాం మండలములోనున్న మీజాతి స్త్రీలవలె సంతమూటలు మోయుటయు, ఉప్పుగంపలు మోయుటయు, రోడ్లపని చేయుటకు కూలికిబోయి కంకర మెట్లింగు తట్టలు మోయుట మొదలగు యిట్టినీచపు బనులేమియు చేయలేదు. మనము యీగంజాంజిల్లాలోనుండు ఒడియా, అలియా, గౌడా, కెవుటా మొదలగు ఓఢ్రదేశపు శూద్రజాతులను చూచుచున్నాముగదా! వాండ్లు మీ స్త్రీలవలె కూలిపనులకుబోయి గంపలు, తట్టలు మోయువాడుక యెంతమాత్రములేదు. ఓఢ్రజాతులలో బావురియా, సామంటియా, హాడ్డి అను జాతులున్నవి. వీండ్లు మన తెనుగుదేశమందుండు మాలమాదిగ జాతులతో సమానమంచనేవాండ్లుయయున్నారు. ఈజాతులకు మాత్రము యీగంజాంజిల్లా ఓఢ్రతాలూకాలలో గంపలు, తట్టలు మోయుట, కూలికిబోవుట ఆచారమైయున్నది. ఇట్టి నీచజాతులు జేయు పనులేమి వాండ్లుచేయుచుండుటచేత యీజిల్లాయందు మీజాతమునకు కేవలము అనాదరణముకలిగి పాటకపుజాతులతోపాటు హీనదశ సంభవించినది. ఇంకను చూడుడు. మీ జాతము యీగంజాం మండలమునకువచ్చేవరకు రాణివాసము నందేమి నాగరికతయందేమి క్షత్రియజాతితో సమానమై

ప్రతిష్ఠను పొందియుంటిరి. ఇటీవల రానురాను నాగరికత్వహీనులయిన యీప్రదేశపు ఓఢ్రజాతులతో కలసి కేవలము ఓఢ్రసమావేశమువలన "రెడ్డిక" అను వాడబడినది. ఉత్తమమయిన యీ రెడ్డిజాతమునకు అంతమున "క" అనువర్ణము సంభవించుటకు కారణము ఓఢ్రదేశ నివాసమేగాని మరియొకటిగాదు "క" అను అక్షరము ప్రత్యయరూపముగావాడుచున్నారు. ఓఢ్రులు తెనుగుభాషమాటలు వాడుక చేయునపుడు "ని" "ను" అను ద్వితీయావిభక్తి ప్రత్యయములకుమారుగా "కి" "కు" అను షష్ఠీవిభక్తి ప్రత్యయములను వాడుక చేయుచున్నారు. దృష్టాంతరములు:— "నన్నుబిలిచెను" అను మాటకు బదులుగా "నాకుపిలిచెను" అనియు "నిన్నుచూచెను" అను మాటకుబదులుగ "నీకుచూచెను' అనియు వాడుకొనుచున్నారు. అట్లు వాడుట నింద్యమనియు అసంభావ్యమనియు విద్యావిహీనులయిన మీజాతమువారికి యిదివరకు తెలియరానందుకు చాలా విచారించవలసిన హాంశమైయున్నది. ఇదిగాక మీరు యీదేశస్థులు కారనియు గోదావరిమండలమునుండి రాబడినవారనియు యిదివరకు చెప్పియున్నాము. అందుల వివరమును గొంత తెలియపరచుచున్నాను.

రెడ్డిరాజుల చరిత్రము.

ఇది కవీశ్వరులవలన వ్రాయబడిన గ్రంథములవలన తెలియబడుచున్నది. ఎట్లనిన,—

"శంభుదాసుడు" అను "ఎర్రాప్రగ్గడ"

ఇతడు భారతకవి. కొండవీడు దేశమునకు ప్రభువయిన అనవేమారెడ్డిగారికి అంకితమొసంగిన హరివంశమను గ్రంథమున "అద్దంకి" అనవేమారెడ్డిగారికి రాజధానియైనట్టు వ్రాయబడియున్నది. అనవేమారెడ్డిగారు 1340వ సంవత్సరము మొదలు 1360వ సంవత్సరమువరకు రాజ్యముచేసినపుడు యీ ఎర్రాప్రగ్గడ యీతని సంస్థాన కవియైయుండెను. రావుబహద్దూరు కందుకూరి-వీరేశలింగంపంతులుగారు వ్రాసిన ఆంధ్రకవులచరిత్ర (తెలుగు 10 వాల్యూము) అను గ్రంథములో 63-67 పుటలు చూడుడు.

"శ్రీనాథకవి."

ఈతడు రాజమహేంద్రవరమును పాలించుచుండిన రెడ్లయాస్థాన కవీశ్వరుడనియు, రాజమహేంద్రవరము రాజధానిగా నొనర్చుకొని యాంధ్రదేశమును పరిపాలించు రెడ్డివారికో లేక వారి ప్రధానులకో తానొసర్చిన గ్రంథములు "నైషధము"

"కాశీఖండము" అను గ్రంథములు కృతులుగా నిచ్చియుండె ననియు, శ్రీనాథునికాలములో రాజమహేంద్రవరము రాజధానిగా నాంధ్రదేశము నేలుచుండిన రెడ్లు పంటకులము వారనియు కొండవీటి రెడ్లతో బంధుత్వము కలిగినందున వీరికి రాజ్యమువచ్చెననియు, భీమపురాణమున వ్రాయంబడిన వచనమున "కీర్తివిహారఘంటాపథంబైన పంటమహాన్వయంబున పాకనాటి దేశంబున భద్రపీఠంబున నధివసించిన............ పోలయాన్న, వేమాన్నపోతాల్ల వేమకుమారగిరీశ్వరాదుల... ......సంబంధ బాంధవ్యంబున వసుంధరాభార ధౌరంధర్యాబునంది.........అల్లాడ-భూవల్లభుండు రాజమహేంద్రంబు రాజధానిగా సింహాద్రిపర్యంతంబు ....పరిపాలించె తదనంతరంబ." ఈలాగున ఆంధ్రకవులచరిత్రయొక్క ప్రథమ భాగమునందు 124, 125 పుటలయందు వ్రాయబడియున్నది. అనవేమారెడ్డి హూణశకము 1340 వ సం॥రము మొదలుకొని 1369 సం॥రం వరకు రాజ్యముచేసినట్లు యిదివరకే యఱ్ఱాప్రగ్గడ కవిచరిత్రములో చెప్పియున్నాము.

తదనంతర మాతని యనుజుడైన, యల్లయవేమారెడ్డి 1370 సం॥రం మొదలుకొని 1381 సం॥ వరకును, అనవేమారెడ్డి కుమారుడయిన అనపోతరెడ్డి సేనాధిపతిగానుండి తండ్రిజీవితకాలములోనే వెంకటగిరిరాజయిన మాడనాయనితో జేసిన యద్ధములో చంపబడినందున అతని పుత్రుడయిన కుమారగిరి

వేమారెడ్డి 1382 సం॥ మొదలు 1395 సం॥ వరకును రాజ్యము జేసిరి. కుమారగిరిరెడ్డి అనపోతరెడ్డిపుత్రుడైనట్లు రాజమహేంద్రవరములోయున్న మార్కండేయ స్వామివారి ఆలయములోని శిలాశాసనమువలన తెలియవచ్చుచున్నది. అనపోతరెడ్డిపుత్రియు కుమారగిరిరెడ్డి తోబుట్టువునైన వేమాంబను పెండ్లియాడి, దో అల్లాడభూపతి రాజమహేంద్రరాజ్యమును పొందెను. కాబట్టి కుమారగిరిరెడ్డి రాజ్యమునకువచ్చినతరువాత ననగా 1382 సం॥నకు పిమ్మటనే అల్లాడభూపతికి రాజ్యము వచ్చియుండవలెను. శాలివాహనశకము 1337 సం॥రమునందనగా హూణశకము 1415 సం॥రమునందు అల్లాడభూపతియొక్క శ్రేయోభివృద్ధి నిమిత్తము శ్రీరారామదేవునకు పాలకొల్లు దేవాలయములో కట్టించిన శిలాశాసనమునుబట్టి చూడగా 1415 సం॥రమువరకు అల్లాడభూపతి రాజ్యమేలినట్లు స్పష్టమగుచున్నది. ఈ కాలమునందు 1394 సంవత్సరమునకు కుమారగిరిరెడ్డి మృతినొందగా తదనంతరము రాజ్యమునకు వచ్చిన యతని జ్యేష్ఠపుత్రుడు కోమటివెంకారెడ్డి కొండవీటి రాజ్య మేలుచుండెను. అల్లాడభూపతి అనంతరముఅతనిపుత్రులు వేమారెడ్డి, వీరభద్రరెడ్డియు కలిసి రాజ్యమేలుచుండినట్లును భీమఖండము, కాశీఖండముల లోని పద్యములవల్లను స్థిరపడుచున్నది.

శ్రీనాథునిచే భీమపురాణము కృతిపొందిన బెండపూడి యన్నయ, వేమారెడ్డి, వీరభద్రరెడ్డి అనుయిద్దరికి నేకకాలమం

డును మంత్రియగుటను సదరు భీమపురాణమునకు కృతినాయకు డయ్యెను.

అల్లాడభూపతికుమారుడయిన యీ వేమనరెడ్డి శాలివాహనశకము 1356 అనగా క్రీస్తుశకము 1434వ సంవత్సరమునందు చామర్లకోటకు సమీపమందున్న భీమవరములోని భీమేశ్వరస్వామికి భూదానము జేసినట్లక్కడి దేవాలయములో నొక శిలమీద వ్రాయబడియున్నది. ఇతడనేక భూదానములు చేసి శిలాశాసనములు వ్రాయించినట్లు భీమఖండములోని యీక్రిందిపద్యమువలన తెలియవచ్చుచున్నది.

క. కాంచీశ్రీగిరికాశీ
పంచారామాది దేవ భవనంబుల వ్రా
యించెను వేమక్ష్మాపతి
యంచిత భూదానశాసనాక్షర పంక్తుల్.

ఈ కందపద్యమునం దుదహరించి యున్న ప్రకారము వేమారెడ్డి కాంచీపురము, శ్రీశైలము, కాశీపట్టణము యీ దివ్యస్థలములయందును పంచారామాది దేవతా మండపములందును భూదానశాసనములు చేయించి శిలాశాసనములు వ్రాయించినట్టు తెలియవచ్చుచున్నది. ఈవేమారెడ్డి కేవలము ధర్మకార్యములచేతనే గాకుండా జ్ఞానోపదేశముచేతను, వేదాంతవిద్యా వినోదియై యీ భూవలయంబంతయు జేర్కొనబడి యున్నాడు. వేదాంత విద్యా విచక్షణులగువారు వేమనగారి

యొక్క మార్గమునవలంబించియే పోవుచున్నారు గాని ఆతని బాటతప్పిన వారలెవ్వరును వేదాంతులు కాలేరు. ఇందుకు నీయాంధ్రదేశమున వాడుకగానున్న "వేమనశతకము" ప్రమాణము. ఇది సర్వజనానుకూలమైన నీతి ప్రతిపాదకములనుగూడ బోధించుచున్నది.

శ్రీనాథుడు వేమారెడ్డి యొక్కయు వీరభద్రారెడ్డి యొక్కయు ఆస్థానకవీశ్వరుడు గనుక 1435వ స॥రమువరకు నుండియుండును. కాబట్టి యీతనికాలమిప్పటికి 457 సంవత్సరములని నిశ్చయింపవలసియున్నది.

వేమారెడ్డిగారియొక్క ఆస్థానపండితుడగు శ్రీనాథకవి రెడ్లవంశమునుగురించి వ్రాసినసంగతులు బ్రహ్మశ్రీ గురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు వ్రాసిన కవిజీవితములు అను గ్రంథమునందు వ్రాసినవిధమేమనిన ?

"రెడ్లయొక్క నెలవులయిన కొండవీడు వర్ణన"

సీ॥ పరరాజగిరిదుర్గ వరవైభవశ్రీల
గొనకొని చెరనాడు కొండవీడు
పరిపంథిరాజన్య బలముల బంధించి
కొమరుమించినబోడు కొండవీడు
ముగురు రాజులకును మోహంబు బుట్టించు
గురుతైన యరిత్రాడుకొండవీడు

చటులవిక్రమకళా సాహసంబొనరించు
కుటిలారులకుజోడు కొండవీడు
జననఘోటకసామంత సరసవీర
భటనటానేకహాటక ప్రకటగంధ
సింధురారవ మోహన శ్రీలదనరు
కూర్మి యమరావతికిజోడు కొండవీడు

ఈప్రకారము శ్రీనాధకవి వర్ణించెను.

శ్రీనాధునికి ప్రభువు వేమారెడ్డియని యిదివరకు చెప్పియున్నాము. కాని వేమారెడ్డిపేరుగలవార లనేకు లుండుటచేత యితని ప్రభువైన వేమారెడ్డియెవరో విచారించవలసియున్నది. కొండవీటి దండకవిలెలో కోమటివేమారెడ్డి శ్రీనాధుని ప్రభువని వ్రాయబడి యున్నది. కాశీఖండమునకు కృతిపతియగు వీరభద్రారెడ్డికి అన్నయగు వేమారెడ్డి యితని ప్రభుండైనట్టు కాశీఖండములో గాన్పించుచున్నది. ఆ వేమనకు రాచవేమన యని పేరుగలదు. అతడు రాజమహేంద్రవరములో నున్నట్లు గాన్పించు చున్నది. కోమటివేమన అనపోతరెడ్డి కుమారుడు. ఇతనిదికొండవీడు. కొండవీటిదండకవిలలో శ్రీనాధునకు కోమటి వేమారెడ్డివలన రెండుగ్రామము లీయబడెను. అందొకదానికి సాలసపాలెమనియు రెండవ దానికి పాలెమనియు పేరులు. ఆ రెండు గ్రామములు దొంతి అల్లాడరెడ్డికాలములో నల్లాడరెడ్డి కూతురికి నతనివలన సంక్రాంతిపండుగ బహుమతిగా నీయబడె

నని యున్నది. అల్లాడరెడ్డి కూతురుపేరు వేమాంబ. ఆమెకు నామాంతరము మైలమ్మ అనియుకలదు. ఆమెకు ఆ గ్రామము లిచ్చి పొలిమేర హద్దులు పెట్టించి ఒకగ్రామమునకు మైలవర మనియు రెండవదానికి సంక్రాంతి పాలెమనియు నామకరణములు చేసిరి. నాడు మొదలాగ్రామములు ప్రత్యేకములాయెనని చెప్పుదురు. ఈ దిగువను వ్రాయబడిన వంశవృక్షమునుబట్టి శ్రీనాధుని సమకాలీనుడగు వేమారెడ్డి అల్లాడరెడ్డికుమారుడగు నల్లయవేమనయని చెప్పదగును. ద్రాక్షారామశాసనములో నల్లాడరెడ్డికుమారుని శాసనము 1359వ సంవత్సరములోనున్నది. దీనిం బట్టిచూడ శ్రీనాధకవికి కోమటివేమారెడ్డిచే పైరెండు గ్రామము లివ్వబడి యవి మరల నల్లాడరెడ్డిచే నాక్రమింపబడి నట్లు గాన్పించుచున్నది.

కాశీఖండములో శ్రీనాధకవి తనప్రభునగు వేమారెడ్డివంశము నీక్రింది రీతిని చెప్పెను.

దూపాటిలో పెరుమాళ్ళరెడ్డి, = భార్య అన్నమాంబ

1	2	3	4	5
అల్లయారెడ్డి.	పెదకోటరెడ్డి.	అన్నప్రోలిరెడ్డి	దొడ్డయారెడ్డి.	చిన్నకోటరెడ్డి.

(దొడ్డయారెడ్డి కుమారులు)

1	2	3
ప్రోలరెడ్డి.	అన్నంరెడ్డి.	అల్లాడరెడ్డి, భార్య అన్నవభూపాలపుత్రి వేమాంబ.

(అల్లాడరెడ్డి కుమారులు)

1	2
వేమారెడ్డి యీతనికే అల్లయవేమనయనిపేరు.	వీరభద్రరెడ్డి, కృతిపతి

శ్రీనాథకవి వేమభూపాలుని వంశమునువర్ణించుట—

ఈ వేమభూపాలుని వంశ వర్ణనములో శూద్రులలోగలశాఖాభేదంబులు వివరించి చెప్పెను. ఆభాగము మాత్రమిచట వివరించుచున్నాను.

"ఉ. కైటభదైత్యవైరి పదకంజమునం దుదయంబు నంది మి
న్నేటికి భూతధాత్రికిని నెంతయు నచ్చిన తోడబుట్టువై
హాటకగర్భముఖ్య నిఖిలామరమౌళి మహామణిప్రభా
పాటలవర్ణమైన యొక పావనవర్ణము దీర్ఘసంపదన్."

"వ॥ ఆపుణ్యవంశంబు కంసాసురధ్వంసిచరణ పల్లవంబు తనకు పుట్టినిల్లుగావున కారణ సంక్రమణంబునుంబోలె చామర, తోమర, ఛత్ర, ధనుఃఖడ్గాది చిహ్నోపశోభితంబై చెదలేటి సీటివలని సోదరీయస్నేహాలబ్ధంబు లచ్ఛోసిపావనత్వ శుచిత్వగాంభీర్యమాధుర్యంబులు భరితమనః స్వభావవచనంబులు ధరియించినై దోడుం బొడవి విశ్వవిశ్వంభరాక్రీడనంబుకు విదిర్చిన పరమశాంతి యంతరంగంబున సంతరించి నిఖిల ప్రపంచంబునకు నాధారంబై ప్రసిద్ధిల్లె అందు

1 పద్మనాయకులని   2 వెలమలుఅని

3 కమ్మలు అని

నది నల్లనంబంటలన బహుప్రకార శాఖోపశాఖా భిన్నంబులైన మార్గంబులం ద్రిమార్గగంగా ప్రవాహంబునుంబోలె గోత్రంబులెన్నెన్నియు జగత్పవిత్రంబులై ప్రవహించుచుండు కల్పంబు

లతిక్రమించి, మన్వంతరంబులుజరిగి, యుగంబులనేకగడచి, వత్సరంబులుచని, కాలచక్రంబు లతిక్రమించుచుండ, చతుర్థవర్ణాళిమండనంబై కీర్తివిహారఘంటాపథంబైన పంటదేసటి మహాన్వయంబున పాకనాటిదేశంబున భద్రపీఠంబున నధివసించి, సింహవిక్రమనగర, దుర్వారగండవరాళిపట్టణంబులు నిజ నివాసంబులుగా భవాలతాప్త దశ ద్వీపాంతరాళులగు భూపాలగ్రామణులును, త్రిలింగ భూమండలాఖండలులను ప్రోలయవేమ, అన్నపోతవేమ, అన్నవేమ, కుమారగిరీశ్వరాదులన్ బూర్వసామ్రాజ్య పీఠస్థులం గావించె. తత్సంబంధ బాంధవంబున వసుంధరాభార ధౌరంధర్యంబున దిగ్గంధసింధుర ఖటకూట, కనటకిటి కచ్ఛపావతార నారాయణభుజాగ భూధరంబులకు దోడుజోడై రాయ, గురుపరమేశ్వర సాధుజన విధేయ, ఘోడెరాయ, సకలకళాధామ, భీమయగురువరేణ్య, పుణ్యకారుణ్య, కటాక్షవీక్షాలబ్ధ, సుస్థిరైశ్వర్యధుర్యుడై, విజయధాటిసమాటీనంబుల దిశలల్లాడ నల్లాడభూవల్లభుండు రాజమహేంద్రవరంబు రాజధానిగా సింహాద్రిపర్యంతంబు, లకుకళింగ, యవన, కర్ణాట లాటాంతరీపంబైన ప్రతాపంబున, దిలీప, నహుష, నాభాగ, భరత, భగీరథ, మాంధాతృ, దుందుమార, పూరు, పురూరవ ప్రాభవుండు, విశ్వవిశ్వంభరా భువనమండలంబు పరిపాలించె."

ఈ పెద్దవచనమువలన విష్ణుపాదమునందు శూద్రజాతి పుట్టెననియు అది పద్మనాయక, వెలమ, కమ్మలును శాఖాత్రి

యంబున నొప్పియున్నదనియును కమ్మశాఖపంటలు (రెడ్లు) మొదలగు బహువిధశాఖలతో ప్రకాశించెననియుం దెలిసెది.

పాకనాటి దేశములో సింహవిక్రమ నగరము, దువ్వూరు గండవరాళి పట్టణంబులుండెననియు వానిని (1) పోలయవేమన (2) అన్నపోత రెడ్డి, (3) అనవేమా రెడ్డి, (4) కుమారగిరి రెడ్డి మొదలగువారు పాలించిరనియును అట్టివారితో సంబంధ బాంధవ్యముం గల యల్లాడ రెడ్డి రాజమహేంద్రవరము నిజ రాజధానిగా చేసెనని దానికి సింహాచలపర్యంతము గల భూమికి లకుకళింగమను నామమున్నట్లున్నది. దీనం బట్టిచూడ శ్రీనాధుడు పాకనాటిలోనున్న యనవేమా రెడ్డి సభలోనివాడయియుండి, పైయనవేమా రెడ్డి సంస్థానమల్లాడ రెడ్డి వశము కాగా, తత్సంస్థానము నాక్రమించిన యల్లాడ రెడ్డి నాశ్రయింపకయుండ నాతండితనికి నన్నవేమా రెడ్డి యిచ్చిన గ్రామములు రెండును హరియించి తనకూతునకిచ్చినట్లును ఆదికారణమున శ్రీనాధు డితర సంస్థానములకు బోయి కాలక్షేపము జేసినట్లును నితరులం గృతిపతులం జేసినట్లును కాన్పించుచున్నది.

పై యల్లాడ రెడ్డి కుమారుడీ రాచవేమా రెడ్డి, అతడు రాజమహేంద్రవరమునకువచ్చి యారాజ్యము తన తమ్ముడగు వీరభద్రారెడ్డికిచ్చి యతనిద్వారా వ్యవహారము జరిపించుచుండినట్లు యీ గుజారడ-శ్రీరామమూర్తిపంతులుగారే కాకుండా ఇదివరకు రావుబహదూర్ కందుకూరి-వీరేశలింగంపంతులుగారి

కవుల చరిత్రలోకూడ వ్రాయబడియున్నట్లు తెలియవచ్చియే యున్నాను. ఈహంశమంతయు మ॥ రా॥ గురజాడ-శ్రీరామమూర్తి పంతులుగారు వ్రాసిన కవిజీవితములు అనేగ్రంథమునందు వ్రాయబడియున్నది. గ్రంథ బాహుళ్యమగునని యెంచి యింతటితో విరమించుచున్నాను.

ఈపైని వ్రాయబడిన యావత్తుహంశములయొక్క పుట్టుపూర్వోత్తరములు పూర్ణముగ తెలుసుకొనగోరువారు

1. రావుబహదూర్ శ్రీకందుకూరి-వీరేశలింగంపంతులుగారురచియించిన కవులచరిత్రయును

2. మ॥ రా॥ రా॥ శ్రీ గురజాడ శ్రీరామమూర్తి పంతులుగారు రచియించిన కవిజీవితములును,

3. శ్రీనాధకవి విరచితంబగు భీమఖండము, భీమపురాణము, శృంగారనైషధము, కాశీఖండములును,

4. ఎర్రాప్రగ్గడప్రణీతంబగు హరివంశమును

ఈగ్రంథములు నాకుచాలా సహాయమొనర్చినందులకుగాను యీగ్రంథకర్తలకనేక వందనములాచరించుచున్నాను,

శ్రీయుత చిలుకూరి - వీరభద్రరావుగారిచే రచియింపబడిన "ఆంధ్రులచరిత్రము"నందు తృతీయభాగమున యీరెడ్లయొక్క చరిత్రమంతయు విపులముగా వ్రాయబడియున్నది. ఈగ్రంథమునందు నాలవప్రకరణము 114 వపుట 1వ పంక్తినుండి చూడుడు.

రెడ్డిశబ్దమునకు = రాజుఅనిఅర్థము. ఇది "రాట్" అను శబ్దమునుండి రాబడెను. ప్రాచీనకాలమందు రాట్టులను నొక జాతిప్రజలు భరతఖండమున నివసింపుచుండినట్లు వేదములవలనను శాసనములవలనను మనకుస్పష్టముగా తెలియుచున్నదనియు వీరిలో రట్టులు లేక రాటులు, ఆరట్టులు, లాటులు, విరాటులు మరాటులు, వరాటులు, కిరాటులు, భల్లాటులు, అందిరాటులు ఖగారాటులు మొదలగు అనేక శాఖాభేదములు గలవనియు, యీరాట్టుశాఖలవారు తొలుత సింధునదీతీర ప్రాంతభూములందును తదనంతరము గంగానదీతీరప్రాంత భూములందును, తరువాత నర్మదా, గౌతమీ, కృష్ణానదీతీర ప్రాంత భూములందును నివసింపుచు రానురాను దక్షిణహిందూదేశమునకు వ్యాపించిరనియు వీరందరు వేరువేరు దేశములకుపోయి దేశభేదములచేతను, భాషాభేదములచేతను నామవ్యత్యయములనుబొంది ప్రకృతము వ్యవహరింపబడుచున్నారనియు, రాట్టుశాఖలవారికి రెడ్డియను పదము పట్టపుపేరుగ నుండెననియు, పశ్చిమహిందూస్థానమందు రాట్టులునివసించు దేశమునకు రాట్టవాడియని వ్యవహారనామముగలదనియు నాంధ్రులచరిత్రలో నిరాఘాటముగ జెప్పుచున్నది.

ఇపుడు నేను వ్రాయనుద్యమించిన యీ రెడ్లచరిత్రమును గురించి నాకు గలిగిన సందేహములు నివృత్తి కావడమునకు హేతుభూతమైన నీయాంధ్రులచరిత్రను రచియించిన శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారి కనేక వందనములు సమర్పించుచున్నాడను.

మరలి మన రెడ్లచరిత్రను గురించి మొదటవిడిచిన నేఁ వాయితీసుకొని మరికొంచెము చెప్పుచున్నాను. అల్లాడభూపతి సింహాచలపర్యంత దేశముమాత్రము యేలినట్లు భీమఖండమను గ్రంథమున చెప్పబడినది. గాని అతనిపుత్రుడు చిలకసముద్రము వరకు నేలినట్లుకాశీఖండమను గ్రంథములోని యీక్రింది పద్యములవలన తెలియవచ్చుచున్నది:

ఉ॥ ప్రాకట విక్రమస్ఫురణ రాజమహేంద్రము రాజధానిగా
నేకసితాతపత్రముగ నేలును వీరనృపాలుడుత్తమ
శ్లోకుడు వేమశౌరియనుజుండు సమున్నతవైభవాఢ్యుడై
చీకటిమ్రుగ్గ కళింగయును చిల్కసముద్రము సింహశైలమున్

ఈపయిని వ్రాయబడిన పద్యము శ్రీనాథకవియొక్క చరిత్రలో రావుబహదూర్ శ్రీ వీరేశలింగం పంతులుగారు 1911 సంవత్సరమున రచియించిన 10 వ సంపుటమగు నాంధ్రకవులచరిత్రమునందు స్పష్టముగా వ్రాయబడియున్నది.

ఓ సభ్యులారా!

ఇపుడుగదా మీయొక్కమనస్సులయందుండిన సంశయములు విచ్ఛేదమగుటకు తగిన దృష్టాంతరములతో బోధించుట కవకాశము కలిగినది. మీరు పూర్వమీ గంజాముమండలవాసులుకారనియు, గోదావరిమండలవాసులనియు మేమిదివరకే చెప్పియున్నందున మీ రా ప్రాంతవాసులైనట్లయితే

గంజాంమండలమునకు యెట్లు రాగలిగితిమను సందేహము యుంకను మీకు నుండవచ్చును. ఈపైనివ్రాయబడిన పద్యార్థమును పట్టి మీ సంశయపాశములను మొదలంటకోసివేయుడు.

ఆపద్యముయొక్క అర్థమేమనగా?

ప్రకటనమైన పరాక్రమాతిశయము గలిగి రాజమహేంద్రవరమును రాజధానిగా నొనర్చుకొని యేకచ్ఛత్రముగా రాజ్య పరిపాలనము చేసిన వీరభద్రారెడ్డి, వేమారెడ్డిగారికి తమ్ముడు. ఇతడత్యున్నత వైభవముతో, సింహాచలము, కళింగపట్టణము, చీకటి, చిలుకసముద్రము పర్యంతము రాజ్యభారము వహించి అవిచ్ఛిన్నముగా పరిపాలించెను.

ఇపుడు వింటిరిగదా! ఆకాలమునందు మీ రెడ్డిజాతము సింహాచలమునకు వచ్చినవారందరు విశాఖపట్టణపుజిల్లా గ్రామములయందంతటను వ్యాపించినారు. గంజాంజిల్లా యందలి కళింగపట్టణము, చీకటి, జిల్లాచివరయగు చిలకసముద్ర ప్రాంతములకువచ్చిన వారందరు యీ గంజాంజిల్లా గ్రామముల యందంతటను వ్యాపించి యున్నారు. వీరభద్రారెడ్డిగారు చిలకసముద్రమువరకువచ్చిన కాలమిప్పటికి సుమారు 500 సంవత్సరములై యుండవచ్చును.

ఓమిత్రులారా,

దాదాపుగా నైదువందల సం॥రములక్రిందట నీ దేశమునకు రాబడిన మీవారిలో సజీవులై యున్నవారు యెవ్వరు లేరు

గదా. అందువలన మీ పూర్వనివాసభూమి గోదావరీమండలమైనట్టు యిప్పుడున్న మనకెవ్వరికిని తెలియదు.

2 లేక 3 పురుషాంతరములు గతించెనేని మన తండ్రుల కాలము 60 సంవత్సరములు. మన తాతలకాలము 60 సం॥ములు మనముత్తాతలకాలము 60 సంవత్సరములు

"కకాస్రష్టి" అనేన్యాయంచేత పురుషాంతరమునకు 60 సం॥రముల రేటున అయిన 180 సంవత్సరముల కాలముక్రింద మీవారు వచ్చియుంటే మీ ముత్తాతలు మీ తాతలకు చెప్పగా మీ తాతలు మీ తండ్రులకు చెప్పిరనియు మీ తండ్రులు మీ చిన్ననాడు మీకు చెప్పిరనియు మీరు గోదావరీమండలవాసులని మీకు తెలిసియుండును.

పై నుదహరించినతీరున పురుషాంతర మనగా 60 సంవత్సరములు గదా. ఈ లెక్కప్రకారము 500 సంవత్సరములకు 8 పురుషాంతరములు పోగా నింకను 20 సంవత్సరములు మిగిలి యుండును. ఎట్లనగా? $500 \div 60 = 8\frac{20}{60}$.

ఇంత కాలము క్రిందటి సమాచారము మనము తెలుసుకొనుట చాలదుస్తరము. మీ పూర్వులు ప్రభువులై రాజ్యపాలనముచేసినందు వల్లనున్ను, గొప్ప విద్యావంతులైనందువల్లనున్ను, అనేక దేవాలయములు ప్రతిష్ఠించి, మితిలేని భూదానములుచేసినందునను, వివేక సత్కీర్తివంతులగుట చేతనున్ను

వారి యాస్థానములందు గొప్పకవీశ్వరులుండి యనేక గ్రంథములను రచియించి రెడ్లకు కృతులుయిచ్చుచుండేవారు. ఆ కారణముచేతగదా అనేకగ్రంథముల సహాయమువలననే యిటీవల పండితులందరు కవిజీవితములను వ్రాయ గలిగిరి. రాజు తన రాజ్యమునందు మాత్రమే పూజింపబడును. కవీశ్వరుడన్ని దేశములందును పూజింపబడును. కావున విద్యతో సమానమయిన దెద్దియును లేదు. మా రెడ్డికులమునందుకూడ పూర్వము పండితులు కవీశ్వరులుండేవారు. వారిలో

"మల్లా రెడ్డి."

ఇతడు రచియించిన షట్చక్రవర్తిచరిత్రము అను గొప్ప గ్రంథమొకటి యున్నది. ఇతడు మహాగొప్పకవీశ్వరుడు. ఈ మల్లా రెడ్డి ఇభరామని తనపుస్తకములలో చెప్పబడిన "ఇబ్రహీం" గోలుకొండ నవాబుగానున్న కాలములోనుండి ఒకసారి యాతని యాస్థానకవీశ్వరునితోడగూడి బోయినప్పుడు

చ. బలరిపుభోగ కాచనరపాలుని పెద్దకుమార మల్లనీ
కలితయశః ప్రభావములు కన్గొనలేకలకట్టుమన్నెమూ
కలుతలలొల్లతో బిరుదుగద్దియము ల్చదివించుకొందురా
కొలదిమెరుంగజాలకల కుక్కలుచుక్కలుజూచికూయవే

అను పద్యము తనకవిచేత చదివించుకొనగా రాజులందరు కోపించి యుద్ధసన్నద్ధులయినపుడు మల్కిభరాము వారిని వారించి

ప్రశాంతులు జేసెను. దీనినిబట్టి యీమల్లా రెడ్డి కవి ఇబ్రహీం కాలములోయున్నట్లు తెలియ వచ్చుచున్నది. ఇబ్రహీం క్రీస్తుశకము 1550 వ సంవత్సరం మొదలుకొని 1581 వ సంవత్సరమువరకును గోలుకొండ రాజ్యమును పాలించెను. కుమార మల్లయని పై పద్యములో చెప్పబడి యుండుటచేత మల్లా రెడ్డి ఇబ్రహీం కాలములో కౌమారదశ యందుండి 1600 సంవత్సరముప్రాంతముల వరకును జీవించియున్నట్లూహింపదగియున్నది ఈమల్లా రెడ్డి కాపుకులజుడు, కాచరాజపుత్రుడు. గోదావరి మండలములోని బిక్కవోలు సంస్థానప్రభువు. ఇతడు రాజమహేంద్రవరమును పాలించిన వీరభద్రారెడ్డి మొదలయిన రెడ్లసమ్మంధుడని తోచుచున్నది. ఈతని కవిత్వము రసవంతముగను సలక్షణముగా నున్నది. ఇతని షట్చక్రవర్తిచరిత్రమునందలి యొక సీసపద్యమును మాత్రము యీదిగువను వ్రాయుచున్నాను.

సీ. గోపురగోపురగోపుర ప్రతిమంబు
కల్పద్రుకల్పద్రు గౌరవంబు
మానవమానవ మానవాతిశయంబు
మణిజాలమణిజాల మంజిమంబు
సారంగసారంగసారంగ నయనంబు
సుమనోబ్జసుమనోబ్జ శోభితంబు
బహుధామబహుధామబహుధామ చిత్రంబు
ఘనసారఘనసార గంధిలంబు

భవ్యకాసార కాసారబంధురంబు
జనన సైంధవస్సైంధవ సంకులంబు
బహుళకేతన కేతనభస్థలంబు
నై విజృంభించె సిరి నయోధ్యాపురంబు.

వింటిరా యితండెట్టి గొప్పకవీశ్వరుడో. మీ రెడ్డివంశమునందు పూర్వమిటువంటి పండితులనేకు లుండిరి. ఇప్పుడును గోదావరీ కృష్ణామండలములందు బాగుగ చదివిన వారనేకులున్నారు. మీ రెడ్డిజాతము వారనేకులు ఆమండలగ్రామ నివాసులయినవారు **B. A., B. L.,** మొదలగు గొప్పపరీక్షలందు కృతార్థులై డిప్యూటీ కలెక్టర్లుగాను, డిస్ట్రిక్టు మునసబులుగను పనులుచేయుచున్నారు. అట్టిగొప్పయుద్యోగులు మన గంజాం మండలమునకువచ్చి యీ ప్రాంతముల యందున్న మీవారి దురాచారములను జూచి యిది యెద్దియో పాటకప్రజాతులలోనిదని తలంచిరి.

ఆహా! విద్యావిహీనతవలన నాగరికత లేకను దురాచారములవల్లను మీకుగల్గిన లోపము యింతంత యని తెలుపతరముగాకయున్నది. ఇప్పుడయినను మీరు సదసద్వివేకముగలవారై పెద్దపిన్నలందరును విద్యాభ్యాసముచేయుటకే ముఖ్యముగా కోరవలయును. విద్యవంటి వస్తువు మరి యొకటిలేదు. అందుకు దృష్టాంతము లిదివరకనేకములను మీకు చెప్పియున్నాను. ఇంకను విద్యనుగురించియే మరికొన్ని సంగతులు చెప్పెదను వినండి.

కథ

ఒకరయితుకు యిద్దరు పుత్రులుండిరి. అందు పెద్దవాడు వ్యవసాయపు బనులందు అమరియుండెను. రెండవవాడు చదువులబడికిపోయి చదువుకొనుచుండెను. పెద్దవానికంటె చిన్నవానియెడల తల్లికి అనురాగమధికముగా నున్నందున యేమైనను తినుబడివస్తువులు పెద్దవానికంటె చిన్నవానికే తల్లి అధికముగా యిస్తూవుండెను. ఒకనాటిరాత్రి ఆ యిద్దరుపుత్రులు నిద్రపోవుచుండగా భార్యాభర్తల సంభాషణలో భర్త భార్యంజూచి నీకు నీకుమారులయెడల యింత పక్షపాతబుద్ధి యుండుట ధర్మముకాదు. ఒకనికధికముగను మరియొకనికి తక్కువగను యిచ్చుచున్నావు. పెద్దవాడు వ్యవసాయములో చాలా కష్టపడి పని చేయుచుంటే వానికి తక్కువగా పెట్టుట, బడికిపోయి చదువుకుంటూ యేపనిచేయక యింటిలోయుండే చిన్నవానికి యెక్కువపెట్టుట బాగుగనున్నదా? అని భర్త అడిగెను. అందుకు భార్యయిచ్చిన జవాబు యేమనగా, ఓహో! మీరు పురుషులుగానుండినను మీకు కొంచెమైనను జ్ఞానములేదు. మీకు చదువులేనందునగదా, యిట్టిఆలోచన కలిగెను. కష్టపడి పని చేయువానికి కాయకష్టమేగాని మనస్సునందు కష్టముండదు. చదువుకొనువానికో, మనస్సునందు కష్టము. స్వకాయకష్టముకంటె మనోకష్టమధికము బాధించును. ఇదిగో చూడండి యని రెండు వెన్నముద్దలు చేతపట్టుకొనివచ్చి నిదురపోవుచున్న యిద్దరిపుత్రుల గుండెలమీదనుంచెను. వసూనను

లిద్దరు పదినిమిషముల కాలము దీపము దగ్గర పెట్టుకొని చూచు చుండిరి. అంతట చిన్నవాని గుండెపై నియ్యుండెడు వెన్నముద్ద కఱగి గుండె అంతటను వ్యాపించెను. పెద్దవాని గుండెపై నుండు వెన్నముద్ద కొంచెమైనను కరుగక, ముద్దపాటువనే యుండెను. భార్య భర్తనుజూచి యిపుడుజూచితిరా! ఈ యిద్దరిలో నెవరి హృదయము కాకగానున్నది. చదువుకొను బాలునకే కష్టమని చెప్పగా భర్త చాల ఆశ్చర్యమగ్నుడై నీవు చెప్పినదే సత్యమని చెప్పెను. విద్యయొక్క మహాత్వమిట్టిదసుమండి. మరియు —

ఉ. విద్యనిగూఢగుప్తమగు విత్తము రూపముపూరుషాళికిన్
విద్య యశస్సుఖార్థకరి విద్యగురుండు విదేశబంధుడున్
విద్యవిశిష్టదైవతము విద్యకుసాటి ధనంబు లేదిలన్
విద్యనృపాలపూజితము విద్యయెరుంగనివాడు మర్త్యుడే.

తే.గీ. విద్యయొసగును వినయంబు వినయమునను
బడయుపాత్రత పాత్రతవలన ధనము
ధనమువలనను ధర్మంబు దానివలన
ఐహికాముష్మిక సుఖంబులందు నరుడు।

శ్లో॥ కేయూరాణినభూషయంతి పురుషం హారానచంద్రోజ్వలా
నస్నానం నవిలేపనం నకుసుమం నాలంకృతామూర్ధజా
వాణ్యైకాసమలంకరోతి పురుషంయాసంస్కృతాధార్యతే
క్షీయంతేఖిలుభూషణాని సతతం వాగ్భూషణం భూషణం॥

సీ. కమనీయవిద్య దా కామధేనువుభంగి
కామితార్థములిచ్చి కరుణ బ్రోచు
సజ్జనవిద్వాంస సంఘంబులోపల
మానుగా తనుపెద్దమాన్యుజేయు
యెన్ని దేశంబులకేగిన సాయమై
తల్లిచందంబున తనువుబ్రోచు
పన్నుగాతనపుణ్య పాపంబు లెరిగించు
సాధించు నిహపరసాధనంబు
అగ్నిగాలదు రాజులకలవికాదు
నీళ్ళనానదు చోరులపాలుగాదు
అన్నదమ్ములపాళ్ళకు నలవిగాదు
చెలగి విద్యాధనంబును చేటులేదు.

కావున నోమిత్రులారా, మనమందరమును విద్యాభివృద్ధినొందుటకై బహుప్రయత్నములు చేయవలయును.

స్త్రీవిద్య.

మనలో పురుషులకువలెనే స్త్రీలకుగూడ విద్యనేర్పుట మంచిది. వంశములు, కుటుంబములు యభివృద్ధియగుటకు ముఖ్య కారణము స్త్రీలు గనుక అవశ్యముగా స్త్రీలకు విద్యనేర్పవలయును. పురుషులకంటె స్త్రీలకు ఆలోచనయు, బుద్ధియు, తెలివియు నధికము గావున వారలకువిద్య అతివేగముగ నబ్బును.

స్త్రీలువిద్యనేర్చియున్నయెడల తమ గర్భమునజనించు పిల్లలకు బాలప్రాయమునుండియు మంచి వివేకముగల మార్గములుపదేశించుచుందురు. అందువలన కుటుంబములయందు స్త్రీ పురుష బాలురకు అతి శైశవమునుండియు తల్లివలన సుబోధకములగు కథలును, మాటలును. మొదటినుండియే అభ్యాసమగుచుండును. బాల్యమునందు విద్య వంటపట్టినట్టు ముదిమియందు పట్టదు. నూతనవస్త్రమునకు రంగుపట్టినట్లు పాతవస్త్రమునకు పట్టదుగదా! స్త్రీలువిద్యనేర్చియున్నయెడల జగడములు, గృహకలహములు యిత్యాదులు జరుగనేరవు. భార్యలు వివేకవతులై యున్న పురుషులకు మనోవికాసమై యుండును. విద్యలేనిహేతువుచేతనే స్త్రీలు అగత్యముమాలిన జగడములుచేయుట, నోటవచింపరానిబూతులుప్రేలుట. నాగరికతహీనులై యుండుట, సాహసించి నూతులయందుబడుట, త్రాటితో చెట్లకుకట్టి గొంతులకు తగిలించి యురులుదీసికొనుట, యిట్టి దుర్మరణములు బొందుట, అందువలన పురుషులకు లోకనిందయు, ధనవ్యయమును, బ్రతికియున్నంత వరకు నలుగురిలో తలవంపులును యిట్టివిపత్తులకు పురుషుడు ఆలయుడగుచున్నాడు. గావున సర్వప్రయత్నములచేతను స్త్రీ విద్యాభ్యాసముచేయించుటను గూర్చి మనమందరము ప్రయత్నములుచేసి యిపుడు తీరుమానించవలసి యున్నది. ప్రకృతము ప్రతి గొప్పపట్టణములయందును, పల్లెటూళ్ళయందునుకూడ బాలికాపాఠశాలలు స్థాపింపబడి అందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రాది అనేకజాతముల బాలి

కలకు చదువు, సంగీతము, కుట్టుపనులును నేర్పుచుండుట మన కన్నులతో చూచుచున్నారముగదా! ఇదిగాక అనేక గ్రామములయందు మాలవాండ్లుకూడ ఆడపిల్లలను వేరుగా పాఠశాలలు నిర్మించి విద్యావతులుగ జేసి మంచినాగరికతలోనికివచ్చుచున్నారు. అట్టిచదువుకున్నస్త్రీలు చాలామంది బాలికాపాఠశాలలందుపాధ్యాయినీలయి అనేకచోట్లను బాలికలకుచదువుచెప్పుచున్నారు.

కావున మనము సర్వప్రయత్నములచేతను మనయొక్క బుద్ధిని, బలమును విత్తమును యిందుగురించి వెనుకముందును చూడక ఖర్చుపెట్టినయెడల మనకు నాగరికతయు, బుద్ధివిశేషతయు సంభవించును. ఈ స్త్రీవిద్యావిషయమై యెంతవ్రాసినను వ్రాయవచ్చును. కాని గ్రంథబాహుళ్యభీతిచేతను యింతటితో విరమించుచున్నాను.

ఆచారము.

స్త్రీలు ఆచారవంతులై యుండవలయును అనగా ప్రతిదినం ఉదయముననే స్నానముచేసుకొని, మడికట్టి, బొట్టుధరించి, మహాలక్ష్మిపూజగావించుకొనిన పిమ్మట యింటిపనులు చూచుకొనవలెను. ఇటులగావించిన సర్వైశ్వర్యప్రదంబునొందుదురు. విద్యావతులయిన స్త్రీలకు యీమార్గము కరతలామలకముగానుండును. విద్యావిహీనులకిది యెంతయో బెడదగా కానబడుచుండును. కావున యీమార్గము నవలంభించుటవలన చాలా

శ్రేయస్కరము కలుగుచున్నది. మరియు పురుషులు కూడ ఆచారవంతులై యుండవలెను. ఆచారచర్వణమువలన పవిత్రమును దేహారోగ్యమును, సంపదయును కలుగును. దురాచారములను జూచి ధర్మము మరలిపోవుచున్నదని మొట్టమొదటనే చెప్పియున్నాను. ఆచారహీనులశరీరము రాత్రి దీపములేనిగృహము వంటిది. కీర్తిప్రతిష్ఠలుగలచోటను లక్ష్మినిలచును. ఆచారహీనులే కీర్తిప్రతిష్ఠాహీనులగుదురు గావున ఆచారహీనులుండుచోటు దారిద్ర్యదేవతకు యునికిపట్టు అని నిశ్చయముగా తెలుసుకొనుడు. పురుషుడును ప్రతిదినము భోజనాత్పూర్వము స్నానముచేసుకొని శుభ్రవస్త్రముధరించి బొట్టుపెట్టుకొని తన యింటి యధిదేవతను స్మరించి పిదప భోజనముచేయవలయును.

ఇటుల స్త్రీ పురుషాదులాచారవంతులై మెలగుచుండినచో ఆయింటనున్న పిల్లలుకూడా యీపవిత్రమైన ఆచారములను బాల్యదారభ్యా చూస్తూనున్నవారలై తమతల్లిదండ్రులు చేయుచున్న మంచిమార్గములు పిల్లలకు చిన్నతనమునుండియు నలవాటగుచుండును. గనుక యీ హాంశము వేరుగా నేర్పుకొనవలసిన యవసరముండదు.

ఈమార్గము యిపుడు పెద్దలయిన మీకే బెడదగా యుండునపుడు పిల్లవాండ్లు యేమి చేయగలరు. ప్రతిదినముల వాటుగా చేయుచుండినపని చేయుటకు చాలా సుకరముగా నుండును.

ఓ మిత్రులారా!

ఇపుడు మీరందరు ముఖ్యముగాను ముందుగాను నేర్చుకొనవలసినది యాచారమేను. దీనివలన చాలా మేలుకలుగును. దీనిపరిమితి చెప్పుటకు యెవ్వరికిని సామర్థ్యముచాలదు. ఇంతయేల పవిత్రమైన యాచారము చేయువారు శూద్రులనబడరు. పూర్వపు మహాపురుషులు పవిత్రమైన యాచారములను తపస్సులను జేసియే యుత్కృష్టమైన బ్రహ్మానంద పదవిని బొందియున్నారు. ఆచారమనునది బ్రాహ్మణులకేగాని తదితరులకు లేనని యిపుడు విద్యావిహీనులయిన మనవారనుకొనుచున్నారు. అదియెంతమాత్రము సమంజసము కాదు. సర్వదేవతాభిషేకములకమూల్యమై, జగత్పావనమై, జగత్పూజ్యమై, జగత్ప్రాణదాయకమైనగంగయు శ్రీవిష్ణుమూర్తి వారి పాదంబున బుట్టినటుల మనపురాణంబులు చెప్పుచుండుటలేదా. పవిత్రమగుచోటశూద్రత్వము లేదు.

ఈలోకమున నీశ్వరసృష్టియైన జనులందరు శాంతి, శమదమాది వివేకంబులుగల్గి నిష్ఠాగరిష్ఠులగు వారలుత్తములు గావున శూద్రులు పవిత్రములగు నాచారములు చేయకూడదని చెప్పియుండలేదు.

శ్లో॥ బ్రాహ్మణక్షత్రియోవైశ్యో, శూద్రోశ్చండాలయోనచ
దృఢాభ్యాసకరోన్నిత్యం, ఫలసర్వస్వనందతి।

అనగా బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, చండాలురు సైతము నిత్యమును దృఢమైన అభ్యాసముతో శ్రీహరిని సేవించుచుండినవారికి పునర్జన్మము లేదని చెప్పబడుచున్నది గావున నోమిత్రులారా, మీరు పవిత్రములగు నాచారముల నాచరించి తమ పూర్వనాగరికతాది సకలవైభవములను పొందుదురుగాత.

సత్యము.

క॥ ఎనుబదినాలుగులక్షల
జననంబులోన మనుజజన్మమె ఘనమా
నని శాస్త్రవిదులు బలుకగ
వినమే యది నిక్కువంబు విశ్వములోనన్.

అట్టి మానవకళేబరంబున నుండు నవరంధ్రంబులందు నూర్ధ్వభాగంబున బాహ్యంబుననుండు వదన బిలంబును, అధోభాగంబున గుహ్యంబుననుండు గుదబిలంబును, స్థూలంబులైయుండు నందు నిందు తనూకుహవ్యాకీర్ణంబును, గంధబంధురంబును ధ్వనియును గలిగియుండును. ఇట్టి సమానంబగు నీరెంటియందును నుడువు నిజంబారసి యిది బాహ్యబిలధ్వని యనియు నిది గుహ్యబిలధ్వనియనియుం బెద్దలు చెప్పుదురు గావున నూర్ధ్వాధోబిలంబుల కించుకంతయైన భేదంబు లేకుండ వచించుచు మానవులు పాపులయిన హీనకులులుగారె. ఇట్టి

దురాత్ములు పూర్వజన్మవాసనా విశేషంబున ధనవంతులును, గుణవంతులును యశోవంతులునైన నగుదురు గాని ప్రకృత మిహంబునం జేయు పాపకృత్యంబులయొక్కయు, ననృతవచోజృంభణంబులయొక్కయు ఫలంబుల ననుభవించకయుందురా?

ఓ మహాజనులారా, నిత్యశుభదాయకంబయిన సత్యవచనోపాసనానురక్తులగు పుణ్యాత్ములజన్మమే జన్మము. అక్షరద్వితయంబయిన సత్యశబ్దమహిమంబు తెలుప ననంతునికేని యలవియగునా?

భారతోక్తి

క. వెలయంగ నశ్వమేధం
బులు వేయును నొక్కసత్యమును నిరుగడలం
దులనిడి తూపగ సత్యము
వలననుములు జూపు గౌరవంబును పేర్మిన్.

చ. నుతజలపూరితంబులగు నూతులు నూరిటికంటె నొక్క స
ద్వ్రతయగు బావి మేలు మరి బావులు నూరిటికంటె నొక్క స
త్క్రతువది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు చూడగన్.

ఇక్కారణములచేత సత్యవచనోపాసనాదరణీయము పరమపుణ్యదాయకంబును శ్రేయస్కరంబును నిచ్చునది గావున

కం॥ వీ॥ "చాటు"

ఆ॥ ప్రాణహానియైన, బంధుహానియునైన
విత్తహానియైన వినుడు కడకు

మానహానియైన మరియేమియైనను
బొంకకుండువాడె పుణ్యతముడు!

నిత్యసత్యవ్రతుండే పుణ్యాత్ముండు. జ్ఞానవంతుండును, విద్యావంతుండును, యశోవంతుండును, ధనవంతుండును, తేజోవంతుండు నగునని మన వేదశాస్త్రపురాణములు దెలుపుచున్నయవి. ఇందుకు దృష్టాంతము హరిశ్చంద్రచక్రవర్తి చరిత్రం బందరునువిని యున్నవారమే కదా!

క. సత్యంబెపలుకవలయును
సత్యంబే వినగవలయు సర్వజనులకున్
నిత్యంబైనది సత్యము
సత్యమె దుర్దశలకెల్ల స్థానమునుండీ.

సత్యాసత్యములె = పుణ్యపాపములు.
సత్యాసత్యములె = స్వర్గనరకములు.
సత్యాసత్యములె = జ్ఞానాజ్ఞానములు,

ఇట్టి కొంతదరచిన ననంతంబగు సత్యశబ్దగుణ కథనంబుముగిసె నలవికానిదై యున్నది గావున నో రెడ్డికులసంభూతులగు మిత్రులారా, ఏకార్యములందును అబద్ధములాడుట నింద్యమనియు పాతకము సంభవించుననియు పూర్ణముగా దెలిసికొనుడు.

ఈ హంశము మనకేగాక మన బిడ్డలకును బాల్యదారభ్యవాడుకపడియున్నయెడల మోక్షంబైనజ్ఞానోదయంబగును.

చరిత్రానంతరము
ప్రార్థన.

తే.గీ. శ్రీమహాదేవరాయ సంసిద్ధిగాను
సంఘసంస్కారణంబు నిస్సంశయముగ
నలిపి మాయెడ కరుణించి నరగ బ్రోవ
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 1

తే.గీ. గుణవివేకంబులును నీతి కూర్చి విద్య
సంపదలొసంగి మా రెడ్ల సంఘమునకు
ననిశము శుభంబులొసగెడు నఖిలదేవ
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 2

తే.గీ. మాయొనర్చెడుకార్యంబు మానితముగ
విఘ్నముల నొందకుండంగ విఘ్ననాథు
బ్రణుతిగావించెదను ప్రాభవమున మరియు
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 3

తే.గీ. సత్యమును శాంతి శౌచంబు శమదమంబు
నిత్యమునొసంగి మా సంఘనిలయమందు
నృత్యమును జేయు గీర్వాణి నింకమరియు
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 4

తే.గీ. జగతిగంజాము శ్రీరెడ్లసంఘమనిశ
మవని చంద్రార్కతారలు నాకసంబు
నందుపర్యంత మభివృద్ధినొందఁ జేయ
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 5.

ఇట్లు
సభాకార్యదర్శి.

ఈ చరిత్రము
శ్రీమాన్ బెహరా - రామమూర్తి పట్నాయకులుగారిచే
అనేకగ్రంథములను శోధింపబడి వ్రాయబడియెను. ఇదియొక
క్రొత్తచరిత్రముకాదనియు, నీమండలవాసులకు తెలియ
మిని యిపుడిది క్రొత్తచరిత్రమని భావించుట
భావ్యముకాదనియు, రెడ్డిమహాజనసంఘము
వారికిది యొక హెచ్చరికగా
నుడువబడియె.

సంపూర్ణము.

గంజాము మండల
రెడ్డి మహాజన సంఘము వారి
నిర్ణయవిధులు.

ఇవి
సంఘమువారి తరఫున సుంకర - నారాయణరెడ్డిగారి
ప్రోత్సాహముపైని
బెహరా - రామమూర్తి పట్నాయకులుగారిచే రచియింపబడెను.

గంజాం మండల రెడ్డి మహాజన సంఘము

వారియొక్క

నిర్ణయ విధులు.

ఓ సోదరులారా,

ఇప్పుడు మనమందరమును కులాభిమానులమై మన కులము నాగరికత్వమునకు రావడమునకును, విద్యావంతుల మగుటకును, యెవరిమట్టుకువారు చేసుకోవలయునంటే యెంత మాత్రము జరుగనేరదు. నిరుపేదలనేకులున్నారు. వారు పొందలేరు సరేకదా సంసారులయినను యీ కాలమునందు వారి పిల్లలకు వారు విద్యనేర్పించుకొనుట దుర్లభము.

ఈ కాలములో తెలుగు, ఇంగ్లీషు రెండుభాషలు జదివియున్న సాధారణపు నుపాధ్యాయుడు నెల 1-కి రూ 15 ప్యాము లజీతమునకైనను చిక్కుట చాలాకష్టము. ఇందువలన యెంత భాగ్యవంతుడయినను ఒక్కడు యింతజీతము యిచ్చుకొని యుపాధ్యాయు నుంచుకొనజాలడు. కావున మన కులము వారందరేకీభవించి కమ్మిటీలు యేర్పాటుచేయించి ప్రతి గ్రామములోను ఆసామీయొక్క స్థితినిబట్టి వారివారికి చందాలు నిర్ణయించి ఆ పైకమును ప్రతీనెలకు వసూలుచేయించుతూ

ఈజిల్లాలో ఏయేగ్రామములందు పాఠశాలలుంచతగియున్నవో అందుకు ఒక యేర్పాటుచేయవలసియున్నది.

గ్రామపంచాయితీ కమ్మిటీలు.

అతి సమీపముగానున్న చిన్నగ్రామములను గ్రూపులుగా నిర్ణయించవలెను. అట్టి నిర్ణయించిన గ్రూపులకు పంచాయతీ కమ్మిటీలను నిర్ణయించవలెను. ఈపంచాయతీలో జనఐదుగురు సభికులుండవలయును. గ్రూపులో గ్రామములధికముగా నుండు నెడల పంచాయితీ కమ్మటీలో జన 5 గురుకంటె అధికము మరి యిద్దరు ముగ్గురు అధికముగానుండినను యుండవచ్చును. అది గ్రూపుగ్రామములయొక్క సంఖ్యనుబట్టి యేర్పాటుకావలెను.

ఈపంచాయతీ కమ్మిటీలు అనేవి పెద్దగ్రామములైతే గ్రామమున కొక కమ్మిటీచొప్పున నుండవచ్చును. అందుకు తగిన పంచాయతీదార్లను నియోగింప వచ్చును. దీనిని గ్రామపంచాయతీకమ్మిటీ యని పిలువబడును.

ఈపంచాయతీ దారులందరు సమానాధికారము కలిగి యుండవలెను. వీరు నెలకొకతూరి సభచేస్తూయుండవలయును ఈగ్రామ పంచాయతీకమ్మిటీవారు తాలూకా కమ్మిటీయను సబుకమ్మిటీవారియొక్క అధికారమునకు లోబడియుండవలెను. పంచాయతీకమ్మిటీవారు యే నెలలో యెంత వసూలుచేసినది లెక్కవుంచవలయును. బాకీపడియున్నపైకము వసూలుచేయుట

యందు అందరును సమానమయిన శ్రద్ధకలిగియుండవలెను. ఈకమ్మిటీవారు వసూలుపరచిన పైకము గాంగానాఅసాంవారీ జాబితాలుసయితము ప్రతినెలాఖరున తాలూకా లేక సబు కమ్మిటీవారికిపంపుతూ వారిచ్చిన క్రమమయిన రసీదులు పొందుతూయుండవలెను.

తాలూకా లేక సబుకమ్మిటీలు.

ఈకమ్మిటీకి నియమింపబడవలసిన మెంబర్లు:—

1 ప్రెసిడెంటు. 2 సెక్రిటరి

3 మెంబర్లు జనపన్నిద్దరు.

ఈప్రకారముకలిగియుండవలెను. ఇందు ప్రసిడెంటు అధికారమునకు సెక్రిటరీలోబడియుండవలయును ప్రెసిడెంటుకు 2 వోట్లును, మెంబరుకు ఒకయోటునుగల్గియున్నది. మీటింగుల యందు రిజల్యూషనులు అనగా నుద్దేశములు పరిష్కరించవలసి వచ్చినప్పుడు ఓటులయొక్క అధికసంఖ్యనుబట్టి సెటలుమెంటు జరుగుతూయుండవలయును. తాలూకా కమ్మిటీవారుకూడా 3 నెలలకు ఒక్క పర్యాయము సభలు జరుపుతూ యుండవలెను. ఈకమ్మిటీయొక్క ఆదాయవ్యయములకు క్రమమయిన లెక్క వుంచడము సెక్రిటరీదియైయున్నది. వసూలయిన పైకము కమ్మిటీవారందరికి యిష్టమైన యొక మెంబరుద్వారానుంచవచ్చును ప్రతీనెలలో గ్రామపంచాయతీ కమ్మిటీలనుండి రాబడిన పైక

ముకున్ను, తాలూకా కమ్మిటీవారు తాము స్వయముగా వసూలుచేసిన పైకముకున్ను, గాంగానా అస్సామీవారి జాపితాల సయితము లెక్క ప్రతినెలాఖరున జిల్లా లేక సెంట్రల్‌కమ్మిటీ వారికి పంపించుతూవుండవలెను. వ్యయం అనగా—

1 పోస్టుచార్జీ ఖర్చులు.

2 పైకము వసూలుచేయుటకు నిమిత్తము యితర గ్రామములకు కూలివానిని పంపించియుంటే వానికిచ్చిన కూలి.

3 స్టేషనరీ అనగా కాగితములు, సిరా, కలము, పెన్సులు వీటియొక్క కిమ్మతులుతప్ప తాము యితర ఖర్చులు పెట్టకూడదు.

తాలూకా కమ్మిటీవారు క్వార్టర్లీ మీటింగులుచేసి ఆవెంటనే మీటింగులలో జరిగిన హంశములయొక్క పర్యవసానములున్ను, తమవద్ద నిలువయున్న పైకమున్ను ఆపైకం యేయేగ్రామముల తాలూకు యేయే ఆసామీలు యిచ్చినది జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారికి తపసీలుగా తెలియవలసియున్నందున గ్రామపంచాయతీ కమ్మిటీలవారు పంపించే గాంగానా అసాంవారి పట్టికలున్ను పైని వివరించియున్న ప్రకారం పోస్టేజీ, కూలి, స్టేషనరీలక్రింద ఐన వెచ్చవతాలూకు జాపితాలున్ను నిలవపైకమున్ను ప్రతిక్వార్టర్లీసభలు ముగించిన వెంటనే జిల్లా లేక సెంట్రల్‌కమ్మిటీవారికి పంపించుతూయుండవలెను. జిల్లా లేక సెంట్రల్‌కమ్మిటీవారి ఆఫీసుకు సమీపముగానుండు

గ్రామములవారు సమ్మకమైన మనుష్యులద్వారానున్ను, దూరపుగ్రామములవారు పోస్టుమూలముగానున్ను సెంట్రలు కమ్మిటీ ఆఫీసుకు పంపించుతూయుండవలెను.

జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీ

ఈకమ్మిటీ యీసంఘమునకు ప్రధానమైనదిన్ని పూర్చీపడియున్నకన్ని కష్టనష్టములను విచారణచేయతగినదిన్నీ అయివున్నది గనుక యీకమ్మిటీలో చాలామర్యాద జ్ఞానము విద్యా ధనవంతులైన వారలు సభికులుగా యుంపడమవశ్యకమైయున్నది. ఈకమ్మిటీకివుండవలసిన మెంబర్లు.

1 ప్రెసిడెంటు — 4 మేనేజరు

2 సెక్రిటరీ — 5 మెంబర్లుజన 25 గురు

3 క్యాషియరు — 6 నవుకరుకుర్రవాడు

7 ఆఫీసుహాము

ఈప్రకారము కలిగియుండవలయును.

1 ప్రసిడెంటు—యితను ప్రధానాధికారిగనుక ఇతని ఆజ్ఞలప్రకారము సెక్రటరీ క్యాషియరు నగయిరాలు గమనించుతూ వుండవలయును—యితనికి అధికారముకలిగియున్నదని తనయిష్టప్రకారముచేయకూడదు. మీటింగులు యేర్పాటుగా వించినభికుల (మెంబర్లు) తో ఆలోచించి యోగ్యమైనను చేయవలయును.

ప్రసిడెంటుకు రెండువోట్లున్ను మెంబరు 1కి ఒక్కఓటు చొప్పునయున్ను అధికారముగలదు గావున యేయంశమైనను పరిష్కరించునపుడు ఓట్లయొక్క మెజారిటీమైనారిటీలు అనగా న్యూనాధికములు చూచుకొని సెటిలుమెంట్లు చేస్తూయుండవలెను.

2. సెక్రిటరీ—ఇతను యీ సంఘముయొక్క జమా ఖర్చులు అనగా నగదు లెక్కలుంచుటయు, సమస్తమైన వారితో అనగా ప్రసిడెంటుతోను అవసరమైనపుడు మెంబర్లతోను, కరస్పాండెన్సుచేయుటయున్ను, తాలూకా లేక సబుకమ్మిటీలతోనున్ను, గ్రామపంచాయతీ కమ్మిటీలతోనున్ను కరస్పాండెన్సు చేస్తూవుండవలెను. సప్లయి కాబడినఫారముల ప్రకారము దరోబస్తు లెక్కలుంచుట, సంఘమువారు ఖరీదు చేయించిన పుస్తకములు పగయిరాలు జాగ్రతగానుంపించుట, సంఘము వారిచే యేర్పాటు కాబడే లిఖితములు, సమస్తమయిన తాలూకా కమ్మిటీలకు, గ్రామపంచాయతీకమ్మిటీలకు తెలియపరుస్తూవుండుట, సభలుజరుగు తారీఖులతో సమస్తకమ్మిటీలకు నోటీసులు వ్రాయించి పంపించడము, యీపనులు యావత్తు సెక్రిటరీచేయుటకు బద్ధుడై యుండవలెను.

3 క్యాషీయరు—ఈపని జిల్లా లేక సెంట్రల్‌కమ్మిటీ మెంబరులలో జిల్లా లేక సెంట్రలు ఆఫీసువుండే గ్రామస్తులుగాని లేక సమీపగ్రామస్తులుగాని ధనవంతులయిన నొకరికి

నియమించవలెను. అతనివలన క్రమమయిన స్టాంపు పయిని సెక్యూరిటీబాండు అనగా పూచీఖత్తు వుచ్చుకొనవలయును. ఈలాగు చేయుటకంటె రాబడిన దరోబస్తు పైకమున్ను గవర్నమెంటువారి పోస్టాఫీసు సేవింగ్సుబ్యాంకీలో వేయుట సర్వోత్తమముగాయుండును. అట్లు చేసినపుడు అందుల జమాఖర్చుల లెక్కలు సెక్రిటరీయే యుంచవలయును.

సేవింగ్సుబ్యాంకీలో వేయునెడల గంజాంజిల్లా రెడ్డిమహాజనసంఘము తాలూకు ఫలానావారి కృతముగానని వేయవలయును గనుక అందుకు లాయకుఅయిన ఒక ధనవంతునిపేర సమాదుజేయుటకు జిల్లా లేక సెంట్రలుకమ్మిటీవారు ఆలోచించుకొని నియమింవవలెను.

4. మేనేజరు—ఇతను యీక్రింద వ్రాయబడిన పనులు యుక్తముగా నెరవేర్చగల గుణము, విద్యాబుద్ధులుగలవాడయి యుండవలెను.

ఇతను జిల్లా లేక సెంట్రలుకమ్మిటీయొక్కయు, తాలూకా లేక సబుకమ్మిటీలయొక్కయు గ్రామపంచాయతీ కమ్మిటీలయొక్కయు లెక్కలు మొదలగునవి తనిఖీ చేయుటకుతగిన అధికారముకల్గియుండును. ఇతను జిల్లా గ్రామములనుకమానులు చేయుచు, తాలూకా గ్రామపంచాయతీ కమ్మిటీలు తనిఖీ చేయుచు అందుల రిమార్కులన్నియు డిస్ట్రిక్టు లేక సెంట్రిలు

కమ్మిటీ ప్రెసిడెంటుగారికి పంపుతూయుండవలయును. సంఘము వారివలన స్థాపింపబడిన పాఠశాలలయందు విద్యాభివృద్ధియెటుల జరుగుచున్నదో కనుక్కుంటూ సెంట్రల్ కమ్మిటీ ప్రెసిడెంటు గారికి రిపోర్టులు పంపుతూయుండవలయును. ఇతను ప్రెసిడెంటుగారి వుత్తరువులప్రకారము మీటింగులలో (అటెండు అవుతూ) హాజరవుతూ సంఘము వారి వృద్ధినిమిత్తము తగిన ఉపన్యాసములు యిస్తూ విద్యాభివృద్ధిచేయ తగినవారిని యీ పనియందు నియమింపవలెను.

5 నవుకరు—వీను కూర్రవాడుగావుండవలెను జిల్లా లేక సెంట్రలుకమ్మిటీవారి ఆఫీసు కనిపెట్టుకొని సెక్రిటరీయొక్క ఆజ్ఞ ప్రకారము నౌకరీ చేస్తూయుండవలెను.

6. జిల్లా లేక సెంట్రలుకమ్మిటీవారి ఆఫీసు నిమిత్తము విశాలమయిన యొక గృహమును యేర్పాటుచేయవలయును. ఈ గృహమునందు యెవ్వరు కాపుర మొనర్చియుండ కూడదు.

సంఘమువారు సంపాదించిన ద్రవ్యోపయోగ మెట్లు చేయవలెననుట.

ఈ రెడ్డిమహాజన సంఘమువారియొక్క ప్రయత్నముల చేత సంపాదింపబడిన ధనము కేవలము విద్యాభివృద్ధినిమిత్తమని యేమనవారందరునూ పూర్ణముగా తెలుసుకొనియున్నారు

గనుక అందును గురించియధికముగా చర్చింపనవసరము లేకపోయినను యిక్కడకొంచముగా వివరింపవలసియున్నది.

ఈపైకము సెంట్రలుకమ్మిటీవారు వ్యయము చేయవలసిన విధమును చెప్పుచున్నాను.

1. పోస్టేజీకర్చుల నిమిత్తము అనగా యీకమ్మిటీవారు సబుకమ్మిటీలు అని చెప్పబడే తాలూకా కమ్మిటీలువారికి గాని గ్రామపంచాయతీ కమ్మిటీలువారికిగాని వర్తమాన పత్రికలవారికిగాని, పుస్తకములనిమిత్తము కంపెనీలవారికి గాని యేదైన అవసరములు తటస్థించినప్పుడు గవర్నమెంటుఆఫీసరుగార్లకుగాని వ్రాయబోవువుత్తరములు, అర్జీలువగయిరాలు పోస్టుద్వారా పంపించవలసివచ్చినప్పుడు టపాహూకలఖర్చు అని తెలియవలయును.

2. స్టేషనరీ అనగా కాగితములు, కవరలు, కలములు పెనసలులు, సిరా, సూలుదారములు, సూదులు, వీనిఖరీదులు నిమిత్తమయ్యేఖర్చు.

3. సంఘమువారియొక్క యుపయోగనిమిత్తము వలయునప్పుడు కాగితములచ్చువేయించుటకుగాను తగులుబడిఅయ్యే ఖర్చులు.

4. జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారివలన శాంక్షను కాబడిన యెస్టాబ్లిషుమెంటు జీతములుఖర్చులునిమిత్తము.

5. సాదరుఖర్చులు—పయినుంచి రాబడిన కూలీలకు కూలి గాని భత్యములుగాని యివ్వబడినపుడు వాటిఖర్చు

6. సంవత్సరమున కొకతూరి జరిగెడు బంధు మహాజన సభలో కాబోయెడి ఖర్చులు అనగా మహాజనసభనిమిత్తము పందిరులు, పాకలు కట్టించుటకు బంధుబృందమునకు భోజనముల ఖర్చులు. ఆసమయమునందు సెంట్రలుకమ్మిటీవారిచే నిర్ణయింపబడిన వుత్సవములఖర్చులు యిత్యాదులును.

7. తగుమనుష్యులకు సత్కారములు—అనగా మన రెడ్డిమహాజన సంఘముయొక్క శ్రేయస్కరమునుకోరి మనయందు ప్రేమచే దయచేయు మహాత్ములకయ్యెడిఖర్చులు.

8. సంఘమువారియొక్క విద్యాభివృద్ధి విషయమైన ఖర్చులు. ఇందునుగురించి వివరముగా చెప్పుచున్నాను.

ఈ గంజాంజిల్లాలో మన రెడ్లసంఘమునందు చేరిన దరోబస్తు గ్రామములనుండి వసూలుకాబడిన పైకముపయిని వివరించిన 1, 2, 3, 4, 5, 6, 7, నెంబరుల బాబతుఖర్చులక్రిందను పోగా శేషించిన యావత్తుపయికమును యీ నెం. 8 రుగల విద్యాభివృద్ధి నిమిత్తము ఖర్చుపెట్టబడును.

ఈ జిల్లాలో యేదో పల్లెటూరుతప్ప తక్కిన అన్ని గ్రామములలోను లోకలుబోర్డు పాఠశాలలుగాని, యెలిమెంటరీ

పాఠశాలలుగాని వుంటున్నవి. వాటిలో మనబాలురను ప్రవేశ పెట్టి పట్టుదలగా చదువుచెప్పించుట సుశ్రేయము. తక్కిన పెద్ద వాండ్ల విద్యావిషయమై ఆపాఠశాలల యుపాధ్యాయులకే తగు నుచితమైన జీతములు యేర్పాటుచేయించి రాత్రిభాగములందు చదువుకొనవలయును ఆ యుపాధ్యాయునికి నిర్ణయమైన వేతనము యీసంఘమువారు యిచ్చుకొనుటకు బద్ధులయివుంటున్నారు.

రాత్రికాలమునందు చదువుకుంటేగాని పెద్దలకు విద్య రాదు. గనుక పూర్వపు తెనుగు పెద్దబాలశిక్షలను పుస్తకములు చెప్పించుకొని మొదటినుండి అంతమువరకు పూర్ణముగా చదివినయెడల ప్రపంచజ్ఞానము, నీతి, నాగరికతయు పూర్ణముగా తెలియును.

పగటి చదువనునది పెద్దసంసారులు, ధనవంతులగు వారికితప్ప సాధారణ సంసారులకును బీదవాండ్లకును జరగదు. ఇదిగాక మనము పంటకాపులమై యున్నందున పగటికాలము నందు వ్యవసాయపు పనులందు పడియుందుము. అందువలన పెద్దలకుగాని పిన్నలకుగాని, తీరుబాటుకలిగియుండదు. మనలకు వృత్తిధర్మమైన వ్యవసాయమువదలిపెట్టి చదువుకొనుమంటే యెవరికిన్నీ ఆశయుండదు గనుక సకలమయినవారున్నూ పగటి కాలమునందు తమ వృత్తిధర్మమును నడుపుకుంటూ, రాత్రి కాలమునందు బాలురు,బాలికలు పెద్దవాండ్లుకూడా పట్టుదలగా రాత్రిపాఠశాలలందు చదువుకొనవలయును. ఉపాధ్యాయుల

యొక్క వేతనములు మనసంఘమువారు యిచ్చుచుంటున్నారు గనుక శ్రద్ధగలవారయి చదువుకొనవలయును.

ఈసంఘమువారివలన వసూలుకాబడే యావత్తు పైకె మున్ను పైని వివరించినప్రకారము (Night Schools) రాత్రి పాఠశాలలనిమిత్తమే ఖర్చుపెట్టబడును. ఈ మహాకార్యము సానుకూలముగా నెరవేర్చగలందులకు మనకులము వారందరును అతిజాగరూకతతోను, శ్రద్ధతోను పట్టుదలతోను పాటుపడవలయునని సభాసదులందరును కోరబడుచున్నారు.

ఈ మహాకార్యము నెరవేర్చుటయందు మన కులము వారందరికీ సమానాధికారము కలిగియున్నది. "దేవుని పెండ్లి కందరూ పెద్దలే" అను సామెత ననుసరించి సోదరధర్మములను పాటించి విద్యాభివృద్ధికై మీ మీ శక్తివంచనలు లేకుండా పాటుపడుచుండవలెనని కోరుచున్నాడను.

సమాప్తము.

గంజాం మండల రెడ్డిమహాజన సంఘము.

ఈమహాజనసంఘము స్థాపించుటకు కారణభూతులైన వారిద్దరు.

1 సుంకర నారాయణరెడ్డిగారు-ఛత్రపురం.

2 ఆసినీలాద్రిరెడ్డిగారు-లొద్దపుట్టి.

ఈవుభయులలో మొదటివారు ప్రసిడెంటుగను రెండవవారు సెక్రిటరీగను వెనలి మొదటినుండి పట్టుదలతో పాటుపడి బంధుబృందమున కచ్చు నోటీసులు బంపిరి.

నీలాద్రిరెడ్డిగారు యిటీవల నుద్యోగముపైని కర్నూలు జిల్లాకు వెళ్ళినందున, నారాయణరెడ్డిగారు చాలా ప్రయాసపడి ఈ మహాజనసభ కూడునరకు కృత్యాద్యవస్థల నొంది తుదకు కార్యనిర్వాహకులైరి.

1918 సం॥రం మార్చినెల తే 24,25 దీలను లొద్దపుట్టి గ్రామములో జరిగిన యీ ప్రథమ సభయందు :—

మ. రా. రా. ఆసి తమ్మయ్యరెడ్డిగారు, ప్రసిడెంటుగను
,, చాట్ల జగన్నాయకులురెడ్డిగారు, సెక్రిటరీగను
,, దల్లి జగన్నాయకులురెడ్డిగారు మేనేజింగు మెంబరుగను

ప్రకృతము పని చేయుచుండుటకు బంధుబృందమువల్ల నియమింపబడిరి. యికముందు రాబోవుసభలో ప్రసిడెంటు, సెక్రటరీలుగ నుండుటకు తగినవారిని యేర్పాటు చేసుకొనుటకు సంఘమువారు యోచించుకొని అంతవరకు పైనుదహరించిన ముగ్గురివల్లను పనులు జరిగించుచుండుటకు సంఘమువారు తీరుమానించుకొనిరి.

గంజాం రెడ్డిమహాజన

సంఘమువారు

1918 సం॥రం మార్చినెల తే 24, 25 దీలను ఇచ్ఛాపురప్రాంత లొద్దపుట్టి గ్రామములో జరిగించిన మహాజనసభలో తీరమానించుకొనిన వుద్దేశములు :—

I మన బ్రిటీషుచక్రవర్తియైన పంచమ జార్జిగారికి యీరెడ్డి మహాజనసభవారు పరిపూర్ణ రాజభక్తిని జూపుచు త్వరితముగా మిత్రమండలమువారు ప్రస్తుతమహాయుద్ధములో జయమొందుదురుగాక యనిప్రార్థించుచున్నారు.

ఆశి తమ్మిరెడ్డి ప్రశిడెంటు

II రెడ్డిమహాజనసభ.

ఈ సభయొక్క ముఖ్యోద్దేశములు రెడ్డిసంఘము వారియొక్క విద్యాభివృద్ధి కొరకున్ను, సాంఘిక, అర్థిక, రాజకీయసంస్కరణోన్నతి సాధనముకొరకున్ను.

ii ఈ వుద్దేశములు తాలూకా కమ్మిటీవారివలనను జిల్లా ప్రతినిధ్యముఖ్య కమ్మిటీవారివలను ప్రతిసంవత్సరము జిల్లా సాముదాయముయొక్క సంవత్సరీక సంఘమువల్లను సఫలము కాగలందులకున్ను.

iii పయివుద్దేశములు నెరవేర్చుటకుగాను ఆయా తాలూకాల కమ్మిటీవారు వారివారిస్థానములయందు రెడ్డిమహాజనులకు పై వుద్దేశములు పచరింపుచు విద్యాభివృద్ధి కొరకున్ను

సంఘసంస్కరణ కొరకున్ను పాటుపడుచు సావత్సరపు రిపోర్టు సెంట్రల్ కమ్మిటీవారికి పంపించుచుండవలయును.

III ప్రియిమరీ యెడ్యుకేషన్ — అనగా ప్రథమ విద్యావిషయము.

ప్రతిరెడ్డి మహాజనుకున్ను ప్రారంభ విద్యాలయములు తమ గ్రామములలో స్థాపించి బాలురకు, బాలికలకు విద్యాభ్యాసము చేయించవలయును. ఇట్లు,

మ. రా. రా. సుంకర నారాయణ రెడ్డిగారు

మ. రా. రా. సాక్షి సారధి రెడ్డిగారు.

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. కాయి పాపయ్య రెడ్డిగారు.

బలపర్చిరి :—

మ. రా. రా. చాట్ల పరశురామ రెడ్డిగారు.

బలపర్చిరి .—

IV బాల్య వివాహములు అనర్థములనిన్ని దురాచారములనిన్ని ప్రచురపరచ తగినంతవరకు మానిపించవలయును ఇట్లు.

మ. రా. రా. చాట్ల జగన్నాయకులు రెడ్డిగారు

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. ఈదురు మల్లయ్య రెడ్డిగారు.

బలపర్చిరి :—

మ. రా. రా. ఆసి జగ్గయ్య రెడ్డిగారు

పోషించిరి :—

V రాజకీయ విషయములలో గంజాంజిల్లా ప్రజా ప్రాతినిధ్య సంఘమువారితో తోడ్పడి వారితో సహకారిగా నుండవలసినది ఇట్లు.

మ. రా. రా. పడెమ దాసు రెడ్డిగారు

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. సోడి చంద్రా రెడ్డిగారు

,, దల్లిజగన్నాయకులు రెడ్డిగారు

బలపరిచిరి :—

VI గ్రామపంచాయతీలందును, లోకలు బోర్డులందు, గవర్నమెంటు వుద్యోగములందును రెడ్డిమహాజనులకు తగినంత ప్రాతినిధ్యము **(Representations)** కావలయునని మ. రా. రా. శ్రీ కలక్టరుగారికిని గవర్నమెంటు వారికిని తెలియపర్చుటకు ఈ క్రిందనియమించిన కమ్మిటీవారిని, యేర్పాటు చేయడమయినది. సదరు కమ్మిటీవారు త్వరలోను గవర్నమెంటువారికి నొక **(Memorial)** అనగా జ్ఞాపకార్థమైన విజ్ఞాపనమును పంపించుటకు అధికార మివ్వడమయినది.

ఇట్లు.

మ. రా. రా. యిసురు అప్పలస్వామి రెడ్డిగారు

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. దక్కత బంకా రెడ్డిగారు

,, పైల అప్పలస్వామి రెడ్డిగారు

,, బడే నీలయ్య రెడ్డిగారు.

బలపర్చిరి :—

అందుకు కమ్మిటీ.

మ. రా. రా. ప్రసిడెంటు ఆసి తమ్మయ్య రెడ్డిగారు,

1 మ. రా. రా. యిసురు అప్పలస్వామి రెడ్డిగారు.

2 ,, చాట్లజగన్నాయకులు రెడ్డిగారు.

3 ,, చాట్ల పరశురామ రెడ్డిగారు.

4 ,, దల్లి జగన్నాయకులు రెడ్డిగారు.

5 ,, పైల అప్పలస్వామి రెడ్డిగారు.

6 ,, సుగ్గు బాలాజీ రెడ్డిగారు.

7 ,, బుద్దాన లత్సయ్య రెడ్డిగారు,

8 ,, లండ అప్పయ్య రెడ్డిగారు.

9 ,, పడ్డెము దాసు రెడ్డిగారు,

10 ,, కాయి పాపయ్య రెడ్డిగారు.

11 ,, వుప్పాడ తోగులు రెడ్డిగారు.

12 ,, బడే నీలయ్య రెడ్డిగారు.

13 ,, రెడి రామస్వామి రెడ్డిగారు.

గంజాం రెడ్డిమహాజన సంఘము

వారితరపున తగుమనుష్యుల శుభాగమనమును గురించి
సభా కార్యదర్శిగారు చదివిన.

పద్యములు.

ప్రెసిడెంటు ఆసి తమ్మయ్య రెడ్డిగారిని గూర్చి,

సీ॥ పం॥ మహితమైనట్టి గంజాముమండలమున
బరగుసీలొద్దపుట్టిని భవ్యముగను
గూడు రెడ్ల మహాసభగూర్చి యాసి
తమ్మయాఖ్యుండు పడుపరితాపమంత
సార్థకంబయ్యె నితడెంత సద్యశుండో.

సీ॥ తల్లిదండ్రులబుణంబెల్ల దీర్చగజాలు
ఘనులనందనులను గాంచినావు
సౌమ్యతతో బంధు సమ్మేళన మొనర్చి
మంచియశంబును గాంచినావు
నయమార్గమునుదప్పనని బూనిశపథంబు
పట్టిపట్టినపట్టు మెట్టినావు
బంధుబృందంబును బహుప్రీతితోడరా
ఖించియశంబును గాంచినావు
భళిరనీవంటి సాహసభరితుడైన
దాతవర్ధిల్లవలయునా తారకముగ

కలితశ్రీయాసివంశాబ్ధి కులపవిత్ర
కీర్తిహిమధామ తమ్మయమూర్తినామ 2

సీ॥ ఏయింటజూచిన నెమిలతోడవివాహ
సన్నాహసంభ్రమ సరణియుండె
అరయనెవ్వరిమాట లాలకించిన రెడ్ల
సభవార్త వీనుల సరగజొచ్చె
మనపురంబున నెప్డు మహితమా సభమాట
వినగనలేదను వెలదిగములు
కనులారజూతుము గడుసంతసమునని
బల్కిగంతులువైచు బాలకులును
పరమసంతోషభరితులై బరగుచుండ్రి
పుడమిలోపలనీ లొద్దపుట్టియందు
ఆసికులవార్ధి చంద్రుండుననగనొప్పు
తమ్మిరెడ్డెంతధన్యుడో ధరణిలోన 3

మ. రా రా పాకల నారాయరావునాయుడుగారు
B. A., B. L.

సీ॥ పరమపావనమైన పాకలవంశాబ్ధి
చంద్రుడౌశ్రీకృష్ణసాంద్రయశుని
గాదిలితనయుండు ఘనగుణుండనుపమ
సరససుధావచో సాగరుండు

నిరుపమగంభీర నీతికోవిదుఁడును
చాతుర్యవాగ్జాల పటులధార
రాజితాకార నారాయణరాయప
రాక్రమశాలియు విక్రముండు.
ఆ॥గీ॥ దర్శనంబొసంగి ధన్యతజేసిరి
సాదరమున రెడ్డి సంఘమిపుడు
సుస్వభావులెలమి సూటిగ సత్కార్య
ములకు సడుగు ముందువెలయనిడరె.

మ. రా. రా. కోకా అప్పారావునాయుడుగారు.

B. A., B. L.

,, యిమ్మానేనిసత్రాజారావు నాయుడుగారు.

గీ పం॥ రహినికోకాన్వయుం డప్పారావునిమ్మ
నేనిసత్రాజరావులు నేగుదెంచి
వసుధలోపల మానసభవర్ధిలంగ
జేయమృదుమాధురీ వచోజృంభణముల
నీతిదెల్పిరిమాకు సంప్రీతిగాగ.

మ. రా. రా. రాయసాహెబ్. అ. పరశురామపాత్రులుగారు.

B. A., B. L.

తే॥గీ॥ శ్రీకరంబగు ననఘుల చెల్మియరయ
క్షీరనీరపునాయంబు చెందుగాదె

పాత్రపుగోరితిమింక మీపజ్జనిపుడు
రాయసాహెబు శ్రీపర్శురామపాత్రి.

సీ॥ అవనిగౌరవనీయ లగుచు ఖ్యాతినిబొంది
రాయసాహేబయి రహింజెలంగి
ఇంగ్లాండుమొదలగు నెల్లదేశంబుల
గాంచిసత్కీర్తిని బొందిమరియు
నాంధ్రదేశంబున సాంద్రతగల్గిన
ప్రజలకునుపకార పథముజూప
నన్నిటసభలలో నగ్రాసనాధిప
త్యములనువహించి యశముగాంచె
ననఘపుకులాబ్ధి చంద్రుడీయనఘవరుఁడు। రాయసాహెబు
శ్రీపర్శురామపాత్రి। మాళివిచ్చేయ రెడ్ల సమాజమిపుడు
పరమపావనమొందెనో భవ్యులార. 2
తే॥గీ। రమ్యమైనట్టి గంజాము రాజ్యలక్ష్మి। ఫాలముననుండు
కస్తూరితిలకమనగ। బరగునన్నఘకులజుఁడు భవ్యయశుఁడు
పర్శురామావతారుడే బరగనితఁడు. 3
తే॥గీ॥ అలరునీరెడ్లసంఘమీ యవనిలోన। వృద్ధిగానుండురీతి
సమృద్ధిగాను। నేర్పుపుణ్యంబు గనుమయ్యనీతిచరిత
రాయసాహెబు శ్రీపర్శురామపాత్రీ. 4
తే॥గీ। రాజితంబగు నీబంచరత్నమాల। జగతిలోపలనీరెడ్డి
సంఘమిపుడు! మీకునర్పణజేసిరి ప్రాకటముగ
రాయసాహెబు శ్రీపర్శురామపాత్రి. 5

లొద్దపుట్టి ది 25-3-18. సభాకార్యదర్శి.

“ఆంధ్రపత్రికాశిక” మార్చి తే27 దీని ప్రచురమునుండి

గంజాము మండలములోని రెడ్డిసోదరులు, ఇచ్ఛాపురము దగ్గరనున్న లొద్దపుట్టి గ్రామమున, శ్రీయుత ఆసి తమ్మయ్య రెడ్డిగారి యాజమాన్యముక్రింద రెడ్డిమహాజనసభ నొక దానిని నిర్వహించినట్లు ఇపుడే తంత్రీసందేశమువలన తెలియవచ్చినది. గంజాముమండల రెడ్డిసోదరులందరు మా వందనములకు పాత్రులు ఈ రెడ్డిసోదరులం బ్రోత్సహించిన శ్రీయుత రా॥ సా॥ పాత్రుడుగారు, కోకా అప్పారావునాయుడుగారు మొదలు గాగల బ్రాహ్మణేతర ప్రముఖులందరు స్తుతిపాత్రులు.

గంజాం రెడ్డిమహాజనసభ.

బ్రాహ్మణేతర మహావ్యక్తి గంజాము మండలముగూడ తేజోవంతమయి రూపించుట యానందజనకమగుచున్నది. ఈ మహావ్యక్తికి దైవబలము కలదు. దైవబలముగల వ్యక్తికి ఆటంకములు తృణప్రాయములు ఈ వ్యక్తినొకరిజెరపబట్టలేదు తన్నాశ్రయించిన వారిని బాగుచేయుటయే యీ వ్యక్తియొక్క యుద్యమము, కాబట్టియే యీ వ్యక్తిమాటువడక, నిర్భీకరమై, నిష్కళంకమయి, నిశ్చలమయి, నిరంతరాభినివేశపూరితమై, నిఖిలజన సమాదరపాత్రమయి, నిత్యానంద సంధాయకమై ప్రతిమండలమందును వ్యాపించుచున్నది. ఇదియిట్లగుట బ్రాహ్మణేతర మహాజనసంఘముల పుణ్యఫలమని భావించుచున్నారము.

గంజాము మండలమునంగల రెడ్డిమహాజన సోదరులు మేలొక్కని, ఇచ్ఛాపురము దగ్గరనున్న లొద్దపుట్టిగ్రామములో, గొప్పమండప మొకటి నిర్మించి, దాన, శ్రీయుత ఆసి తమ్మయ్య రెడ్డిగారి యాజమాన్యముక్రింద నొక రెడ్డి మహాజన సభనుగావించి యీ క్రింది విషయములం జర్చి యేకగ్రీవముగ, తీర్మానములం జేసిరని వ్రాయుటకు జాలసంతసించుచున్నారము.

తీర్మానవిషయములు.

1. రాజభక్తి.
2 విద్య.
3. బాల్యవివాహములు.
4. ఉద్యోగములయందు రెడ్డి ప్రాతినిధ్యము
5. స్థానిక ప్రతిష్ఠాపనములయందు రెడ్డిప్రాతినిధ్యము.
6. మండలసభా నిర్మాణము.

ఈ రెడ్డిమహాజన సభ ఈ నెల 24, 25 న తేదులను బహుజనప్రదముగ జరిగినట్లు తెలియుచున్నయది, గంజాము మండలములో గల యన్ని తాలూకాల నుండియు, నీ మహాజనసభకు బ్రతినిధులు వచ్చియుండిరి, ప్రతినిధుల సంఖ్య 2000 రా॥సా॥ పాత్రుడుగారు, కోకా అప్పారావునాయుడుగారు, నారాయణ రావు నాయుడుగారు, నటరాజరావునాయుడుగారు. రామమూర్తిపట్నాయకుగారు రెడ్డిసోదరుల కీవిషయమున జాల తోడ్పడిరని వినుటకానందభరితుల మగుచున్నారము. సభ

మహోత్సవముతో నిర్వహింపబడెను. రెడ్డిమహాజనసభను, రాబోవు ఏడాదికి, నౌపడా వాస్తవ్యులగు శ్రీయుత సాడి అప్పలస్వామిరెడ్డిగారు అగ్రాసనాధిపతిగ నెన్నుకొనబడిరి. రాబోవు రెడ్డిమహాజనసభ యిచ్ఛాపురమున జరుగును, 2 వ తేది సాయంకాలము లొద్దపుట్టి గ్రామములో గొప్ప యూరేగింపు ఉత్సవము జరిగెననియు, దదుత్సవము తమ్మయ్యరెడ్డి, అప్పారావు నాయుడుగార్ల యాధిపత్యమున జయప్రదముగ నిర్వహింపబడెననియు తెలియుచున్నది. ఇంగ్లీషుబ్యాండు రెండుదినములు వినోదముగ మేళము సేయుచుండెననియు గంజాముమండల బ్రాహ్మణేతర మహాజనసోదరులు దాసీనము వదలిరనుటకీ రెడ్డిమహాజనసభయే తార్కాణమనియు గంజాముమండల విలేఖకుడు వ్రాయుచున్నాడు.

ఆనందము! అత్యానందము!

బ్రహ్మానందము! నెల్లూరు రెడ్డిసోదరు లీ పలుకే యున్నామనిరి. ఆంధ్రమండలము లందలి రెడ్డిసోదరులు, మండలగంజాము రెడ్డిసోదరులను మార్గప్రదర్శకులుగ గైకొని తత్కులమున్వసంఘోద్ధరణముంగూర్చి సహాయము సేయుట సమంజసమని చేయుచున్నారము. శ్రీయుత కోకా అప్పారావు నాయుడుగారు, గోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకాలోని రెడ్డిసోదరులకీ సందేశము దెలిపెదరుగాక యని వేడుచున్నారము.

EXTRACT FROM "JUSTICE"

REDDY CONFERENCE AT LODDAPUTTI

Loddaputti is a small village. 2 1/2 miles distant from Ichapur, mostly inhabited by Reddies and a central place for the Reddy villages. The population of the village does not exceed 1,000 and all the houses are tached ones In such an unimportant place, a conference of Reddies of Ganjam District was held on the 24th and 25th instants.

The Conference held its sittings in a cross shaped pandal erected for the purpose in a cluster of fields just at the entrance into the Village of Loddaputti, to accomodate about 3,000 persons. It was tastefully decorated and the whole ground was well matted. Tricoloured flags were flying in front of the pandal. A separate shed was constructed for feeding purposes.

FIRST DAY'S PROCEEDINGS

Before the appointed time, representative Reddies from all quarters poured in large numbers. The passenger train from Berhampur brought a large contingent of Reddies from Berhampur, Golanthra, Ichapur and other places and also the following gentlemen from Berhampur—Messrs, Koka Apparao Naidu, Vakil; P. Narayana Rao Naidu, Vakil and I. Natrajarao Naidu, landholder, who specially came to co-operate with the organisers to make the conference a success. Some 2,500 people, assembled in that pandal with eager hearts and smiling faces, with all the simplicity of Indian peasantry but yet with the ambition to rise and assert their position and status in every day life. The

Reddy ladies of the village of Loddaputti gathered in numbers and sat at the south eastern wing of the pandal to witness the proceedings.

Just at 3-15 P. M. the proceedings began. Sunkara Narayana Reddy of Chatrapur, in a neat speech, proposed M. R: Ry. Asi Tammayya Reddigaru, Karji of Loddaputti, to the chair It was duly seconded by Chatla Jaganaikulu Reddy of Ichapur and supported by Dalli Jaganaikulu Reddy of Ballipoda Then the President took the chair amidist cheers, Mr. Koka Appa Rao Naidu offerred a short prayer in Telugu invoking Him to bless the Sabha. After a few remarks made by the President. Mr. Behara Ramamurthi Patnaik of Anakapally who took active interest in the conference, read a very interesting paper on the history of the Reddies wherein he dealt at length how Reddies were rulers at one time, how the community produced poets like Malla Reddy, a native of Bicavolu. In the days of Ibrahim. one of the Golconda Nawabs, and how 500 years back, during the time of Rajha Niladri Reddy whose, conquests extended as for as Simhachalam, Calingapatnam Chikati and Chilka Lake, some of the Reddies migrated to this district, thereby concluding that the Ganjam Reddies are kinsmen of Reddies in other parts. Then he described a few of the social evils rampant among the Ganjam Reddies and said that education is the panacea for these evils and exhorted them to educate their children. Mr. P. Narayanarao Naidu addressed the audience and dwelt at length on the non-Brahmin movement and the work of *Justice* and *Andhraprkasika* and explained how this confernce was only an offshoot of the non-Brahmin movement. Mr. K. Appa Rao Naidu spoke appreciating their idea of holding a conference to discuss their needs and grievances and social evils. Then the conference came to a close for the day.

Second Day's Proceedings.

On the 2nd day, the assembly increased in numbers. On this day the organisers were assisted by Rai Saheb A. P. Patro, K. Appa Rao Naidu, I. Natarajarao Naidu and Ramamurthy Patnaik. The President and Mr. Patro and others were taken in procession to the pandal with English band playing and the proceedings began at 1 P. M Then Mr. Patro addressed the audience for 4) minutes winning their applause. He dealt at length with the low position in which the non-Brahmin communities in general, and the Reddies of Ganjam in particular have been placed, how they were shut out hitherto from the portals of education, how they suffered so long under the yoke of the spiritual tyrant and how it was high time for the Reddies to shake off the trammels and assert their position amongst the other castes and communities. He afterwards mentioned some of the social evils amongst Ganjam Reddies—early marriage and drinking—and advised them to refer their disputes to the panchayats instead of rushing into courts. Then the following resolutions were taken up one by one and explained at length by Mr. Koka Appa Rao Naidu and passed.

(1) This conference of Reddies, while conveying its deep devotion and steadfast loyalty to His Majesty Emperor George V prays for the success of the allied arms in this war, (2) (*a*) The chief object of the Reddy Mahajana Sabha Ganjam are to promote the educational, social, political and material progress of the Reddy community of Ganjam

(b) These objects should be attained by the Taluk Cammittees and a District Central Committee and by holding an annual Conference.

(c) That the taluq committees should delegate the above objects amongst the Reddies their respective taluqs and work for the educational and social uplift of the community and that they should send annual reports of their work to the District Central Committee.

Moved by Sunkara Narayana Reddy.

(d) That primary education at least should be imparted to every Reddy boy and girl by starting primary schools in Reddy Villages.

Moved by Sadi Sarathi Reddy.

(4) This conference resolves that the evil custom of early marriage is injurious to the community and it should be abolished.

Moved by Ch. Jaganaikulu Reddy.

(5) That this Sabha should co-operate with the Ganjam District Peoples Association in all political matters.

Moved by V. Bapu Reddy.

(6) A committee of the following gentlemen should be formed to draw up a memorial with regard to the inadequate representation of Reddies in services, Panchayats and Local Boards and submit the same to the Madras Government and the Collector of Ganjam.

Moved by I Apppalaswmy Reddy Secondly.

At this stage the conference rose for lunch. Again the conference met at 3 45 P. M and elected Mr. Sady Appalaswamy Reddy. an influential landlord of Naupada as President and a central committee was formed. The conference was invited for the next year to Ichapur. In the end Mr K. Apparao Naidu addressed them to continue the work begun so enthusiastically and not to alter on the onward march of progress and described the evils of drinking and advised them to subscribe for 'Andhraprakasika'. A few verses in praise of the President were read by Ramamurthy Patnaik and he and Appa Rao Naidu were garlanded. Then the conference came to a successful close at 5 P. M. A grand procession was arranged through the 2 main streets of the village of Loddaputti with the English Band in attendance.

The arrangements made for visitors and delegates were splendid and all credit is due to Messrs Sunkara Narayana, Asi Niladri Reddy and Thammayya Reddy and Chatla Jaganaikulu Reddy who worked heart and soul for the success of the conference.

Printed at S. S. Sindhu Press, Berhampore

శుద్ధపత్రిక.

		తప్పు.	ఒప్పు.
V.	7.	కృతార్థుడ	కృతజ్ఞుడ
VII.	11.	అప్పలస్వామి	అప్పలస్వామియు.
		"ఉపన్యాసములో"	
1.	7.	నీజెసాత్రిపె	నీదుపాత్రిపై.
3.	18.	కషంబులు	కష్టంబులు.
		"చరిత్రములో"	
12.	9.	ఈ వంశము	ఈ హంశము.
14.	7.	భవంతిచి	భవంతిచ.
,,	10.	లక్ష్మణో	లక్షణో.
17.	18.	మివాండ్లు	మీవాండ్లు.
26.	22	పవిత్రంబులె	పవిత్రంబులై.
33.	6.	కకాగ్రసృష్టి	కలాగ్రసృష్టి.
41.	20.	నవలంభించుట	నవలంబించుట.

రెడ్ల చరిత్ర సంగ్రహము

చరిత్ర

సం॥ 499

అను॥ 12810

781

51

గంజాంమండల రెడ్డిమహాజనసభ

రెడ్లచరిత్రసంగ్రహము

బెహరా రామన

గంజాం రెడ్డిమహాజన సభ

రెడ్లచరిత్రసంగ్రహము

ఇది

గంజాం మండల రెడ్డిమహాజన సంఘమువారి ప్రేరేపణ

బేహరా రామమూర్తి కవిచే

వ్రాయంబడి

శ్రీ బ్రహ్మపురస్థిత

ఎమ్॥ ఎస్॥ భోజరాజుగారి స్వకీయ

శ్రీ మత్సారావృతసింహా

ముద్రాక్షరశాలయందు ముద్రితము

1918.

ప్రథమకూర్పు 1000 ప్రతులు

పీఠిక.

ఓ మహాశయులారా!

ప్రపంచోత్పత్తియందు మానవులకు జాతిభేదము లేదు. మొదట దిగంబరులుగాను అనాగరికులుగానుండి కందమూలఫలంబు లాహారంబులుగా గైకొనుచుండిరి. వారుమిక్కిలి సత్యవంతులును దైవభక్తులునై యుండిరి. రానురాను కృషి చేయుట, వస్త్రాభరణములు ధరించుట, గృహనిర్మాణంబులు గావించుకొని నివసించుటయు నభ్యసించిరి. ఇటుల కాలక్రమమున మానవసృష్టి విజృంభించుటచే మానవులుసంఘములుగా నేర్పడి వేరువేరు స్థానంబులకేగి నివసింపసాగిరి. క్రమంబున ఆయాసంఘములవారికి ఐకమత్యములు తప్పి భిన్నులై మారిరి. ఆయా తెగలవారి బుద్ధిబలంబులచే దేశానుకూలములగు భాషయు వస్త్రాభరణములును, విద్యయు, భోజ్యములును యేర్పాటు చేసికొనిరి. ఒక్కొక్క కుటుంబములోనే సాత్వికగుణులు దేవతారాధనచేయుటయు, రాజసగుణులు సమరంబు సేయుటయు, తమోగుణులు వాణిజ్యము, కృషిచేయుటయు, విద్యావిహీనులు సేవకావృత్తిచేయుటయు కలిగియుండెను. మరికొంత కాలమునకు రానురాను గుణగణ్యతలచేతను బ్రాహ్మణులనియు, క్షత్రియు

లనియు, వైశ్యులనియు, శూద్రులనియు జాతిభేదంబులు పెట్టుకొనిరి. గుణమునను సరించి జాతి యేర్పడెను. పిమ్మట గుణముల వలననే జాతులుకూడా మారుచున్నటుల కానబడుచున్నది. జాతియనునది జన్మననుసరించి వచ్చుచున్నది. ఇవ్విధంబున కల్పింపబడుజాతులు మాయకు లోబడి అరిషడ్వర్గంబులుదగిలి దైన్యనిగ్రహులై సోదరభావమును విడచి నిష్ప్రయోజకులై తుదకు పుట్టలోని చెదలు పుట్టిగిట్టినరీతిని కాలుని జాలంబునం దగిలి భూమిపాలగుచున్నారు.

మన పూర్వులు ఆంధ్రదేశంబుననేబుట్టి ఆంధ్రదేశంబుననే పెరిగి చక్రవర్తులై చిలకసముద్రము పర్యంతము రాజ్యపరిపాలన మొనర్చినటులగ్రంథములవలన తెలియవచ్చుచున్నది. వారు వీరులును, శూరులును, ధర్మపరిపాలకులును, కీర్తివంతులును, దేవచింతాపరులును అయివుండిరి. వారివంశజులమైన మనము యీగంజాము మండలమందెట్టి అవస్థలయందున్నవారమో మనమెల్లరము యెరిగియున్నవారమేకదా! ఇందుకు కారణము విద్యను నిరాకరించుటయే. అమూల్యమైన విద్యాధనము నాశింపక కృషికులమై తుదకు రానురాను దరిద్రులమైయున్నారము. మనహిందూదేశమును పాలించుచున్న ఆంగ్లేయప్రభువులు ధర్మపరిపాలకులై లోకోపకారులై పక్షపాతరహితులయి యెల్లవిద్యలుకరతలామలకంబుగా దెలియునటుల వెల్లడిపరచి గ్రంథములు ముద్రణముచేయించుచు జాతిభేదములు నెంచక యెల్లరు

విద్యావంతులై ప్రకాశింపగలందులకు పాటుపడుచు మనదేశమందెల్లెడల విద్యాలయములు ప్రతిష్ఠించి యెల్లజాతులవారికి రాజకీయస్థానములలో నుద్యోగము లిప్పించుచుండుట మనము చూచుచున్నారము కదా! వీరిపరిపాలనలో మనదేశస్థులందరు విద్య, నాగరికతాదిభోగభాగ్యములను సంపాదించుచుండుటమనము జూచుచున్నారముగదా! మనము విద్యావిహీనులగుటచేతను మనపూర్వులయొక్క చరిత్రలను తెలుసుకొనలేకను అంధకారకూపంబునబడియున్నారము. కావున యిప్పుడయినను ప్రకాశములోబడి విద్యావంతులమగుటకు వలయు ప్రయత్నంబులు జేయవలయునని సంఘమువారిని ప్రార్థించుచున్నాడను.

మన జాతమునుగురించి మాటలాడు విషయమై ప్రస్తుతము ఛత్రపురనివాసులును, ఆంధ్రగీర్వాణోత్కలాంగ్లేయ భాషాప్రవీణులును, వైద్యవిద్యావిశారదులును, కవీశ్వరులును అగు మ॥రా॥రా॥ శ్రీ బెహరా రామమూర్తి పట్నాయకులు గారితో మనవిచేయగా వారు నాయెడలగల దయచేతను సంతసించి నాయెడనమక్కువను పూర్వగ్రంథసహాయమున నొక యుపన్యాసమిచ్చెదనని చెప్పి 500 సం॥రముల క్రిందటి మనరెడ్డివంశముయొక్క చరిత్రసంగ్రహపూర్వకముగా నుపన్యసించినందుకు మనరెడ్డిసంఘమువారందరము వారియెడల కృతజ్ఞులమై గురుభావముంచగలందులకు కోరుచున్నాడను. వారుచాలా పరిశ్రమతీసుకొని అనేక గ్రంథావలోకనముచేసి యీగ్రంధ

మును వారిసందుకు వారికనేక వందనములు చేయుచున్నాడను.

1918 వ సంవత్సరం మార్చి నెల తే 24, 25 దీలను లొద్దపుట్టి గ్రామంలో జరిగిన మహాసభకు [redacted] దయచేసిన

1 మ॥రా॥రా॥ శ్రీ రాయ్‌సాహేబు పరశురాం పాత్రులుగారు, బి.ఎ.,బి.ఎల్,

2 ,, కోకా-అప్పారావునాయుడుగారు, బి. ఏ, బి.ఎల్,

3 ,, పాకల-నారాయణరావునాయుడుగారు, బి.ఏ,బి.ఎల్

4 ,, ఇమ్మానేని-నటరాజారావునాయుడుగారు.

వీరలు మనయందు కరుణించి మన సభలకు దయచేసినందుకు గాను వారికనేక వందనములు చేయుచున్నాడను.

ఈమహాశయులు మనజాతముయొక్క మేలుకోరినవారై మనలకు జ్ఞానోపదేశము చేసినందుకుగాను వారికి కృతజ్ఞుడనై యున్నాను. తే 24 దినాటి సభారంభమందు శ్రీమన్నారాయణుడు మా సంఘమువారియెడ కటాక్షించి పుష్పవర్షము వర్షింప జేసినాడేమో అనునట్టుగా నాదినమున చిత్రవృష్టిగా వర్షించెను.

ఈమహాకార్యము నెరవేర్చుటకుగాను నాకు యేర్పడిన నామిత్రులయిన ఆసి-నీలాద్రి రెడ్డిగారు ఉద్యోగముపైని కర్నూలు జిల్లాకు వెళ్ళియున్నందున వారితండ్రిగారయిన తమ్మిరెడ్డిగారును అన్నగారగు జనార్దనరెడ్డిగారును జగ్గయ్యరెడ్డిగారును చాట్ల-జగన్నాయకులు రెడ్డిగారు, దల్లి-జగన్నాయకులు రెడ్డిగారు, పైల

అప్పలస్వామిరెడ్డిగారును పరమ సహాయులయి యీ మహాకార్యమును గట్టెక్కించినందుకు వారికనేకవందనములుచేయుచున్నాను.

ఈసభకు రాబడిన వేలకొలది బంధుబృందమునకు భోజనాదిక్రియలందు సహాయమొనరించిన తమ్మిరెడ్డిగారియొక్కయు వారి కుటుంబములోను గ్రామములోనున్న స్త్రీ పురుషాదులయొక్క సహాయమునకు వారందరికిని కృతార్థుడగుచున్నాను.

ఈ రెడ్డిమహాజనసభ సంవత్సరమున కొకతూరి యొక్కొకతావున జరుపుటకు యేర్పరచుకొని మనవారి విద్యాభివృద్ధిని గూర్చి సంభాషింప నిశ్చయింపబడెను. వచ్చెడిసభ ఇచ్ఛాపురమున జరుగును.

నేను బుద్ధియందుగాని విద్యయందుగాని, ధనమునందుగాని గొప్పవాడనుకాను. ఐనను నా తలంపుప్రకారము యీ మహాకార్యము జరిగినందుకు నాబుద్ధి కౌశలత్వమని చెప్పజాలను. శ్రీవెంకటేశ్వరస్వామివారి కటాక్షమువలనను నామిత్రులు ఆసి-తమ్మిరెడ్డిగారు, చాట్ల-జగన్నాయకులు రెడ్డిగారు, దల్లి-జగన్నాయకులు రెడ్డిగారు, పైల-అప్పలస్వామిరెడ్డిగారు వీరల సహాయముచేతనున్ను అనుకూలముగా జరిగెనని మనవి చేయుచున్నాను.

లొద్దపుట్టి 26—3—1918.	ఇట్లు బంధువిధేయుడు, సుంకర - నారాయణరెడ్డి.

గంజాం రెడ్డిమహాజన సంఘమువారికి!——

ప్రెసిడెంటు సుంకర-నారాయణరెడ్డిచేయు విజ్ఞాపనము.

సీసమాలిక॥ శ్రీకరంబైన యీసృష్టిలోపల బహు
విధముల జాతులు వెలయుచుండు
జగతిలో విద్యను జదువుహీనులునైన
గొప్పవారనుచును మెప్పొంది
విద్యావిహీనులై వెలసె నుత్తమ
జాతులు హీనులనరణినుంట
చూడగవిద్యయేసుండు ప్రధానంబు
దీనికి మనవారు హీనులైరి
గావున మనజాతి హీనంబు నొందెను
అనినాడు మిత్రుడౌ యాశివంశ
శీలాంద్రిరెడ్డికి నెమ్మితో జెప్పను
తగినయున్న నాతమ్ముడైన
శ్రీరామరెడ్డియు చెలిమిచంద్రారెడ్డి
లక్ష్మీనారాయణుల్ రయమ్ముతోడ
నిదిమంచిపనియని యింపుతో దిలకించి
వర్ణాభిమానంబు దీర్ణముగను
జూపి సుంకరవంశజుడను నారాయణ
నాముడౌ నాతోడననిరి యిట్లు

మనమందరముగూడి మనకులస్వాముల
కేగింపకార్యంబు జరుగుననుచు
ప్రబలయత్నంబులు విభవముతో జేయ
నాసి-తమ్మయరెడ్డి యనుజుడైన
జగ్గయరెడ్డియు సరవితో విచ్చేయ
దయముతో నిచ్ఛాపురంబునకును
జని దల్లివంశజ పదములకీర్తియా
వరజగన్నాథుని వాసిమీర
శ్రీచాట్లవంశాబ్ధి శీతకరుండు జ
గన్నాథరెడ్డితో గలసి పైల
అప్పలస్వామి నామోదమును బొంద
నందరుగలసియు డెంకమలర
బంధుసమావేశ భవనంబునిర్మింప
వాగ్దానమొసగిన బరగ నేను
ధైర్యంబునొందియు దరినున్న హరిపుర
వాసుడౌ వడ్డెనుదాసు రెడ్డి
ఘనునకు దెల్పంగ ఘనకార్యమిదియని
తాము సహాయంబు తప్పకుండ
జేయుదుమనిబల్క బాయక నామిత్ర
రత్నమౌ నీలాద్రిరాయుగూడి
ఆహ్వానపత్రిక లతిరయంబున నచ్చు
గావించి మనబంధుగణము కెల్ల

నామంత్రిణి మొనర్ప నాయెడ దయగల్గి
కడువేడ్క చినపాపసామి రెడ్డి
ధరణిని చాటలపరశురామా రెడ్డి
నగిరెడ్లపోలయ నామునకును
జగతిని పిన్నింటి జగ్గయ రెడ్డియు
పూతిరామయ రెడ్డి పుణ్యుడీసుగు
అప్పంస్వామియు ననఘుడా బడేవంశ
జలధి చంద్రుండల నీలరెడ్డి
కడుసుగుణాత్ముడు కలుషవిహీనుడు
ప్రహ్లాద సదృశుడు భవ్యయశుడు
వసుధ బాపనపురవాస్తవ్యు డలకాయి
పాపయ రెడ్డియు బరగువాని
రెడ్డిరామస్వామి రెడ్డియు మరి లోక
నాథరెడ్డి యుసంగసమరువాని
బంకెయ రెడ్డియు, బాలాజి రెడ్డియు
రత్నప్రధానియా రామసామి
సాధిసారథిరెడ్డి సరవితో పైల మా
ధయరెడ్డి పెదనిమాధయ్య రెడ్డి
వరకేతి కులజుడా వాసుదేవా రెడ్డి
జామి వెంకటస్వామి, జగ్గురెడ్డి
ఫుప్పాడతోగులు మొదలగువారికి
నాహ్వానపత్రికలందజేయ

పూతిగోపాలుడు సీతరాద్దాసును
మొదలగువారలు ముదముతోడ
ఆహ్వానపత్రికలతిరయంబున బంచ
నందరురాగ నానందమయ్యె
ఆసిజనార్ధను డలవాసుదేవుడు
పరమ సహాయులై పనులుజరుప
పూతిఅప్పంసామి పుడమిరామయరెడ్డి
వరబాలకృష్ణులు వచ్చియుండ
మిత్రమండలికెల్ల మేల్మియా నుత్సాహ
మాయెను సత్కార్యమాయెనింక
నాప్రయత్నంబును నలువురిలోపల
బడవేసితిని నేడు భవ్యమైతి
కరుణార్ద్రహృదయులై గరిమతోడ కులాభి
మానంబుచూపుడు మానితముగ

తే॥ గీ॥ ధనముధాన్యంబు లిల శాశ్వతంబుగావు
వస్త్రభూషణములును శాశ్వతముగావు
అరయ భూములుమేడలు స్థిరముగావు
దృశ్యమెల్లను నస్యంబు విశ్వమునను
వసుధలో కీర్తి యొక్కటె వాస్తవముగ
నెన్నిజన్మంబులందైన నెన్నుదన్ని
వచ్చుచుండునుగాన నవార్యముగను
గాన విద్యాభివృద్ధికై గడగిమీరు

జేయు సాహాయమున కీర్తి జెందగలరు
ధర్మపరతంత్రులార మీ ధర్మమిదియె
బహువిధంబుల నేనెంత ప్రస్తుతింతు
నింతవిరమింతు మిత్రులచెంత నిపుడు.

ఇట్లు
బంధుజనవిధేయుడు
సుంకర - నారాయణ రెడ్డి.

మకాంలొద్దపుట్టి
తే 24 మార్చి 18.

శ్రీ గంజాం రెడ్ల మహాజన సంఘము

యొక్క

ఉపన్యాసము.

శ్లో॥ హేవిశ్వవంద్యభజతాం పరిపాలకస్త్వం
దాసస్య తేస్య పురుషస్తు నచాశ్రయోస్తి
ఆధారమేవ హృదయేతవ సందధంసం
మాంపాహి దేవభగవాన్ శరణాగతంతే।

పద్యం॥ నీవువిశ్వవంద్యప్రోతు నిన్ను గొల్చువారి నీ
సేవ జేయువార లన్యజేర నొల్లరెప్పుడున్
భావమందు నీదె ప్రాపెనమ్మియుందునో మహా
దేవ నీవె నాకు శరణుదీను నన్నుగావవే॥

ఓ రెడ్డిమహాజనులారా,

అదృష్టానుసారముగ నెల్ల కార్యములు జరుగునని నమ్మి సోమరులై యేకార్యమును జేయక పశుప్రాయులై యుండు వారికి తెలివిగలుగునటుల లోకోపకార మొనర్చుటకు ఋషి పూర్వులనేక గ్రంథములు వ్రాసియున్నారు.

గ్రంథబాహుళ్యభీతిచే నాటినిచట వివరణముగా వ్రాయ లేదు. ఇందుకు దైవపౌరుషవిచారము కొంత తెలియవలసినదిగా నుండుటచేత అందునుగురించి సంగ్రహముగా జెప్పుచున్నాను. మన శాస్త్రములయందు కొన్నిచోట్ల అదృష్టము ముఖ్యమనియు మరికొన్నిచోట్ల పౌరుషమే ముఖ్యమనియు చెప్పుచున్నారు. దీనికి కారణములనేకములుగలవు. వానినెల్ల చెప్పుటకిప్పు డనావశ్యకము. గనుక కొంచెముగా సూచించి చెప్పెదను.

1 శ్లో॥ భాగ్యవంతం ప్రసూయేథా, మాశూరంమాచపండితం।
శూరాశ్చకృతవిద్యాశ్చ, మమపుత్రా వనంగతా॥

2 శ్లో॥ దైవమేవ పరంమన్యే, పౌరుషంతు నిరర్థకం॥

ఈ రెండు ప్రమాణములనేక విషయములందు ముఖ్యముగా జెప్పుచున్నారు. ఇందుల ప్రథమప్రమాణము కుంతీదేవిచే చెప్పబడెను, ధర్మాత్ములయిన తన పుత్రులు సత్యమునకు కట్టుబడి యరణ్యవాస మనుభవించిన దుఃఖమును సహింపజాలని యా కుంతి శూరులై పండితులైయున్న తనపుత్రులు వనవాసముచేయవలసివచ్చెను. ఇపుడు శౌర్యపాండిత్యంబు లనుపయుక్తంబులయ్యెను. అదృష్టంబు ముఖ్యముగావున నోయమ్మా, నీవు భాగ్యవంతుడయిన పుత్రునిబడయుమని కోడలి నాశీర్వదించుట కేమాశ్చర్యము.

పాండవులు జూదమాడకున్నను, ఆడినపిమ్మట సత్యమునకు లోనుగాకున్నను దైవముయొక్క యోగ్యత తెలిసియుం

దును. లేక అరణ్యవాససమయమున సర్వశక్తుడైన శ్రీకృష్ణుని నుత్తమక్షత్రియ రాజ్ఞియైన ద్రౌపదియు చెప్పినమాటల నయిన ధర్మరాజు వినియుండెనేని దైవశక్తి వ్యక్తమైయుండును.

రెండవది, "దైవమేవ పరంమన్యే" అనువచనము శ్రీరాముడడవికి జనుతరి దుఃఖముచే చెప్పినదగుటను యది సిద్ధాంతరూపమగునా! ఆసమయముననే "శ్లో॥ దైవపౌరుషయోరస్యవ్యక్తావ్యక్తిర్భవిష్యతి." అనిపలుకుచు నీవు యోపను లుంజేయకుము. నేను రాజ్యభారంబు వహించెదనని చెప్పు లక్ష్మణునివచనములు రాముడు వినియుండెనేని "దైవమేవపరంమన్యే" అను వచనప్రాబల్యము వ్యక్తమై యుండును. యుధిష్ఠిరాదులకు వనవాసము పూర్వకర్మమువలననో ఐహికకర్మము వలననో ప్రాప్తమైయుండవచ్చును. అయినను వారత్తరి ప్రయత్నించి యుండిరేని వనవాసము తప్పిపోయియుండును. వారట్లు తప్పించుకొనుటకు ప్రయత్నములుచేసిన సత్యవాక్యపితృవాక్య పరిపాలనలు జరుగనేరవుకదా! గనుకనే వారు వానికిలోనై వనవాసకష్టము లనుభవించిరి. అట్లనుభవించిన యసాధారణ సుకృతంబు నపారయశంబు నొందుటచే వారి దుఃఖంబుదుఃఖంబునుగాదు ఆకష్టంబులుకష్టంబులునుగావు. ఐనను

శ్లో॥ అవశ్యం భావిభావానాం, ప్రతీకారో భవేద్యది
తథాదుఃఖైర్నవిష్యేరన్, నలరామయుధిష్ఠిరా॥

అనగా దైవనియమంబున నవశ్యంబుగా ప్రాప్తింపవలసిన విషయ

ములకు ప్రతీకారముండిన నల, రామ, యుధిష్ఠిరులు దమకు ప్రాప్తములయిన దుఃఖమును ప్రతీకారము గావించుకొనియే సుఖంబు బొందియుందురు. వారలందుకు ప్రయత్నింపకుండుటచే ప్రతిక్రియలేదని తెలియవలయును. అనుట మొదలగు వచనములు బొంకులా? అనగా నట్లుగాదు యిట్టివచనములన్నియు నర్థవాదములుగాని వేరుకాదు, అతిశయోక్తులు, శాస్త్రంబులనేగాక వాడుకమాటలయందునుగూడగలవు. "అడుగునకు లక్షవరాలిచ్చినను రాను" అనుట మొదలగునవిగలవు. స్థిరచిత్తుడయిన పురుషుండు నేడొక కార్యమారంభించి యెల్లి నాకార్యంబును ముగించి తత్ఫలంబును బొందురీతి, యీ జన్మంబున స్థిరచిత్తుడై యొకపనిప్రారంభించి యది సమగ్రంబు కాకుండిన ముందటిజన్మంబుననైన నక్కార్యంబు ముగించి తత్ఫలంబు బొందవచ్చునుగాన ఆలస్యంబు విడచి యుద్యోగవంతులై మన వలయును. అను ముఖ్యమయిన యభిప్రాయంబుస్థిరీకరించుకొరకు అనేకమైన కథోక్తులు చెప్పవలసివచ్చెను. ఇత్తీరుననే పౌరుషస్వరూపంబు వివరించినపుడు నర్థవాదములువక్కాణించి యున్నారు. ఇట్లు స్థిరమైన చిత్తంబున యెల్లకార్యములం జేయవలయుననుటకు

శ్లో॥ యంయంవాపి స్మరన్ భావం, త్యజత్యంతే కళేబరం
తంతమేవైతి కౌంతేయ, సదా తద్భావభావితః॥

అనగా పురుషుండు తన మరణసమయంబున యెవ్విధమైన యభిప్రాయము మనమున దృఢముగ నిడుకొని మృతిజెందునో

తుదకు నవ్వాసనాబలంబుననే రాగలజన్మమున నవ్విధమయిన యభిప్రాయమునుపొందును. అనిసాక్షాత్ భగవంతుని వచనమ్మై యున్నది.

దైవవాదులు భగవద్గీతయందు:—

శ్లో॥ సదృశంచేష్టతేస్వస్యాః, ప్రకృతేర్జ్ఞానవానపి
ప్రకృతిం యాంతిభూతాని, నిగ్రహః కింకరిష్యతి॥

అనగా యెట్టిజ్ఞానవంతుడైనను వాడు వెనుక జేసియుండెడు కర్మముయొక్క వాసన ననుసరించి నడువవలయును. ప్రాణులెల్ల వారివారి ప్రకృతి ననుసరించెదరు. కావున నిరోధము పనికిరాదను నర్థముగల శ్లోకము నొక ప్రమాణముగాగొని వాదించెదరు. ఆశ్లోకము ప్రమాణమైనదియైనను శ్రీకృష్ణుడు "నియతం కురుకర్మత్వం" అను మొదలగు వచనములచేత కర్మముల జేయవలయునని విధించి, యిట్లువిధించిన విషయములను విడచి నడచువారు నరకముల బొందెదరని పలికి, "సదృశం చేష్టతే" అని సెలవుయిచ్చినారు. అయ్యది భగవదాజ్ఞ మీఱి దుష్కర్మముల నాచరించి పాపభాగులగుటకు నిరోధింపతగదా? అనెడుప్రశ్నకు సమాధానరూపంబుగాని వేరులేదు. ఒక్కవిషయమును పూర్వాపర సందర్భముల నొక్కటిగొని నిర్ధరించవలయునుగదా! ఈ యర్థముగల శ్లోకమునకు ముందరజీవునకు ప్రతివిషయమునందును రాగద్వేషములు నియతములనియు, యీ జీవుడు శాస్త్ర, జ్ఞాన, గురు, శుశ్రూషాదులచే వివేకమునొంది, రాగద్వేషాదుల కధీనముగాకయుండవలెను. ఇట్టివానికి ప్రకృతి

యేమియు చేయజాలదు. రాగద్వేషములువీనికి శత్రువులు, అను నర్థముగల శ్లోకము నానతిచ్చి పౌరుషసిద్ధాంతమునుచేసినారు దైవవాదులు ప్రాక్తనకర్మములు జేసెదము. కావున నాత్మకు ముఖ్యకర్తృత్వములేదు. అనియొక్క ప్రబలమైన యుక్తిచెప్పి కొన్నిప్రమాణములు జూపెదరు. ఆమేరకు సిద్ధించిన పురుషునకు కర్తృత్వమే లేనియెడల విధి నిషేధరూపంబులైన శాస్త్రములెల్ల వ్యర్థంబులగునుగదా! మరియొక జన్మమున పాపకర్మమొనరించువాడు తద్వాసనాబలంబున ముందటి జన్మంబులందెల్ల పాపకర్మముల నొనర్చుచు తుదకు నరకదుఃఖముల పొందవలసివచ్చును ఇట్లయిన పాపములకు ప్రాయశ్చిత్తములు వ్యర్థములగును. స్వర్గనరకాదిస్థితులు నిర్గతికంబులగును మరియును నొక జన్మకర్మమునకు పూర్వజన్మకర్మమే ప్రేరకమై యుండెనేని యీకర్మమునకు తత్పూర్వజన్మకర్మమును దానికిదాని వెనుకటి కర్మమును ప్రేరకము గావలసివచ్చును. ఈ తీరుననే యోచించుచువచ్చిన ప్రథమసృష్టియందు ప్రాణులకు పూర్వకర్మము గలదని యేతీరుననైన సిద్ధాంతింపనగునా? లేదుగదా! అట్లయిన ప్రాణులందు కొందరు పుణ్యాత్ములు, గొందరుపాపులు నగుటకు కారణమేమి? కర్మములుజీవములుంబోలి యసంఖ్యాతములై యనాదిభూతంబులై యుండుటచే ప్రథమసృష్టియందాయా జీవముల కాయాకర్మములు ప్రాప్తములగును. అనిచెప్పెదరేమో! అప్పుడొకనికి పుణ్యకర్మమును మఱియొకనికి పాపకర్మమును వేరవానికి మిశ్రమకర్మమును గలుగుటకు కారణమేమనుప్రశ్నపుట్టును.

సర్వభూతసముడై, సకల జగన్నియామకుడైన భగవంతుడు స్వేచ్ఛచేత కొందఱికి పుణ్యకర్మమును, కొందరికి పాపకర్మమునుఒసంగుటెట్లగును. ఆరీతియొసంగెనేనిపక్షపాతియగును గదా! సత్యజ్ఞానానంద స్వరూపుడైన వానియందుమలేని దోషంబు ఆరోపించుటెట్లు? కావున అట్లుచెప్పుటసరికాదు. మరియు "బుద్ధిఃకర్మానుసారిణి" యను వచనమొక్కటి వాడుకయందు కలదు. దైవవాదులు దీనినొక ప్రమాణముగాచెప్పెదరు. ఇది యేగ్రంథమునందెవ్వరిచే చెప్పబడెనో ప్రకరణజ్ఞానము లేక యర్థకల్పనచేయుట యుక్తముకాదు. అయినను యిత్తీరున చెప్పవచ్చును ఎట్లనగా బుద్ధి అనుశబ్దము, "బుధ అవగమనే" అను ధాతువుచే పుట్టినది. దీనియర్థము తెలివియగును. ఈ తెలివి మనుష్యునకు తానుచేసిన వ్యవసాయమువల్ల కలుగునది కాని వేరులేదు. వాడు పుట్టినపుడే బుద్ధియును తోడబుట్టియుండెనేని మూడుసంవత్సరముల బాలుడును సర్వజ్ఞుడుగా నుండవచ్చునుగదా! ఇట్లయిన బాల్యాద్యవస్థా వ్యవహారంబులు వ్యర్థంబులగును గావున "బుద్ధిఃకర్మానుసారిణి" అనగా పురుషుడెవ్విధమైన కర్మమునుజేయుచున్నాడో యాకర్మమున కనుగుణముగ బుద్ధియుండును. అనగా వానివ్యవసాయమునకు దగినట్లు విషయజ్ఞానము జనించును. అనుతాత్పర్యము యుక్తమైనదిగాని పూర్వకర్మము ప్రేరకమనిచెప్పుట యుక్తముకాదు. ఈ కారణములచేత పౌరుషమే ప్రధానమైనదనుటకు అనేక ప్రమాణములుగలవు. గ్రంథవిస్తరభీతిచే వివరింపలేదు. ఈపౌరుషపారమ్య

విధినివిని, దైవపారమ్యబుద్ధిని విడచి యలసుడై యుండి తన సుస్థితిని చెరచుకొనిన రావణుని రీతిని "ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః" అను శ్లోకార్థము నవలంభించి ఫలంబుగన్న శ్రీరామమూర్తిని మనమనంబున నాలోచించుకొని యెల్లవారును పురుషాకారము నంగీకరించుట సుశ్రేయము. కావున సోమిత్రులారా, పురుష ప్రయత్నములచేతను కానటువంటి కార్యముండదు. దేవుడేగలడు. వాడే సమస్తమును మనకు చేసి పెట్టగలడను వ్యర్థప్రియత్నములనువిడచి మనము విడువక చేయు ప్రయత్నములవలన కార్యసిద్ధిని పొందగలము గావున యిపుడు మీ రెడ్డిమహాజనసంఘమువారి ప్రయత్నములు నిర్విఘ్నముగా కొనసాగుటకై మీ సంఘము వారందరు భిన్నాభిప్రాయములను విడచి పట్టుదలబూని, ఏకపథగాములై వర్తించి కృతార్థులగుదురుగాత!

ఇట్లు బుధవిధేయుడు,

బెహరా. రామమూర్తి.



రెడ్లయొక్క
చరిత్ర సంగ్రహము.

శ్లో॥ శ్రీపద్మనాభ పురుషోత్తమ వాసుదేవ
వైకుంఠమాధవ జనార్దన చక్రపాణె
శ్రీవత్సచిహ్న శరణాగత పారిజాత
శేషాద్రిశేఖరవిభో తవసు ప్రభాతం॥

తే.గీ. శ్రీకరుండును బుధజనసేవితుండు
పాపరిపు షట్క భవపుంజపారగుండు
యిలను తిరుపతి శ్రీ వెంకటేశ్వరుండు
కరుణతో మమ్ము రక్షించిగాచుగాత!

ఆ.వె. పుణ్యభూమియనుచు పొగడికనొంది ప
విత్రభాగ్యకలన వెలసియున్న
ఆర్యకులులకెల్ల నాలయమైనట్టి
తెలుగుదేశమిదియె తెలియవినుడి.

ప్రియమిత్రులారా

ఈ తెలుగుదేశమునందు వాడుకగాయున్న అమరకోశమందు,- 'విప్ర క్షత్రియ విట్ శూద్రా, శ్చాతుర్వర్ణ్యమితిస్మృతం" అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రు లనువర్ణంబులునాలుగయ్యెను. ఇందుకు స్మృతిసారమందు "బ్రాహ్మణక్షత్రవిట్ శూద్రా, శ్చతుర్వర్ణా ద్విజోత్తమాః" అని చెప్పంబడి యున్నది. ఇందువలన మీరు త్తమజాతివారైనట్టు వేరుగా చెప్పనక్కర లేదు. మరియు మన తెలుగుదేశమువారికి ప్రధానమగునవి యాంధ్రగ్రంథములు. ఆంధ్రపంచకమును.

1 ఆంధ్రనామసంగ్రహము 3 ఆంధ్రభాషాభూషణము

2 ఆంధ్రనామశేషము 4 ఆంధ్రరత్నాకరము

5 ఆంధ్రభాషార్ణవము.

అను నీయయిదు గ్రంథములలో కడపటిదియగు నాంధ్రభాషార్ణవంబను నైఘంటికమునందు బ్రహ్మవర్గమున మొదటి సీసపద్యముయొక్క రెండవపాదమును చూడుడు.

“నెగడు చతుర్వర్ణ బాపన రాచ కో
మటి రెడ్డినాగనుమనుచునుండు”

అనగా మొదటినాలుగుజాతులు.

1 బాపనకులము 3 కోమటికులము

2 రాచకులము 4 రెడ్డికులము

అని యీప్రకారముగా చెప్పబడియున్నది. గావున శూద్ర

కులము అనగా రెడ్డికులము అని బోధించుచున్నందున నిది అనులోమవిలోమజాతులలోనిది కాక యుత్తమజాతియైయున్నది మరియు నీయాంధ్రభాషార్ణవంబుననే శూద్రవర్గమునందు గల మొదటి సీసపద్యమును చూడుడు.

“శూద్రనామంబులు శోభిలు నాంధ
కొలమువారనియు కాపులనిబల్క
తద్విశేషమ్ములై తనరు గమ్మయని వెల్మయని
రెడ్డియనగను నటంచు”

అనియీప్రకారము వ్రాయంబడియున్నది. అనగానలవకలమని పేర్కొనంబడు శూద్రకులమునకు “కాపులు” అనుపదము కలదు. “కాపులు” అనుమాటకర్థము వాస్తవ్యులు ప్రజలని చెప్పనగును. ఈదేశపు కాపులు అనగా యీ దేశపు ప్రజలని యర్థము.

శూద్రకులమనంబడు కాపులు మూడు విధములుగా జెప్పబడిరి. అది యెట్లనగా:—

1 కమ్మవారు 2 వెలమవారు

3 రెడ్డివారు.

అని యీనిఘంటు ప్రమాణమైయున్నది. ఈ మూడుకులములును మొదటనొక్కటియైయుండవచ్చును. కాలక్రమమున శాఖాభేదములుపొంది వ్యాప్తియైనట్లుగా గానుపించుచున్నది. ఇట్టిశాఖాభేదములు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యజాతులయందుకూడ గాన్పించుచున్నవి. ఇవి జాతిభేదములని చెప్పుటకు వీలుగానున్నట్టు

కానబడను. కమ్మలు, రెడ్లు, వెలమలు అను మూడు జాతులవారు విశాఖపట్టణము, గోదావరి, కృష్ణామండలములందు మెండుగానున్నారు. వీరిలో జమీందారులు, గొప్ప సంసారులు అనేకులున్నారు. వారందరు సంపదలచేతను విద్యావిశేషములచేతను నిరంతర సర్వైశ్వర్య ప్రదులయి తులదూగుచున్నవారు. ఐశ్వర్యమునకు ప్రధానకరమైనది పవిత్రము, పవిత్రము నిచ్చునది జ్ఞానము. జ్ఞానోదయమునకు కారణము విద్య, విద్యావంతులయి దనరారుచున్నవారందరు నాగరికత్వమును బొందియున్నారు. ఈవంశము విశాఖపట్టణము, గోదావరి మొదలగు దక్షిణభాగములయందే విస్తారముగా కనబడుచున్నారు. గాని మన గంజాము మండలమందెక్కడను వ్రేలుచూప వీలు లేకయున్నదికదా! ఇందునుగూర్చి మన సభాసదులందరును యుక్తమైన ఆలోచనగావించి మన గంజాముమండలమందున్న రెడ్డిసంఘమువారు నాగరికులగుటకు దగిన యుద్యమము లొనర్చుట సర్వోత్తమము గనుక నిక్కార్యనిర్వహణమునకు తగిన ప్రయత్నము జేయుటయే మొదటి సారాంశమైయున్నది. అది యెద్దియనగ—

సంఘసమీకరణము.

అనగా రెడ్డికులమువారందరు నేకీభవించి సభలు గావించవలయుననుట యిందుకు ప్రధాన కారణము. సంఘమువారు సదుద్దేశములతో తమయొక్క బుద్ధియు, చాకచక్యమును, బలమును

నుపయోగపరచుచు తమ శక్త్యానుసారముగా ధనసహాయము కూడ చేసినయెడల నీబని తుదముట్టసాగుట కెంతమాత్రము నభ్యంతరముండదు. మానవులు ధనవంతులును, బలవంతులును కీర్తివంతులును అగుటకు ముఖ్యమగుసాధనము విద్యయే. విద్యావంతులు ఆచారవంతులై కులధర్మముల దెలిసికొని పవిత్ర చరిత్రములుగలవారగుదురు.

ఇందుకు దృష్టాంతములు.

పరాశరస్మృతిలో

"శ్లో॥ చతుర్ణామపివర్ణానా, మచారోధర్మపాలక
ఆచారభ్రష్టదేహానాం, భవేద్ధర్మపరాఙ్ముఖః"

అనగా బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు వర్ణములకు నాచారమనునది ధర్మమును కాపాడుచున్నది. ఆచారభ్రష్టులజూచి ధర్మముమరలిపోవుచున్నదని తాత్పర్యము.

శ్రీభగవచ్ఛాస్త్రే శ్రీగురువాచ.

"శ్లో॥ అవిప్లవాయ ధర్మాణాం, పాలనాయకులస్యచ
సంగ్రహాయచలోకానాం, మర్యాదాస్థాపనాయచ
ప్రియాయ మమవిష్ణోశ్చ, దేవదేవస్య శార్ఙ్గిణః
మనీషిస్తైదిరాచారం, మనసాపినలంఘయేత్."

అనగా ధర్మములు చెడకుండుటకును, కులములను పరిపాలించుకొరకును, లోకసంగ్రహార్థముకొరకును, మర్యాదాస్థాపనము కొరకును, నా యొక్కయు, శ్రీభగవంతునియొక్కయు ప్రియ

మ కొరకును బుద్ధిమంతులు వేదోక్తానుష్ఠానమును మనస్సుచేత నైనను మీరి నడువకూడదు.

భరతానుశాసనికపర్వమునందు:—

"శ్లో॥ ఆచారాల్లభతేచాయు, రాచారాల్లభతే శ్రియం
ఆచారాత్కీర్తి మాప్నోతి, పురుషః ప్రేత్యచేహచ
దురాచారోహిపురుషో, నేహాయుర్విందతే మహత్
త్రాసయంతిచభూతాని, తథాపరిభవంతిచ
తస్మాత్కుర్యాదిహాచారం, యదిచ్ఛేద్భూతిమాత్మనః
అపిపాపశరీరస్య, ఆచారో హంత్యలక్షణం
ఆచారలక్షణోధర్మః, స్సంతశ్చాచార లక్షణా
సాధూనాంచయథావృత్త, మే తదాచార లక్షణం॥"

అనగా పురుషుడు ఆచారముచే నాయువును సంపాదించ గలడు, ఐశ్వర్యమును పొందగలడు, దేహవియోగానంతరము కీర్తినిపొందగలడు. ఆచారభ్రష్టుడు దీర్ఘాయువును పొంద నేరడు. వానిని పిశాచములు భయమును అవమానపరచును. కావున తనకు ఐశ్వర్యముకోరువాడు యీభూమియం దాచారము నవలంభింపవలయును. పాపదేహము గలవానికిని ఆచారమవలక్షణములను పోగొట్టుచున్నది. ధర్మమునకు నాచారమే లక్షణముగనున్నది. సత్పురుషులు ఆచారమే లక్షణముగ గలిగియున్నారు. సాధువులు యేలాగున నడుచుచున్నారో ఆచార లక్షణము లాలాగునేయున్నవి.

మరియు, వాశిష్ఠసంహితయందు.

శ్లో॥ తస్మాత్సర్వప్రయత్నేనా, సత్కృత్యం సర్వదాచరేత్
ఆజ్ఞాతిక్రమణాద్విష్ణో, ర్విముక్తోపి నిబధ్యతే॥"

అనగా సర్వప్రయత్నములచేతను సర్వకాలములందుసత్కృత్యములనే ఆచరింపవలెను. భగవదాజ్ఞ మీరి నడచునేని ముక్తుడుగాక బద్ధుడగును.

మరియు, శ్రీరంగరాజస్తవమునందు—

"శ్లో॥ హార్దంతమస్సదసతీచ వివేక్తుమీశో
మానం ప్రదీపమివ కారుణికో దదాతి
తేనావలోక్యకృతినః పరిభుంజతేత
తత్రైవకేపి చపలాశ్శలభీభవంతి."

అనగా పరమదయాళుడయిన భగవంతుడు చేతనులయిన వారి అజ్ఞానాంధకారమును దొలిసికొని వీరికిసదసద్వివేకముకలుగ జేయుటకై ప్రదీపమువలె శాస్త్రము నుపకరించెను. బుద్ధిమంతులు ఆశాస్త్రదీపముచే సర్వేశ్వరుని స్వరూపమగు రూపగుణ విభూతి చేష్టితములంతయు దెలిసికొని ఉజ్జీవించు చున్నారు. దీపమునార్పెడు పురుగులు దీపమునార్పి తాము నశించునట్లు విద్యావిహీనులు శాస్త్రార్థములను తెలుసుకొనజాలక భగవన్నిగ్రహపాత్రులై తాము నశించుచున్నారు.

ఈకారణములచేత మనజాతము కేవలము విద్యావిహీనత్వమునుబొంది పరమ మూర్ఖత్వమును పొందియున్నది.

ఓ రెడ్డివంశసంభూతులగు సోదరులారా,

ఈ గంజాం మండలమందున్న మన రెడ్డిజాతము యీ జిల్లాయందలివారు కారు. మనజాతమునకు పూర్వజన్మభూమి గోదావరిమండలమైనట్టు నిశ్చయముగ తెలియ బడుచున్నది. ఇందుల పూర్వవృత్తాంతమును ముందుముందు విశదముగ జెప్పుచున్నాను గనుక సావకాశముగా వినుండు. ఇప్పు డీదేశములో కమ్మలని చెప్పబడువారి జాతిలో స్త్రీపురుషాదు లెట్టి నాగరికులై యున్నారో మీరు చూచుచున్నారు గదా! వస్త్రములు, అలంకారములు, ఆచారము, భాష యిత్యాదు లెంత మృదుకరము గాను నాగరికతగాను వాడుక చేయుచున్నారో చూడుడు. ఇప్పుడు వీరికిగల నాగరికత మీకుపూర్వమునందే యుండెను. ఇటీవల మీజాతము పాటకపుజాతములలో నొక జాతమువలె పరిణమించినది. ఇందులకారణము గన్గొంటిరా? మీరు ఉత్తమ జాతివారయినను విద్యావిహీనత్వముచేతను, కేవల నీచజాతులయిన చాకలి, మంగలిజాతులవలె మీజాతమందు పురుషులు సారాషాపులు, కల్లుదుకాణములకు పోయి మితిలేక త్రాగి మైకముతప్పి రోడ్లపయిని పొర్లాడుతూ పడియుండెడి వారనేకులను చూచుచున్నారముగదా! పురుషులయొక్క స్థితియిట్లున్నది ఇకను స్త్రీలయొక్క స్థితినిగురించి కూడ గొంచెము చెప్పెదను. స్త్రీలుధరియించు వస్త్రములును, అలంకారములును ఆచరించు అనాచారములనుగురించి వ్రాయతరముగాదు. పంటకాపుల యొక్క ఇండ్లలోని స్త్రీలు యేదోనొకసమయమునందు పొలము

నకుగాని, గుడ్డె అనుగరువునకుగాని కళ్ళమునకుగాని వెళ్లి తమ స్వంతపనులు చూచుకొనుట మాత్రము ఆచారమైయున్నది. గోదావరికృష్ణామండలములలోని మీ రెడ్డిజాతమునందు స్త్రీలు రాజుల యిండ్లలోని స్త్రీలవలె రాణివాసము చేయుచున్నారు గాని మన గంజాం మండలములోనున్న మీజాతి స్త్రీలవలె సంతమూటలు మోయుటయు, ఉప్పుగంపలు మోయుటయు, రోడ్లపని చేయుటకు కూలికిబోయి కంకర మెట్లింగు తట్టలు మోయుట మొదలగు యిట్టినీచపు పనులేమియు చేయలేదు. మనము యీగంజాంజిల్లాలోనుండు ఒడియా, అలియా, గౌడా, కెవుటా మొదలగు ఓఢ్రదేశపు శూద్రజాతులను చూచుచున్నాముగదా! వాండ్లు మీ స్త్రీలవలె కూలిపనులకుబోయి గంపలు, తట్టలు మోయువాడుక యెంతమాత్రములేదు. ఓఢ్ర జాతులలో బావురియా, సామంటియా, హాడ్డి అను జాతులున్నవి. వీండ్లు మన తెనుగుదేశమందుండు మాలవాది జాతులతో సమానమయినవాండ్లయియున్నారు. ఈజాతులకు మాత్రము యీగంజాంజిల్లా ఓఢ్రతాలూకాలలో గంపలు, తట్టలు మోయుట, కూలికిబోవుట ఆచారమైయున్నది. ఇట్టి నీచజాతులు జేయు పనులేమి వాండ్లుచేయుచుండుటచేత యీజిల్లాయందు మీజాతమునకు కేవలము అనాదరణముకలిగి పాటకపుజాతులతోపాటు హీనదశ సంభవించినది. ఇంకను చూడుడు. మీ జాతము యీగంజాం మండలమునకువచ్చేవరకు రాణివాసమున్నదేమి నాగరికతయందేమి క్షత్రియజాతితో సమానమై

ప్రతిష్ఠను పొందియుండిరి. ఇటీవల రానురాను నాగరికత్వ హీనులయిన యీప్రదేశపు ఓఢ్రజాతులతో కలసి కేవలము ఓఢ్రసమావేశమువలన "రెడ్డిక" అను వాడబడినది. ఉత్తమ మయిన యీ రెడ్డిజాతమునకు అంతమున "క" అనువర్ణము సంభవించుటకు కారణము ఓఢ్రదేశ నివాసమేగాని మరి యొకటిగాదు "క" అను అక్షరము ప్రత్యయరూపముగావాడు చున్నారు. ఓఢ్రులు తెనుగుభాషమాటలు వాడుకచేయునపుడు "ని" "ను" అను ద్వితీయావిభక్తి ప్రత్యయములకుమారుగా "కి" "కు" అను షష్టీవిభక్తి ప్రత్యయములను వాడుక చేయుచు న్నారు. దృష్టాంతరములు:— "నన్నుబిలిచెను" అను మాటకు బదులుగా "నాకుపిలిచెను" అనియు "నిన్నుచూచెను" అను మాటకుబదులుగ "నీకుచూచెను' అనియు వాడుకొనుచున్నారు. అట్లు వాడుట నింద్యమనియు అసంభావ్యమనియు విద్యావిహీ నులయిన మీజాతమువారికి యిదివరకు తెలియరానందుకు చాలా విచారించవలసిన హాంశమైయున్నది. ఇదిగాక మీరు యీదేశస్థులు కారనియు గోదావరిమండలమునుండి రాబడిన వారనియు యిదివరకు చెప్పియున్నాము. అందుల వివరమును గొంత తెలియపరచుచున్నాను.

రెడ్డిరాజుల చరిత్రము.

ఇది కవీశ్వరులవలన వ్రాయబడిన గ్రంథములవలన తెలియబడుచున్నది. ఎట్లనిన,—

"శంభుదాసుడు" అను "ఎర్రాప్రగ్గడ"

ఇతడు భారతకవి. కొండవీడు దేశమునకు ప్రభువయిన అనవేమారెడ్డిగారికి అంకితమొసంగిన హరివంశము గ్రంథ మున "అద్దంకి" అనవేమారెడ్డిగారికి రాజధానియైనట్లు వ్రాయ బడియున్నది. అనవేమారెడ్డిగారు 1340వ సంవత్సరము మొదలు 1360వ సంవత్సరమువరకు రాజ్యముచేసినపుడు యీ ఎర్రా ప్రగ్గడ యీతని సంస్థాన కవియైయుండెను. రావుబహద్దూరు కందుకూరి-వీరేశలింగంపంతులుగారు వ్రాసిన ఆంధ్రకవులచరిత్ర (తెలుగు 10 వాల్యూము) అను గ్రంథములో 63-67 పుటలు చూడుడు.

"శ్రీనాథకవి."

ఈతడు రాజమహేంద్రవరమును పాలించుచుండిన రెడ్లయాస్థాన కవీశ్వరుడనియు, రాజమహేంద్రవరము రాజ ధానిగా నొనర్చుకొని నాంధ్రదేశమునుపరిపాలించు రెడ్డివారికో లేక వారి ప్రధానులకో తానొనర్చినగ్రంథములు "నైషధము"

"కాశీఖండము" అను గ్రంథములు కృతులుగా యిచ్చియుండె ననియు, శ్రీనాథుని కాలములో రాజమహేంద్రవరము రాజధానిగా నాంధ్రదేశము నేలుచుండిన రెడ్లు పంటకులము వారనియు కొండవీటి రెడ్లతో బంధుత్వము కలిగినందున వీరికి రాజ్యమువచ్చెననియు, భీమపురాణమున వ్రాయంబడిన వచనమున "కీర్తి విహారఘంటాపథంబైన పంటమహాన్వయంబున పాకనాటి దేశంబున భద్రపీఠంబున నధివసించిన............ ప్రోలయాన్న, వేమాన్నపోతాల్ల వేమకుమారగిరీశ్వరాదుల... ......సంబంధ బాంధవ్యంబున వసుంధరాభార ధౌరంధర్యంబునంది.........అల్లాడ-భూవల్లభుండు రాజమహేంద్రంబు రాజధానిగా సింహాద్రిపర్యంతంబు ....పరిపాలింప తదనంతరంబ." ఈలాగున ఆంధ్రకవులచరిత్రయొక్క ప్రథమ భాగమునందు 124, 125 పుటలయందు వ్రాయబడియున్నది. అనవేమారెడ్డి హూణశకము 1340 వ సం॥రము మొదలుకొని 1369 సం॥రం వరకు రాజ్యముచేసినట్లు యిదివరకే యఱ్ఱాప్రగ్గడ కవిచరిత్రములో చెప్పియున్నాము.

తదనంతర మాతని యనుజుడైన, యల్లయవేమారెడ్డి 1370 సం॥రం మొదలుకొని 1381 సం॥ వరకును, అనవేమారెడ్డి కుమారుడయిన అనపోతరెడ్డి సేనాధిపతిగానుండి తండ్రిజీవిత కాలములోనే వెంకటగిరిరాజయిన మాడనాయనితో జేసిన యద్ధములో చంపబడినందున అతని పుత్రుడయిన కుమారగిరి

వేమారెడ్డి 1382 సం॥ మొదలు 1395 సం॥ వరకును రాజ్యము జేసిరి. కుమారగిరిరెడ్డి అనపోతరెడ్డిపుత్రుడైనట్లు రాజమహేంద్రవరములోయున్న మార్కండేయ స్వామివారి ఆలయములోని శిలాశాసనమువలన తెలియవచ్చుచున్నది. అనపోతరెడ్డిపుత్రియు కుమారగిరిరెడ్డి తోబుట్టువునైన వేమాంబను పెండ్లియాడి, యీ అల్లాడభూపతి రాజమహేంద్రరాజ్యమును పొందెను. కాబట్టి కుమారగిరిరెడ్డి రాజ్యమునకువచ్చినతరువాత ననగా 1382 సం॥ నకు పిమ్మటనే అల్లాడభూపతికి రాజ్యము వచ్చియుండవలెను. శాలివాహనశకము 1337 సం॥రమునందనగా హూణశకము 1415 సం॥రమునందు అల్లాడభూపతియొక్క శ్రేయోభివృద్ధి నిమిత్తము శ్రీ రారామదేవునకు పాలకొల్లు దేవాలయములో కట్టించిన శిలాశాసనమునుబట్టి చూడగా 1415 సం॥రమువరకు అల్లాడభూపతి రాజ్యమేలినట్లు స్పష్టమగుచున్నది. ఈ కాలమునందు 1394 సంవత్సరమునకు కుమారగిరిరెడ్డి మృతినొందగా తదనంతరము రాజ్యమునకు వచ్చిన యతని జ్యేష్ఠపుత్రుడు కోమటివెంకారెడ్డి కొండవీటి రాజ్య మేలుచుండెను. అల్లాడ భూపతి అనంతరముఅతనిపుత్రులు వేమారెడ్డి, వీరభద్రరెడ్డియు కలిసి రాజ్యమేలుచుండినట్లును భీమఖండము, కాశీఖండములు లోని పద్యములవల్లను స్థిరపడుచున్నది.

శ్రీనాథునిచే భీమపురాణము కృతిపొందిన బెండపూడి యన్నయ, వేమారెడ్డి, వీరభద్రరెడ్డి అనువిద్దరికి నేకకాలమం

దను మంత్రియగుటను సదరు భీమపురాణమునకు కృతినాయకు డయ్యెను.

అల్లాడభూపతికుమారుడయిన యీ వేమనరెడ్డి శాలివాహనశకము 1356 అనగా క్రీస్తుశకము 1434వ సంవత్సరమునందు చామర్లకోటకు సమీపమందున్న భీమపురములోని భీమేశ్వరస్వామికి భూదానము జేసినట్లక్కడి దేవాలయములో నొక శిలమీద వ్రాయబడియున్నది. ఇతడనేక భూదానములు చేసి శిలాశాసనములు వ్రాయించినట్లు భీమఖండములోని యీక్రిందిపద్యమువలన తెలియవచ్చుచున్నది.

క. కాంచీశ్రీగిరికాశీ
పంచారామాది దేవ భవనంబుల వ్రా
యించెను వేమక్ష్మాపతి
యంచిత భూదానశాసనాక్షర పంక్తుల్.

ఈ కందపద్యమునం దుదహరించి యున్న ప్రకారము వేమారెడ్డి కాంచీపురము, శ్రీశైలము, కాశీపట్టణము యీ దివ్యస్థలములయందును పంచారామాది దేవతా మండపములందును భూదానశాసనములు చేయించి శిలాశాసనములు వ్రాయించినట్లు తెలియవచ్చుచున్నది. ఈవేమారెడ్డి కేవలము ధర్మకార్యములచేతనే గాకుండా జ్ఞానోపదేశముచేతను, వేదాంతవిద్యా వినోదియై యీ భూవలయంబంతయు జేర్కొనబడి యున్నాడు. వేదాంత విద్యా విచక్షణులగునవారు వేమనగారి

యొక్క మార్గమునవలంబించియే పోవుచున్నారు గాని ఆతని బాటతప్పిన వారలెవ్వరును వేదాంతులు కాలేరు. ఇందుకు నీయాంధ్రదేశమున వాడుకగానున్న "వేమనశతకము" ప్రమాణము. ఇది సర్వజనానుకూలమైన నీతి ప్రతిపాదకములనుగూడ బోధించుచున్నది.

శ్రీనాథుడు వేమారెడ్డియొక్కయు వీరభద్రారెడ్డి యొక్కయు ఆస్థానకవీశ్వరుడు గనుక 1435వ స॥రమువరకు నుండియుండును. కాబట్టి యీతనికాలమిప్పటికి 457 సంవత్సరములని నిశ్చయింపవలసియున్నది.

వేమారెడ్డిగారియొక్క ఆస్థానపండితుడగు శ్రీనాథకవి రెడ్లవంశమునుగురించి వ్రాసినసంగతులు బ్రహ్మశ్రీ గురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు వ్రాసిన కవిజీవితములు అను గ్రంథమునందు వ్రాసినవిధమేమనిన ?

"రెడ్లయొక్క నెలవులగు కొండవీడు వర్ణన."

సీ॥ పరరాజపరదుర్గ పరవైభవశ్రీల
గొనకొని చెరనాడు కొండవీడు
పరిపంథిరాజన్య బలముల బంధించి
కొమరుమించినబోడు కొండవీడు
ముగురు రాజులకును మోహంబు బుట్టించు
గుఱుతైన యురిత్రాడు కొండవీడు

చటులవిక్రమకళా సాహసంబొనరించు
కటిలారులకు జోడు కొండవీడు
జననఘోటకసామంత సరసవీర
భటనటానేకహాటక ప్రకటగంధ
సింధురారవ మోహన శ్రీలదనరు
కూర్మి యమరావతికిజోడు కొండవీడు

ఈప్రకారము శ్రీనాథకవి వర్ణించెను.

శ్రీనాథునికి ప్రభువు వేమారెడ్డియని యిదివరకు చెప్పి యున్నాము. కాని వేమారెడ్డిపేరుగలవార లనేకు లుండుటచేత యితని ప్రభువైన వేమారెడ్డియెవరో విచారించవలసియున్నది. కొండవీటి దండకవిలెలో కోమటివేమారెడ్డి శ్రీనాథుని ప్రభువని వ్రాయబడి యున్నది. కాశీఖండమునకు కృతిపతియగు వీరభద్రారెడ్డికి అన్నయగు వేమారెడ్డి యితని ప్రభుండైనట్టు కాశీఖండములో గాన్పించుచున్నది. ఆ వేమనకు రాచవేమన యని పేరుగలదు. అతడు రాజమహేంద్రవరములో నున్నట్లు గాన్పించుచున్నది. కోమటివేమన అనపోతరెడ్డి కుమారుడు. ఇతనిదికొండవీడు. కొండవీటిదండకవిలలో శ్రీనాథునకు కోమటి వేమారెడ్డివలన రెండుగ్రామము లీయబడెను. అందొకదానికి సాలసపాలెమనియు రెండవ దానికి పాలెమనియు పేరులు. ఆ రెండు గ్రామములు దొంతి అల్లాడరెడ్డికాలములో నల్లాడరెడ్డి కూతురికి నతనివలన సంక్రాంతిపండుగ బహుమతిగా నీయబడె

నని యున్నది. అల్లాడరెడ్డి కూతురుపేరు వేమాంబ. ఆమెకు నామాంతరము మైలమ్మ అనియుకలదు. ఆమెకు ఆ గ్రామము లిచ్చి పొలిమేర హద్దులు పెట్టించి ఒకగ్రామమునకు మైలవరమనియు రెండవదానికి సంక్రాంతి పాలెమనియు నామకరణములు చేసిరి. నాడు మొదలాగ్రామములు ప్రత్యేకములాయెనని చెప్పుదురు. ఈ దిగువను వ్రాయబడిన వంశవృక్షమునుబట్టి శ్రీనాథుని సమకాలీనుడగు వేమారెడ్డి అల్లాడరెడ్డికుమారుడగు నల్లయవేమనయని చెప్పదగును. ద్రాక్షారామశాసనములో నల్లాడరెడ్డికుమారుని శాసనము 1357వ సంవత్సరములో నున్నది. దీనింబట్టిచూడ శ్రీనాథకవికి కోమటివేమారెడ్డిచే పైరెండు గ్రామము లివ్వబడి యవి మరల నల్లాడరెడ్డిచే నాక్రమింపబడి నట్లు గాన్పించుచున్నది.

కాశీఖండములో శ్రీనాథకవి తనప్రభువగు వేమారెడ్డివంశము నీక్రింది రీతిని చెప్పెను.

దూపాటిలో పెరుమాళ్ళరెడ్డి, = భార్య అన్నమాంబ

- 1 అల్లయారెడ్డి.
- 2 పెదకోటరెడ్డి.
- 3 అన్నప్రోలిరెడ్డి
- 4 దొడ్డయారెడ్డి.
  - 1 ప్రోలరెడ్డి.
  - 2 అన్నంరెడ్డి.
  - 3 అల్లాడరెడ్డి, భార్యఅన్నవభూపాలపాత్రి వేమాంబ.
    - 1 వేమారెడ్డి యీతనికే అల్లయవేమనయని పేరు.
    - 2 వీరభద్రరెడ్డి, కృతిపతి
- 5 చిన్నకోటరెడ్డి.

శ్రీనాథకవి వేమభూపాలుని వంశమునువర్ణించుట—

ఈ వేమభూపాలుని వంశ వర్ణనములో శూద్రులు లోగలశాఖాభేదంబులు వివరించి చెప్పెను. ఆభాగము మాత్రమిచట వివరించుచున్నాను.

"ఉ. కైటభదైత్యవైరి పదకంజమునం దుదయంబు నందె మి
న్నేటికి భూతధాత్రికిని నెంతయు నచ్చిన తోడబుట్టువై
హాటకగర్భముఖ్య నిఖిలామరమౌళి మహామణిప్రభా
పాటలవర్ణమైన యొక పావనవర్ణము దీర్ణసంపదన్."

"వ॥ ఆపుణ్యవంశంబు కంసాసురధ్వంసిచరణ పల్లవంబు తనకు పుట్టినిల్లుగావున కారణ సంక్రమణంబునుంబోలె చామర, తోమర, ఛత్ర, ధనుఃఖడ్గాది చిహ్నోపశోభితంబై చెదలేటి సీటి వలని సోదరీయస్నేహాలబ్ధంబు లచ్చోనిపాతనత్వ శుచిత్వగాంభీర్యమాధుర్యంబులు భరితమనః స్వభావవచనంబులు ధరియించి నైదోడుం బాదవి విశ్వవిశ్వంభరాక్రీడనంబుకు విదిర్చిన పరమ శాంతి యంతరంగంబున సంతరించి నిఖిల ప్రపంచంబునకు నాధారంబై ప్రవర్తిల్లె అందు

1 పద్మనాయకులని 2 వెలమలుఅని

3 కమ్మలు అని

నది నల్లనంబంటలన బహుప్రకార శాఖోపశాఖా భిన్నంబులైన మార్గంబులం ద్రిమార్గగంగా ప్రవాహంబునుంబోలె గోత్రంబులెన్నెన్నియు జగత్పవిత్రంబులై ప్రవహించుచుండు కల్పంబు

లతిక్రమించి, మన్వంతరంబులుజరిగి, యుగంబులనేకగడచి, వత్సరంబులుచని, కాలచక్రంబు లతిక్రమించుచుండ, చతుర్థమహామండనంబై కీర్తివిహారఘంటాపథంబైన పంటదేసటి మహాన్వయంబున పాకనాటిదేశంబున భద్రపీఠంబున నధివసించి, సింహవిక్రమనగర, దుష్ప్రవరు గండవరాళిపట్టణంబులు నిజ నివాసంబులుగా భవాలతాష్ట దశ ద్వీపాంతరాళులగు భూపాలగ్రామణులును, త్రిలింగ భూమండలాఖండలులును ప్రోలయవేమ, అన్నపోతవేమ, అన్నవేమ, కుమారగిరీశ్వరాదులన్ బూర్వ సామ్రాజ్య పీఠస్థులం గావించె. తత్సంబంధ బాంధవంబున వసుంధరాభార ధౌరంధర్యంబున దిగ్గంధసింధుర ఖటకూట, కసటకిటి కచ్ఛపావతార నారాయణభుజగ భూధరంబులకు దోడుజోడై రాయ, గురుపరమేశ్వర సాధుజన విధేయ, ఘోడరాయ, సకలకళాధామ, భీమయగురువరేణ్య, పుణ్యకారుణ్య, కటాక్షవీక్షాలబ్ధ, సుస్థిరైశ్వర్యధుర్యుడై, విజయధాటిసమాటీక నంబుల దిశలల్లాడ నల్లాడభూవల్లభుండు రాజమహేంద్రవరంబు రాజధానిగా సింహాద్రిపర్యంతంబు, లకుకళింగ, యవన, కర్ణాట లాటాంతరీపంబైన ప్రతాపంబున, దలీప, నహుష, నాభాగ, భరత, భగీరథ, మాంధాతృ, దుందుమార, పూరు, పురూరవ ప్రాభవుండు, విశ్వవిశ్వంభరా భువనమండలంబు పరిపాలించె."

ఈ పెద్దవచనమువలన విష్ణుపాదమునందు శూద్రజాతి పుట్టెననియు అది పద్మనాయక, వెలమ, కమ్మలును శాఖాత్రి

యంబున నొప్పియున్నదనియును కమ్మశాఖపంటలు (రెడ్లు) మొదలగు బహువిధశాఖలతో ప్రకాశించెననియుం దెలిసది.

పాకనాటి దేశములో సింహవిక్రమ నగరము, దుప్పాడు గండవరాళి పట్టణంబులుండెననియు వానిని (1) పోలయవేమన (2) అన్నపోత రెడ్డి, (3) అనవేమా రెడ్డి, (4) కుమారగిరి రెడ్డి మొదలగువారు పాలించిరనియును అట్టివారితో సంబంధ బాంధవ్యముం గల యల్లాడ రెడ్డి రాజమహేంద్రవరము నిజ రాజధానిగా చేసెనని దానికి సింహాచలపర్యంతము గల భూమికి లకుకళింగమను నామమున్నట్లున్నది. దీనం బట్టిచూడ శ్రీనాథుడు పాకనాటిలోనున్న యనవేమా రెడ్డి సభలోనివాడయియుండి, పై యనవేమా రెడ్డి సంస్థానమల్లాడ రెడ్డి వశము కాగా, తత్సంస్థానము నాక్రమించిన యల్లాడ రెడ్డి నాశ్రయింపక యుండ నాతండితనికి నన్నవేమా రెడ్డి యిచ్చిన గ్రామములు రెండును హరియించి తనకూతునకిచ్చినట్లును ఆదికారణమున శ్రీనాథుడితర సంస్థానములకు బోయి కాలక్షేపము జేసినట్లును నితరులం గృతిపతులం జేసినట్లును కాన్పించుచున్నది.

పై యల్లాడ రెడ్డి కుమారుడీ రాచవేమా రెడ్డి, అతడు రాజమహేంద్రవరమునకువచ్చి యారాజ్యము తన తమ్ముడగు వీరభద్రారెడ్డికిచ్చి యతనిద్వారా వ్యవహారము జరిపించుచుండినట్లు యీ గుజారడ-శ్రీరామమూర్తిపంతులుగారే కాకుండా ఇదివరకు రావుబహదూర్ కందుకూరి-వీరేశలింగంపంతులుగారి

కవుల చరిత్రలోకూడ వ్రాయబడియున్నట్లు తెలియవచ్చియే యున్నాను. ఈహంశమంతయు మ॥ రా॥ గురజాడ-శ్రీరామమూర్తి పంతులుగారు వ్రాసిన కవిజీవితములు అనేగ్రంథమునందు వ్రాయబడియున్నది. గ్రంథ బాహుళ్యమగునని యెంచి యింతటితో విరమించుచున్నాను.

ఈపైని వ్రాయబడిన యావత్తుహంశములయొక్క పుట్టుపూర్వోత్తరములు పూర్ణముగ తెలుసుకొనగోరువారు

1. రావుబహదూర్ శ్రీకందుకూరి-వీరేశలింగంపంతులుగారు రచియించిన కవులచరిత్రయును

2. మ॥ రా॥ రా॥ శ్రీ గురజాడ శ్రీరామమూర్తి పంతులుగారు రచియించిన కవిజీవితములును,

3. శ్రీనాథకవి విరచితంబగు భీమఖండము, భీమపురాణము, శృంగారనైషధము, కాశీఖండములును,

4. ఎర్రాప్రగ్గడప్రణీతంబగు హరివంశమును

ఈగ్రంథములు నాకుచాలా సహాయమొనర్చినందులకుగాను యీగ్రంథకర్తలకనేక వందనములాచరించుచున్నాను,

శ్రీయుత చిలుకూరి - వీరభద్రరావుగారిచే రచియింపబడిన "ఆంధ్రులచరిత్రము"నందు తృతీయభాగమున యీరెడ్లయొక్క చరిత్రమంతయు విపులముగా వ్రాయ బడియున్నది. ఈగ్రంథమునందు నాలవప్రకరణము 114 వపుట 1వ పంక్తినుండి చూడుడు.

రెడ్డిశబ్దమునకు = రాజుఅనిఅర్థము. ఇది "రాట్" అను శబ్దమునుండి రాబడెను. ప్రాచీనకాలమందు రాట్టులను నొక జాతిప్రజలు భరతఖండమున నివసింపుచుండినట్లు వేదములవలనను శాసనములవలనను మనకుస్పష్టముగా తెలియుచున్నదనియు వీరిలో రట్టులు లేక రాటులు, ఆరట్టులు, లాటులు, విరాటులు మహారాటులు, వరాటులు, కిరాటులు, భల్లాటులు, అందిరాటులు ఖగారాటులు మొదలగు అనేక శాఖాభేదములు గలవనియు, యీరాట్టుశాఖలవారు తొలుత సింధునదీతీర ప్రాంతభూములందును తదనంతరము గంగానదీతీరప్రాంత భూములందును, తరువాత నర్మదా, గౌతమీ, కృష్ణానదీతీర ప్రాంత భూములందును నివసింపుచు రానురాను దక్షిణహిందూదేశమునకు వ్యాపించిరనియు వీరందరు వేరువేరు దేశములకుపోయి దేశభేదములచేతను, భాషాభేదములచేతను నామవ్యత్యయములనుబొంది ప్రకృతము వ్యవహరింపబడుచున్నారనియు, రాట్టుశాఖలవారికి రెడ్డియను పదము పట్టపుపేరుగ నుండెననియు, పశ్చిమహిందూస్థానమందు రాట్టులునివసించు దేశమునకు రాట్టవాడియని వ్యవహారనామముగలదనియు నాంధ్రులచరిత్రలో నిరాఘాటముగ జెప్పుచున్నది.

ఇపుడు నేను వ్రాయనుద్యమించిన యీ రెడ్లచరిత్రమును గురించి నాకు గలిగిన సందేహములు నివృత్తి కావడమునకు హేతుభూతమైన నీయాంధ్రులచరిత్రను రచియించిన శ్రీయుత చిలుకూరి- వీరభద్రరావుగారి కనేక వందనములు సమర్పించుచున్నాడను.

మరలి మన రెడ్లచరిత్రను గురించి మొదటవిడిచిన దా వాయితీసుకొని మరికొంచెము చెప్పుచున్నాను. అల్లాడభూపతి సింహాచలపర్యంత దేశముమాత్రము యేలినట్లు భీమఖండమను గ్రంథమున చెప్పబడినది. గాని అతనిపుత్రుడు చిలకసముద్రము వరకు నేలినట్లుకాశీఖండమను గ్రంథములోని యీక్రింది పద్యమువలన తెలియవచ్చుచున్నది:

ఉ॥ ప్రాకట విక్రమస్ఫురణ రాజమహేంద్రము రాజధానిగా
నేకసితాతపత్రముగ నేలును వీరనృపాలుడుత్తమ
శ్లోకుడు వేమశౌరియనుజుండు సమున్నతవైభవాఢ్యుడై
చీకటిమ్రుగ్గ కళింగయును చిల్కసముద్రము సింహశైలమున్

ఈపయిని వ్రాయబడిన పద్యము శ్రీనాథకవియొక్క చరిత్రలో రావుబహదూర్ శ్రీ వీరేశలింగం పంతులుగారు 1911 సంవత్సరమున రచియించిన 10 వ సంపుటమగు నాంధ్రకవులచరిత్రమునందు స్పష్టముగా వ్రాయబడియున్నది.

ఓ సభ్యులారా!

ఇపుడుగదా మీయొక్క మనస్సులయందుండిన సంశయములు విచ్ఛేదమగుటకు తగిన దృష్టాంతరములతో బోధించుట కవకాశము కలిగినది. మీరు పూర్వమీ గంజాముమండల వాసులుకారనియు, గోదావరిమండలవాసులనియు మేమిదివరకే చెప్పియున్నందున మీరా ప్రాంతవాసులైనట్లయితే

గంజాంమండలమునకు యెట్లు రాగలిగితిమను సందేహము ఉం
కను మీకు నుండవచ్చును. ఈపైనివ్రాయబడిన పద్యార్థమును
పట్టి మీ సంశయపాశములను మొదలంటకోసివేయుడు.

ఆపద్యముయొక్క అర్థమేమనగా ?

ప్రకటనమైన పరాక్రమాతిశయము గలిగి రాజమహేంద్రవరమును రాజధానిగా నొనర్చుకొని యేకచ్ఛత్రముగా రాజ్య పరిపాలనము చేసిన వీరభద్రారెడ్డి, వేమారెడ్డిగారికి తమ్ముడు. ఇతడత్యున్నత వైభవముతో, సింహాచలము, కళింగపట్టణము, చీకటి, చిలుకసముద్రము పర్యంతము రాజ్యభారము వహించి అవిచ్ఛిన్నముగా పరిపాలించెను.

ఇపుడు వింటిరిగదా ! ఆకాలమునందు మీ రెడ్డిజాతము సింహాచలమునకు వచ్చినవారందరు విశాఖపట్టణపుజిల్లా గ్రామములయందంతటను వ్యాపించినారు. గంజాంజిల్లా యందలి కళింగపట్టణము, చీకటి, జిల్లాచివరయగు చిలకసముద్ర ప్రాంతములకువచ్చిన వారందరు యీ గంజాంజిల్లా గ్రామముల యందంతటను వ్యాపించి యున్నారు. వీరభద్రారెడ్డిగారు చిలకసముద్రమువరకువచ్చిన కాలమిప్పటికి సుమారు 500 సంవత్సరములై యుండవచ్చును.

ఓమిత్రులారా,

దాదాపుగా నైదువందల సం॥రములక్రిందట నీ దేశమునకు రాబడిన మీవారిలో సజీవులైయున్నవారు యెవ్వరు లేరు

గదా. అందువలన మీ పూర్వనివాసభూమి గోదావరీమండలమైనట్టు యిప్పుడున్న మనకెవ్వరికిని తెలియదు.

2 లేక 3 పురుషాంతరములు గతించెనేని మన తండ్రుల కాలము 60 సంవత్సరములు. మనతాతలకాలము 60 సం॥ములు మనముత్తాతలకాలము 60 సంవత్సరములు

"కకాద్రసృష్టి" అనేన్యాయంచేత పురుషాంతరమునకు 60 సం॥రముల రేటున అయిన 180 సంవత్సరముల కాలముక్రింద మీవారు వచ్చియుంటే మీ ముత్తాతలు మీ తాతలకు చెప్పగా మీతాతలు మీతండ్రులకుచెప్పిరనియు మీతండ్రులు మీ చిన్ననాడు మీకు చెప్పిరనియు మీరు గోదావరిమండలవాసులని మీకు తెలిసియుండును.

పై నుదహరించినరీతిన పురుషాంతరమనగా 60 సంవత్సరములుగదా. ఈ లెక్కప్రకారము 500 సంవత్సరములకు 8 పురుషాంతరములు పోగా నింకను 20 సంవత్సరములు మిగిలి యుండును. ఎట్లనగా ? $500 \div 60 = 8\frac{20}{60}$.

ఇంతకాలము క్రిందటి సమాచారము మనము తెలుసుకొనుట చాలదుస్తరము. మీ పూర్వులు ప్రభువులై రాజ్యపాలనముచేసినందు వల్లనున్ను, గొప్ప విద్యావంతులైనందువల్లనున్ను, అనేక దేవాలయములు ప్రతిష్ఠించి, మితిలేని భూదానములుచేసినందునను, వివేక సత్కీర్తి సంతులగుట చేతనున్ను

వారి యాస్థానములందు గొప్పకవీశ్వరులుండి యనేక గ్రంథములను రచియించి రెడ్లకు కృతులుయిచ్చుచుండేవారు. ఆ కారణముచేతగదా అనేకగ్రంథముల సహాయమువలననే యిటీవల పండితులందరు కవిజీవితములను వ్రాయ గలిగిరి. రాజు తన రాజ్యమునందు మాత్రమే పూజింపబడును. కవీశ్వరుడన్ని దేశములందును పూజింపబడును. కావున విద్యతో సమానమయిన దెద్దియును లేదు. మా రెడ్డికులమునందుకూడ పూర్వము పండితులు కవీశ్వరులుండేవారు. వారిలో

"మల్లారెడ్డి."

ఇతడు రచియించిన షట్చక్రవర్తిచరిత్రము అను గొప్ప గ్రంథమొకటి యున్నది. ఇతడు మహాగొప్పకవీశ్వరుడు. ఈ మల్లారెడ్డి ఇభరామని తనపుస్తకములలో చెప్పబడిన "ఇబ్రహీం" గోలుకొండ నవాబుగానున్న కాలములోనుండి ఒకసారి యాతని యాస్థానకవీశ్వరునితోడగూడి బోయినప్పుడు

చ. బలరిపుభోగ కాచనరపాలుని పెద్దకుమార మల్లనీ
కలితయశః ప్రభావములు కన్గొన లేకలకట్టుమన్నెమూ
కలుతలల్లోల్లతో బిరుదుగద్దియముల్ చదివించుకొందురా
కొలదిమెరుంగజాలకల కుక్కలుచుక్కలుజూచికూయవే

అను పద్యము తనకవిచేత చదివించుకొనగా రాజులందరు కోపించి యుద్ధసన్నద్ధులయినపుడు మల్కిభరాము వారిని వారించి.

ప్రశాంతులు జేసెను. దీనినిబట్టి యీమల్లారెడ్డి కవి ఇబ్రహీం కాలములోయున్నట్లు తెలియ వచ్చుచున్నది. ఇబ్రహీం క్రీస్తుశకము 1550 వ సంవత్సరం మొదలుకొని 1581 వ సంవత్సరమువరకును గోలుకొండ రాజ్యమును పాలించెను. కుమార మల్లయని పై పద్యములో చెప్పబడి యుండుటచేత మల్లారెడ్డి ఇబ్రహీం కాలములో కౌమారదశ యందుండి 1600 సంవత్సరము ప్రాంతముల వరకును జీవించియున్నట్లూహింపదగియున్నది. ఈమల్లారెడ్డి కాపుకులజుడు, కాచరాజపుత్రుడు. గోదావరి మండలములోని బిక్కవోలు సంస్థానప్రభువు. ఇతడు రాజమహేంద్రవరమును పాలించిన వీరభద్రారెడ్డి మొదలయిన రెడ్లసమ్మంధుడని తోచుచున్నది. ఈతని కవిత్వము రసవంతముగను సలక్షణముగానున్నది. ఇతని షట్చక్రవర్తిచరిత్రము నందలి యొక సీసపద్యమును మాత్రము యీదిగువను వ్రాయుచున్నాను.

సీ. గోపురగోపురగోపుర ప్రతిమంబు
కల్పద్రుకల్పద్రు గౌరవంబు
మానవమానవ మానవాభిశయంబు
మణిజాలమణిజాల మంజిమంబు
సారంగసారంగసారంగ నయనంబు
సుమనోబ్జ సుమనోబ్జ శోభితంబు
బహుధామబహుధామబహుధామ చిత్రంబు
ఘనసారఘనసార గంధిలంబు

భవ్యకాసార కాసారబంధురంబు
జనన సైంధవసైంధవ సంకులంబు
బహుళకేతన కేతనభస్థలంబు
నై విజృంభించె సిరి నయోధ్యాపురంబు.

వింటిరా యితండెట్టి గొప్పకవీశ్వరుడో. మీరెడ్డివంశమునందు పూర్వమిటువంటి పండితులనేకు లుండిరి. ఇప్పుడును గోదావరీ కృష్ణామండలములందు బాగుగ చదివిన వారనేకులున్నారు. మీరెడ్డిజాతము వారనేకులు ఆమండలగ్రామ నివాసులయినవారు **B. A., B. L.,** మొదలగు గొప్పపరీక్షలందు కృతార్థులై డిప్యూటీ కలెక్టర్లుగాను, డిస్ట్రిక్టు మునసబులుగను పనులుచేయుచున్నారు. అట్టిగొప్పయుద్యోగులు మన గంజాం మండలమునకువచ్చి యీ ప్రాంతముల యందున్న మీవారి దురాచారములను జూచి యిది యెద్దియో పాటకప్రజాతులలోనిదని తలంచిరి.

ఆహా! విద్యావిహీనతవలన నాగరికత లేకను దురాచారములవల్లను మీకుగల్గిన లోపము యింతంత యని తెలుపతరముగాకయున్నది. ఇప్పుడయినను మీరు సదసద్వివేకముగలవారై పెద్దపిన్నలందరును విద్యాభ్యాసముచేయుటకే ముఖ్యముగా కోరవలయును. విద్యవంటి వస్తువు మరి యొకటిలేదు. అందుకు దృష్టాంతము లిదివరకనేకములను మీకు చెప్పియున్నాను. ఇంకను విద్యనుగురించియే మరికొన్ని సంగతులు చెప్పెదను వినండి.

కథ

ఒకరయితుకు యిద్దరు పుత్రులుండిరి. అందు పెద్దవాడు వ్యవసాయపు బనులందు అమరియుండెను. రెండవవాడు చదువులబడికిపోయి చదువుకొనుచుండెను. పెద్దవానికంటె చిన్నవానియెడల తల్లికి అనురాగమధికముగా నున్నందున నేమైనను తినుబడివస్తువులు పెద్దవానికంటె చిన్నవానికే తల్లి అధికముగా యిస్తూవుండెను. ఒకనాటిరాత్రి ఆ యిద్దరు పుత్రులు నిద్రపోవుచుండగా భార్యాభర్తల సంభాషణలో భర్త భార్యంజూచి నీకు నీకుమారునియెడల యింత పక్షపాతబుద్ధి యుండుట ధర్మముకాదు. ఒకనికధికముగను మరియొకనికి తక్కువగను యిచ్చుచున్నావు. పెద్దవాడు వ్యవసాయములో చాలా కష్టపడి పనిచేయుచుంటే వానికి తక్కువగా పెట్టుట, బడికిపోయి చదువుకుంటూ యేపనిచేయక యింటిలోయుండే చిన్నవానికి యెక్కువపెట్టుట బాగుగనున్నదా? అని భర్త అడిగెను. అందుకు భార్యాయిచ్చిన జవాబు యేమనగా, ఓహో! మీరు పురుషులుగానుండినను మీకు కొంచెమైనను జ్ఞానములేదు. మీకు చదువులేనందునగదా, యిట్టిఆలోచన కలిగెను. కష్టపడి పనిచేయువానికి కాయకష్టమేగాని మనస్సునందు కష్టముండదు. చదువుకొనువానికో, మనస్సునందు కష్టము. సర్వకాయకష్టముకంటె మనోకష్టమధికము బాధించును. ఇదిగో చూడండి యని రెండు వెన్నముద్దలు చేతపట్టుకొనివచ్చి నిదురపోవుచున్న యిద్దరిపుత్రుల గుండెలమీదనుంచెను. వనూనను

లిద్దరు పదినిమిషముల కాలము దీపము దగ్గర పెట్టుకొని చూచుచుండిరి. అంతట చిన్నవాని గుండెపైనియుంచెడు వెన్నముద్ద కఱగి గుండె అంతటను వ్యాపించెను. పెద్దవానిగుండెపైనుండు వెన్నముద్ద కొంచెమైనను కరుగక, ముద్దపాటువనే యుండెను. భార్య భర్తనుజూచి యిప్పుడుజూచితిరా! ఈ యిద్దరిలో నెవరి హృదయము కాకగానున్నది. చదువుకొను బాలునకే కష్టమని చెప్పగా భర్త చాల ఆశ్చర్యమగ్నుడై నీవు చెప్పినదే సత్యమని చెప్పెను. విద్యయొక్క మహాత్వమిట్టిదసుమండి. మఱియు —

ఉ. విద్య నిగూఢగుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సుఖార్థకరి విద్యగురుండు విదేశబంధుడున్
విద్య విశిష్టదైవతము విద్యకుసాటి ధనంబు లేదిలన్
విద్య నృపాలపూజితము విద్యయెరుంగనివాడు మర్త్యుడే.

తే.గీ. విద్యయొసగును వినయంబు వినయమునను
బడయు పాత్రత పాత్రతవలన ధనము
ధనమువలనను ధర్మంబు దానివలన
ఐహికాముష్మిక సుఖంబులందు నరుడు।

శ్లో॥ కేయూరాణి న భూషయంతి పురుషం హారా న చంద్రోజ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజా
వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతా ధార్యతే
క్షీయంతేఖిలుభూషణాని సతతం వాగ్భూషణం భూషణం॥

సీ. కమనీయవిద్య దా కామధేనువుభంగి
కామితార్థములిచ్చి కరుణ బ్రోచు
సజ్జనవిద్వాంస సంఘంబులోపల
మానుగా తనుపెద్దమాన్యు జేయు
యెన్ని దేశంబులకేగిన సాయమై
తల్లిచందంబున తనువు బ్రోచు
పన్నుగా తనపుణ్యపాపంబు లెరిగించు
సాధించు నిహపరసాధనంబు
అగ్నిగాలదు రాజులకలవి కాదు
నీళ్ళ నానదు చోరులపాలుగాదు
అన్నదమ్ములపాళ్ళకు నలవిగాదు
చెలగి విద్యాధనంబుకు చేటులేదు.

కావున నోమిత్రులారా, మనమందరము విద్యాభివృద్ధినొందుటకై బహుప్రయత్నములు చేయవలయును.

స్త్రీవిద్య.

మనలో పురుషులకువలెనే స్త్రీలకుగూడ విద్యనేర్పుట మంచిది. వంశములు, కుటుంబములు యభివృద్ధియగుటకు ముఖ్యకారణము స్త్రీలు గనుక అవశ్యముగా స్త్రీలకు విద్యనేర్పవలయును. పురుషులకంటె స్త్రీలకు ఆలోచనయు, బుద్ధియు, తెలివియు నధికము గావున వారలకు విద్య అతివేగముగ నబ్బును.

స్త్రీలువిద్య నేర్చియున్నయెడల తమ గర్భమునజనించు పిల్లలకు బాలప్రాయమునుండియు మంచి వివేకముగల మార్గములుపదేశించుచుందురు. అందువలన కుటుంబములయందు స్త్రీ పురుష బాలురకు అతి శైశవమునుండియు తల్లివలన సుబోధకములగు కథలును, మాటలును. మొదటినుండియే అభ్యాసమగుచుండును. బాల్యమునందు విద్య వంటపట్టినట్లు ముదిమియందు పట్టదు. నూతనవస్త్రమునకు రంగుపట్టినట్లు పాతవస్త్రమునకు పట్టదుగదా ! స్త్రీలువిద్య నేర్చియున్నయెడల జగడములు, గృహకలహములు యిత్యాదులు జరుగనేరవు. భార్యలు వివేకవతులై యున్న పురుషులకు మనోవికాసమై యుండును. విద్యలేని హేతువుచేత నే స్త్రీలు అగత్యముమాలిన జగడములుచేయుట, నోటవచింపరానిబూతులు ప్రేలుట.నాగరికతహీనులై యుండుట, సాహసించి నూతులయందుబడుట, త్రాటితో చెట్లకుకట్టి గొంతులకు తగిలించి యురులుదీసికొనుట, యిట్టి దుష్కరణములు బొందుట, అందువలన పురుషులకు లోకనిందయు, ధనవ్యయమును, బ్రతికియున్నంత వరకు నలుగురిలో తలవంపులును యిట్టివిపత్తులకు పురుషుడు ఆలయుడగుచున్నాడు. గావున సర్వప్రయత్నములచేతను స్త్రీ విద్యాభ్యాసముచేయించుటను గూర్చి మనమందరము ప్రయత్నములుచేసి యిపుడు తీరుమానించవలసియున్నది. ప్రకృతము ప్రతి గొప్పపట్టణములయందును, పల్లెటూళ్ళయందునుకూడ బాలికాపాఠశాలలు స్థాపింపబడి అందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రాది అనేకజాతముల బాలి

కలకు చదువు, సంగీతము, కుట్టుపనులును నేర్పుచుండుట మన కన్నులతో చూచుచున్నారముగదా! ఇదిగాక అనేక గ్రామములయందు మాలవాండ్లుకూడ ఆడపిల్లలను వేరుగాపాఠశాలలు నిర్మించివిద్యావతులుగ జేసిమంచినాగరికతలోనికివచ్చుచున్నారు. అట్టిచదువుకున్నస్త్రీలు చాలామంది బాలికాపాఠశాలలందుపాధ్యాయినీలయి అనేకచోట్లను బాలికలకుచదువుచెప్పుచున్నారు.

కావున మనము సర్వప్రయత్నములచేతను మనయొక్క బుద్ధిని, బలమును విత్తమును యిందుగురించి వెనుకముందుచు చూడక ఖర్చుపెట్టినయెడల మనకు నాగరికతయు, బుద్ధివిశేషతయు సంభవించును. ఈ స్త్రీవిద్యావిషయమై యెంతవ్రాసినను వ్రాయవచ్చును. కాని గ్రంథబాహుళ్యభీతిచేతను యింతటితో విరమించుచున్నాను.

ఆచారము.

స్త్రీలు ఆచారవంతులై యుండవలయును అనగా ప్రతిదినం ఉదయముననే స్నానముచేసుకొని, మడికట్టి, బొట్టుధరించి, మహాలక్ష్మిపూజ గావించుకొనిన పిమ్మట యింటిపనులు చూచుకొనవలెను. ఇటులగావించిన సర్వైశ్వర్యప్రదంబునొందుదురు. విద్యావతులయిన స్త్రీలకు యీమార్గము కరతలామలకముగానుండును, విద్యావిహీనుల కిది యెంతయో బెడదగా కానబడుచుండును. కావున యీమార్గము నవలంబించుటవలన చాలా

శ్రేయస్కరము కలుగుచున్నది. మరియు పురుషులు కూడ ఆచారవంతులై యుండవలెను. ఆచారచర్వణమువలన పవిత్రమును దేహారోగ్యమును, సంపదయును కలుగును. దురాచారులను జూచి ధర్మము మరలిపోవుచున్నదని మొట్టమొదటనే చెప్పియున్నాను. ఆచారహీనులశరీరము రాత్రి దీపములేనిగృహము వంటిది. కీర్తిప్రతిష్ఠలుగలచోటను లక్ష్మినిలచును. ఆచారహీనులే కీర్తిప్రతిష్ఠాహీనులగుదురు గావున ఆచారహీనులుండుచోటు దారిద్ర్యదేవతకు యునికిపట్టు అని నిశ్చయముగా తెలుసుకొనుడు. పురుషులును ప్రతిదినము భోజనాత్పూర్వము స్నానముచేసుకొని శుభ్రవస్త్రముధరించి బొట్టుపెట్టుకొని తమ యింటి యధిదేవతను స్మరించి పిదప భోజనముచేయవలయును.

ఇటుల స్త్రీ పురుషాదులాచారవంతులై మెలగుచుండినచో ఆయింటనున్న పిల్లలుకూడా యీపవిత్రమైన ఆచారములను బాల్యదారభ్య చూస్తూయున్నవారలై తమతల్లిదండ్రులు చేయుచున్న మంచిమార్గములు పిల్లలకు చిన్నతనమునుండియు నలవాటగుచుండును. గనుక యీ వాంశము వేరుగా నేర్పుకొనవలసిన యవసరముండదు.

ఈమార్గము యిపుడు పెద్దలయిన మీకే బెడదగా యుండునపుడు పిల్లవాండ్లు యేమి చేయగలరు. ప్రతిదినముల వాటుగా చేయుచుండినపని చేయుటకు చాలా సుకరముగా నుండును.

ఓ మిత్రులారా !

ఇపుడు మీరందరు ముఖ్యముగాను ముందుగాను నేర్చుకొనవలసినది యాచారమేను. దీనివలన చాలా మేలుకలుగును. దీనిపరిమితి చెప్పుటకు యెవ్వరికిని సామర్థ్యముచాలదు. ఇంతయేల పవిత్రమైన యాచారము చేయువారు శూద్రులనబడరు. పూర్వపు మహాపురుషులు పవిత్రమైన యాచారములను తపస్సులను జేసియే యుత్కృష్టమైన బ్రహ్మానంద పదవిని బొందియున్నారు. ఆచారమనునది బ్రాహ్మణులకేగాని తదితరులకు లేనని యిపుడు విద్యావిహీనులయిన మనవారనుకొనుచున్నారు. అదయెంతమాత్రము సమంజసము కాదు. సర్వదేవతాభిషేకములకు మూలమై, జగత్పావనమై, జగత్పూజ్యమై, జగత్ప్రాణదాయకమైనగంగయు శ్రీవిష్ణుమూర్తి వారి పాదంబున బుట్టినటుల మనపురాణంబులు చెప్పుచుండుటలేదా. పవిత్రమగు చోటశూద్రత్వము లేదు.

ఈలోకమున నీశ్వరసృష్టియైన జనులందరు శాంతి, శమదమాది వివేకంబులుగల్గి నిష్ఠాగరిష్ఠులగు వారల నుత్తములు గావున శూద్రులు పవిత్రములగు నాచారములుచేయకూడదని చెప్పియుండలేదు.

శ్లో॥ బ్రాహ్మణక్షత్రియవైశ్యాః, శూద్రాశ్చండాలయోనయః
దృఢాభ్యాసరతోన్నిత్యం, ప్రసర్జ్యన్సంపదతి।

అనగా బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర, చండాలురు నైతము నిత్యమును దృఢమైన అభ్యాసముతో శ్రీహరిని సేవించుచుండినవారికి పునర్జన్మము లేదని చెప్పబడుచున్నది గావున నోమిత్రులారా, మీరు పవిత్రములగు నాచారముల నాచరించి తమ పూర్వనాగరికతాది సకలవైభవములను పొందుదురుగాత.

సత్యము.

క॥ ఎనుబదినాలుగులక్షల
జననంబులలోన మనుజజన్మమె ఘనమా
నని శాస్త్రవిదులు బలుకగ
వినమే యది నిక్కువంబు విశ్వములోనన్.

అట్టి మానవకళేబరంబున నుండు నవరంధ్రంబులందు నూర్ధ్వభాగంబున బాహ్యంబుననుండు వదన బిలంబును, అధోభాగంబున గుహ్యంబుననుండు గుదబిలంబును, స్థూలంబులైయుండు నందు నిందు తనూరుహవ్యాకీర్ణంబును, గంధబంధురంబును ధ్వనియును గలిగియుండును. ఇట్టి సమానంబగు నీరెంటియందును నుడువు నిజంబారసి యిది బాహ్యబిలధ్వని యనియు నిది గుహ్యబిలధ్వనియనియుం బెద్దలు చెప్పుదురు గావున నూర్ధ్వాధోబిలంబుల కించుకంతయైన భేదంబు లేకుండ వచించుచు మానవులు పాపులయిన హీనకులులుగారె. ఇట్టి

దురాత్ములు పూర్వజన్మవాసనా విశేషంబున ధనవంతులును, గుణవంతులును యశోవంతులునైన నగుదురు గాని ప్రకృత మిహంబునం జేయు పాపకృత్యంబులయొక్కయు, ననృతవచో జృంభణంబులయొక్కయు ఫలంబుల ననుభవించకయుందురా?

ఓమహాజనులారా, నిత్యశుభదాయకంబయిన సత్యవచనోపాసనానురక్తులగు పుణ్యాత్ములజన్మమే జన్మము. అక్షర ద్వితయంబయిన సత్యశబ్దమహిమంబు తెలుప ననంతునికేని యలవియగునా?

భారతోక్తి

క. వెలయంగ నశ్వమేధం
బులు వేయును నొక్కసత్యమును నిరుగడలం
దులనిడి తూచగ సత్యము
వలనను ములుజూపు గౌరవంబున పేర్మిన్.

చ. నుతజలపూరితంబులగు నూతులు నూరిటికంటెనొక్క స
ద్వ్రతయగు బావిమేలు మరి బావులు నూరిటికంటెనొక్క స
త్క్రతువది మేలు తత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు చూడగన్.

ఇక్కారణములచేత సత్యవచనోపాసనాదరణీయము పరమపుణ్యదాయకంబును శ్రేయస్కరంబును నిచ్చునది గావున

కం॥ వీ॥ "చాటు"

ఆ॥ ప్రాణహానియైన, బంధుహానియునైన
విత్తహానియైన వినుడు కడకు

మానహానియైన మరియేమియైనను
బొంకకుండువాడె పుణ్యతముడు!

నిత్యసత్యవ్రతుండే పుణ్యాత్ముండు. జ్ఞానవంతుండును, విద్యావంతుండును, యశోవంతుండును, ధనవంతుండును, తేజోవంతుండు నగునని మన వేదశాస్త్రపురాణములు దెలుపుచున్నయవి. ఇందుకు దృష్టాంతము హరిశ్చంద్రచక్రవర్తి చరిత్రం బందరును విని యున్నవారమే కదా!

క. సత్యంబె పలుకవలయును
సత్యంబే వినగవలయు సర్వజనులకున్
నిత్యంబైనది సత్యము
సత్యమె దుర్దశలకెల్ల స్థానమునుండీ.

సత్యాసత్యములె = పుణ్యపాపములు.
సత్యాసత్యములె = స్వర్గనరకములు.
సత్యాసత్యములె = జ్ఞానాజ్ఞానములు,

ఇటుల నెంతదరచిన ననంతంబగు సత్యశబ్దగుణ కథనంబు ముగింపు లేనిదై యున్నది గావున నో రెడ్డికులసంభూతులగు మిత్రులారా, ఏ కార్యములందును అబద్ధములాడుట నింద్యమనియు పాతిత్యము సంభవించుననియు పూర్ణముగా దెలిసికొనుడు.

ఈ హంశము మనకేగాక మన బిడ్డలకును బాల్యదారభ్యా వాడుకపడియున్నయెడల నమోఘంబైన జ్ఞానోదయంబగును.

చరిత్రానంతరము
ప్రార్థన.

తే.గీ. శ్రీమహాదేవరాయ సంసిద్ధిగాను
సంఘసంస్కరణంబు నిస్సంశయముగ
నలిపి మాయెడ కరుణించి సరగ బ్రోవ
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 1

తే.గీ. గుణవివేకంబులును నీతి కూర్చి విద్య
సంపదలొసంగి మా రెడ్ల సంఘమునకు
ననిశము శుభంబులొసగెడు నఖిలదేవ
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 2

తే.గీ. మాయొనర్చెడు కార్యంబు మానితముగ
విఘ్నముల నొందకుండంగ విఘ్ననాథు
బ్రణుతిగావించెదను ప్రాభవమున మరియు
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 3

తే.గీ. సత్యమును శాంతి శౌచంబు శమదమంబు
నిత్యమునొసంగి మా సంఘనిలయమందు
నృత్యమును జేయు గీర్వాణి నింకమరియు
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 4

తే.గీ. జగతిగంజాము శ్రీరెడ్డిసంఘమనిశ
మవని చంద్రార్క తారలు నాకసంబు
నుండుపర్యంత మభివృద్ధినొందజేయ
బ్రహ్మవిష్ణుమహేశుల బ్రస్తుతింతు. 5.

ఇట్లు
సభాకార్యదర్శి.

ఈ చరిత్రము
శ్రీమాన్ బెహరా - రామమూర్తి పట్నాయకులుగారిచే
అనేకగ్రంథములను శోధింపబడి వ్రాయబడియెను. ఇది యొక
క్రొత్తచరిత్రముకాదనియు, నీమండలవాసులకు తెలియ
మిని యిపుడీది క్రొత్తచరిత్రమని భావించుట
భావ్యముకాదనియు, రెడ్డిమహాజనసంఘము
వారికిది యొక హెచ్చరికగా
నుడువబడియె.

సంపూర్ణము.

గంజాము మండల
రెడ్డి మహాజన సంఘము వారి
నిర్ణయవిధులు.

ఇవి
సంఘమువారి తరఫున సుంకర - నారాయణరెడ్డిగారి
ప్రోత్సాహముపైని
బెహరా - రామమూర్తి పట్నాయకులుగారిచే రచియింపబడెను.

గంజాం మండల రెడ్డి మహాజన సంఘము

వారియొక్క

నిర్ణయ విధులు.

ఓ సోదరులారా,

ఇప్పుడు మనమందరమును కులాభిమానులమై మన కులము నాగరికత్వమునకు రావడమునకును, విద్యావంతుల మగుటకును, యెవరిమట్టుకువారు చేసుకోవలయునంటే యెంత మాత్రముజరుగనేరదు. నిరుపేదలనేకులున్నారు. వారు పొందలేరు సరేకదా సంసారులయినను యీ కాలమునందు వారి పిల్లలకు వారు విద్యనేర్పించుకొనుట దుర్లభము.

ఈకాలములో తెలుగు, ఇంగ్లీషు రెండుభాషలు జదివి యున్న సాధారణపు నుపాధ్యాయుడు నెల 1-కి రూ 15 వ్యము లజీతమునకైనను చిక్కుట చాలాకష్టము. ఇందువలన యెంత భాగ్యవంతుడయినను ఒక్కడు యింతజీతము యిచ్చుకొని యుపాధ్యాయు నుంచుకొనజాలడు. కావున మన కులము వారందరేకీభవించి కమ్మిటీలు యేర్పాటుచేయించి ప్రతి గ్రామములోను ఆసామీయొక్క స్థితినిబట్టి వారివారికి చందాలు నిర్ణయించి ఆ పైకమును ప్రతినెలకు వసూలుచేయించుతూ

ఈజిల్లాలో ఏయేగ్రామములందు పాఠశాలలుంచతగియున్నవో అందుకు ఒక యేర్పాటుచేయవలసియున్నది.

గ్రామపంచాయితీ కమ్మిటీలు.

అతి సమీపముగానున్న చిన్నగ్రామములను గ్రూపులుగా నిర్ణయించవలెను. అట్టి నిర్ణయించిన గ్రూపులకు పంచాయతీ కమ్మిటీలను నిర్ణయించవలెను. ఈపంచాయతీలో జనఐదుగురు సభికులుండవలయును. గ్రూపులో గ్రామములధికముగా నుండు నెడల పంచాయితీ కమ్మటీలో జన 5 గురుకంటె అధికము మరి యిద్దరు ముగ్గురు అధికముగానుండినను యుండవచ్చును. అది గ్రూపుగ్రామములయొక్క సంఖ్యనుబట్టి యేర్పాటుకావలెను.

ఈపంచాయతీ కమ్మిటీలు అనేవి పెద్దగ్రామములైతే గ్రామమున కొక కమ్మిటీచొప్పున నుండవచ్చును. అందుకు తగిన పంచాయతీదార్లను నియోగింప వచ్చును. దీనిని గ్రామపంచాయతీకమ్మిటీ యని పిలువబడును.

ఈపంచాయతీ దారులందరు సమానాధికారము కలిగి యుండవలెను. వీరు నెలకొకతూరి సభచేస్తూయుండవలయును ఈగ్రామ పంచాయతీకమ్మిటీవారు తాలూకా కమ్మిటీయను సబుకమ్మిటీవారియొక్క అధికారమునకు లోబడియుండవలెను. పంచాయతీకమ్మిటీవారు యేనెలలో యెంత వసూలుచేసినది లెక్కవుంచవలయును. బాకీపడియున్నపైకము వసూలుచేయుట

యందు అందరును సమానమయిన శ్రద్ధకలిగియుండవలెను. ఈకమ్మిటీవారు వసూలుపరచిన పైకము గాంగానాఅసాంవారీ జాబితాలుసయితము ప్రతినెలాఖరున తాలూకా లేక సబు కమ్మిటీవారికిపంపుతూ వారిచ్చిన క్రమమయిన రసీదులను పొందుతూయుండవలెను.

తాలూకా లేక సబుకమ్మిటీలు.

ఈకమ్మిటీకి నియమింపబడవలసిన మెంబర్లు:—

1 ప్రెసిడెంటు. 2 సెక్రెటరి

3 మెంబర్లు జనపన్నిద్దరు.

ఈప్రకారముకలిగియుండవలెను. ఇందు ప్రసిడెంటు అధికారమునకు సెక్రెటరీలోబడియుండవలయును ప్రెసిడెంటుకు 2 వోట్లును, మెంబరుకు ఒకయోటునుగల్గియున్నది. మీటింగుల యందు రిజల్యూషనులు అనగా నుద్దేశములు పరిష్కరించవలసి వచ్చినప్పుడు ఓటులయొక్క అధికసంఖ్యనుబట్టి సెటులుమెంటు జరుగుతూయుండవలయును. తాలూకా కమ్మిటీవారుకూడా 3 నెలలకు ఒక్క పర్యాయము సభలు జరుపుతూ యుండవలెను. ఈకమ్మిటీయొక్క ఆదాయవ్యయములకు క్రమమయిన లెక్క వుంచడము సెక్రెటరీదియైయున్నది. వసూలయిన పైకము కమ్మిటీవారందరికి యిష్టమైన యొక మెంబరుద్వారానుంచవచ్చును ప్రతీనెలలో గ్రామపంచాయతీ కమ్మిటీలనుండి రాబడిన పైక

ముకున్ను, తాలూకా కమ్మిటీవారు తాము స్వయముగా వసూలుచేసిన పైకముకున్ను, గాంగానా అసామీవారి జాపితాల సయితము లెక్క ప్రతినెలాఖరున జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారికి పంపించుతూవుండవలెను. వ్యయం అనగా—

1 పోస్టుచార్జీ ఖర్చులు.

2 పైకము వసూలుచేయు నిమిత్తము యితర గ్రామములకు కూలివానిని పంపించియుంటే వానికిచ్చిన కూలి.

3 స్టేషనరీ అనగా కాగితములు, సిరా, కలము, పెన్సిలు వీటియొక్క కిమ్మతులుతప్ప తాము యితర ఖర్చులు పెట్టకూడదు.

తాలూకా కమ్మిటీవారు క్వార్టర్లీ మీటింగులుచేసి ఆవెంటనే మీటింగులలో జరిగిన హంశములయొక్క పర్యవసానములున్ను, తమవద్ద నిలువయున్న పైకములున్నూ ఆపైకం యేయేగ్రామముల తాలూకు యేయే ఆసామీలు యిచ్చినది జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారికి తపిసీలుగా తెలియవలసి యున్నందున గ్రామపంచాయతీ కమ్మిటీలవారు పంపించే గాంగానా అసాంవారి పట్టికలున్ను పైని వివరించియున్న ప్రకారం పోస్టేజీ, కూలి, స్టేషనరీల క్రింద ఐన [illegible] తాలూకు జాపితాలున్ను నిలవపైకమున్ను ప్రతి క్వార్టర్లీసభలు ముగించిన వెంటనే జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారికి పంపించుతూయుండవలెను. జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారి ఆఫీసుకు సమీపముగానుండు

గ్రామములవారు నమ్మకమైన మనుష్యులద్వారానున్ను, దూరపుగ్రామములవారు పోస్టుమూలముగానున్ను సెంట్రల్ కమ్మిటీ ఆఫీసుకు పంపించుతూయుండవలెను.

జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీ

ఈకమ్మిటి యీసంఘమునకు ప్రధానమైనదిన్ని పూచీపడియున్నదిన్ని కష్టనష్టములను విచారణచేయతగినదిన్నీ అయివున్నది గనుక యీకమ్మిటీలో చాలామర్యాద జ్ఞానము విద్యాధనవంతులైన వారలు సభికులుగా యుంచడమవశ్యకమైయున్నది. ఈకమ్మిటీకివుండవలసిన మెంబర్లు.

1 ప్రెసిడెంటు	4 మేనేజరు
2 సెక్రిటరీ	5 మెంబర్లుజన 25 గురు
3 క్యాషియరు	6 నవుకరుకుర్రవాడు

7 ఆఫీసుహాము

ఈప్రకారము కలిగియుండవలయును.

1 ప్రెసిడెంటు—యితను ప్రధానాధికారిగనుక యితని ఆజ్ఞలప్రకారము సెక్రెటరీ క్యాషియరు వగయిరాలు గమనించుతూ వుండవలయును—యితనికి అధికారముకలిగియున్నదని తనయిష్టప్రకారముచేయకూడదు. మీటింగులు యేర్పాటుగావించినసభికుల (మెంబర్ల) తో ఆలోచించి యోచనైనను చేయవలయును.

ప్రసిడెంటుకు రెండువోట్లున్ను మెంబరు 1 కి ఒక్కవోటు చొప్పునయున్ను అధికారముగలదు గావున యేఅంశమైనను పరిష్కరించునపుడు ఓట్లయొక్క మెజారిటీమైనారిటీలు అనగా న్యూనాధికములు చూచుకొని సెటిల్మెంట్లు చేస్తూయుండవలెను.

2. సెక్రిటరీ—ఇతను యీ సంఘముయొక్క జమాఖర్చులు అనగా నగదులెక్కలుంచుటయు, సమస్తమైనవారితో అనగా ప్రసిడెంటుతోను అవసరమైనపుడు మెంబర్లతోను, కరస్పాండెన్సుచేయుటయున్ను, తాలూకా లేక సబుకమ్మిటీలతోనున్ను, గ్రామపంచాయతీ కమ్మిటీలతోనున్ను కరస్పాండెన్సు చేస్తూవుండవలెను. సప్లయికాబడినఫారముల ప్రకారము దరోబస్తులెక్కలుంచుట, సంఘమువారు ఖరీదు చేయించిన పుస్తకములు వగయిరాలు జాగ్రతగానుంపించుట, సంఘము వారిచే యేర్పాటుకాబడే లిఖితములు, సమస్తమయిన తాలూకా కమ్మిటీలకు, గ్రామపంచాయతీకమ్మిటీలకు తెలియపరుస్తూ వుండుట, సభలుజరుగు తారీఖులతో సమస్తకమ్మిటీలకు నోటీసులు వ్రాయించి పంపించడము, యీపనులు యావత్తు సెక్రిటరీచేయుటకు బద్ధుడై యుండవలెను.

3 క్యాషీయరు—ఈపని జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీ మెంబరులలో జిల్లా లేక సెంట్రలు ఆఫీసువుండే గ్రామస్తులుగాని లేక సమీపగ్రామస్తులుగాని ధనవంతులయిన నొకరిని

నియమించవలెను. అతనివలన క్రమమయిన స్టాంపు పయిని సెక్యూరిటీబాండు అనగా పూచీఖత్తు పుచ్చుకొనవలయును. ఈలాగు చేయుటకంటె రాబడిన దరోబస్తు పైకమున్ను గవర్నమెంటువారి పోస్టాఫీసు సేవింగ్సుబ్యాంకీలో వేయుట సర్వోత్తమముగాయుండును. అట్లు చేసినపుడు అందుల జమాఖర్చుల లెక్కలు సెక్రిటరీయే యుంచవలయును.

సేవింగ్సుబ్యాంకీలో వేయనెడల గంజాంజిల్లా రెడ్డిమహాజనసంఘముతాలూకు ఖజానావారి కృతముగానని వేయవలయును గనుక అందుకు లాయకుఅయిన ఒక ధనవంతునిపేర నమూదుజేయుటకు జిల్లా లేక సెంట్రలుకమ్మిటీవారు ఆలోచించుకొని నియమింవవలెను.

4. మేనేజరు—ఇతను యీక్రింద వ్రాయబడిన పనులు యుక్తముగా నెరవేర్చగల గుణము, విద్యాబుద్ధులుగలవాడయి యుండవలెను.

ఇతను జిల్లా లేక సెంట్రలుకమ్మిటీయొక్కయు, తాలూకా లేక సబుకమ్మిటీలయొక్కయు గ్రామపంచాయతీ కమ్మిటీల యొక్కయు లెక్కలు మొదలగునవి తనిఖీ చేయుటకుతగిన అధికారముకల్గియుండును. ఇతను జిల్లా గ్రామములనుకమానులు చేయుచు, తాలూకా గ్రామపంచాయతీ కమ్మిటీలు తనిఖీ చేయుచు అందుల రిమార్కులన్నియు డిస్ట్రిక్టు లేక సెంట్రిలు

కమ్మిటీ ప్రెసిడెంటుగారికి పంపుతూయుండవలయును. సంఘము వారివలన స్థాపింపబడిన పాఠశాలలయందు విద్యాభివృద్ధియెటుల జరుగుచున్నదో కనుక్కుంటూ సెంట్రల్ కమ్మిటీ ప్రెసిడెంటు గారికి రిపోర్టులు పంపుతూయుండవలయును. ఇతను ప్రెసిడెం టుగారివుత్తరువులప్రకారముమీటింగులలో (అటెండుఅవుతూ) హాజరవుతూ సంఘమువారి వృద్ధినిమిత్తము తగిన ఉపన్యాస ములు యిస్తూ విద్యాభివృద్ధిచేయతగినవాటిని యీ బనియందు నియమింపవలెను.

5 నవుకరు—వీను కుర్రవాడుగావుండవలెను జిల్లా లేక సెంట్రలుకమ్మిటీవారి అఫీసు కనిపెట్టుకొని సెక్రెటరీయొక్క ఆజ్ఞప్రకారము నౌకరీచేస్తూయుండవలెను.

6. జిల్లా లేక సెంట్రలుకమ్మిటీవారి ఆఫీసు నిమిత్తము విశాలమయిన యొక గృహమును యేర్పాటుచేయవలయును. ఈ గృహమునందు యెవ్వరు కాపురమొనర్చియుండ కూడదు.

సంఘమువారు సంపాదించిన ద్రవ్యోపయోగ మెట్లు చేయవలెననుట.

ఈ రెడ్డిమహాజన సంఘమువారియొక్క ప్రయత్నముల చేత సంపాదింపబడిన ధనము కేవలము విద్యాభివృద్ధినిమిత్తమని యేమనవారందరునూ పూర్ణముగా తెలుసుకొనియున్నారు

గనుక అందును గురించియధికముగా చర్చింపనవసరము లేకపోయి నను యిక్కడకొంచముగా వివరింపవలసియున్నది.

ఈప్రకము సెంట్రలుకమ్మిటీవారు వ్యయము చేయవల సిన విధమును చెప్పుచున్నాను.

1. పోస్టేజీకర్చుల నిమిత్తము అనగా యీకమ్మిటీవారు సబుకమ్మిటీలు అని చెప్పబడే తాలూకా కమ్మిటీలువారికిగాని గ్రామపంచాయతీ కమ్మిటీలువారికిగాని వర్తమాన పత్రికల వారికిగాని, పుస్తకములనిమిత్తము కంపెనీలవారికిగాని యేదైన అవసరములు తటస్థించినపుడు గవర్నమెంటుఆఫీసరుగార్లకుగాని వ్రాయబోవువుత్తరములు, అర్జీలువగయిరాలు పోస్టుద్వారా పంపించవలసివచ్చినపుడుటపాకూకలఖర్చు అని తెలియవలయును.

2. స్టేషనరీ అనగా కాగితములు, కవరులు, కలములు పెనసలులు, సిరా, సూలుదారములు, సూదులు, వీటి ఖరీదులు నిమిత్తమయ్యేఖర్చు.

3. సంఘమువారియొక్క యుపయోగనిమిత్తము వల యునపుడుకాగితములచ్చువేయించుటకుగాను తగులుబడిఅయ్యే ఖర్చులు.

4. జిల్లా లేక సెంట్రల్ కమ్మిటీవారివలన శాంక్షను కాబడిన యెస్టాబ్లిషుమెంటు జీతములుఖర్చులునిమిత్తము.

5. సాదరుఖర్చులు—పయినుంచి రాబడిన కూలీలకు కూలిగాని భత్యములుగాని యివ్వబడినపుడు వాటిఖర్చు

6. సంవత్సరమున కొకతూరి జరిగెడు బంధు మహాజన సభలో కాబోయెడి ఖర్చులు అనగా మహాజనసభనిమిత్తము పందిరులు, పాకలు కట్టించుటకు బంధుబృందమునకు భోజనముల ఖర్చులు. ఆసమయమునందు సెంట్రలుకమ్మిటీవారిచే నిర్ణయింపబడిన వుత్సవములఖర్చులు యిత్యాదులును.

7. తగుమనుష్యులకు సత్కారములు—అనగా మన రెడ్డిమహాజన సంఘముయొక్క శ్రేయస్కరమును కోరి మన యందు ప్రేమచే దయచేయు మహాత్ములకయ్యెడిఖర్చులు.

8. సంఘమువారియొక్క విద్యాభివృద్ధి విషయమైన ఖర్చులు. ఇందునుగురించి వివరముగా చెప్పుచున్నాను.

ఈ గంజాంజిల్లాలో మన రెడ్లసంఘమునందు చేరిన దరోబస్తు గ్రామములనుండి వసూలుకాబడిన పైకముపయిని వివరించిన 1, 2, 3, 4, 5, 6, 7, నెంబరుల బాబతుఖర్చులక్రిందను పోగా శేషించిన యావత్తుపయికమును యీ నెం. 8 రుగల విద్యాభివృద్ధి నిమిత్తము ఖర్చుపెట్టబడును.

ఈ జిల్లాలో యేదో పల్లెటూరుతప్ప తక్కిన అన్ని గ్రామములలోను లోకలుబోర్డు పాఠశాలలుగాని, యెలిమెంటరీ

పాఠశాలలుగాని వుంటున్నవి. వాటిలో మనబాలురను ప్రవేశపెట్టి పట్టుదలగా చదువుచెప్పించుట సుశ్రేయము. తక్కిన పెద్దవాండ్లు విద్యావిషయమై ఆపాఠశాలల యుపాధ్యాయులకే తగునుచితమైన జీతములు యేర్పాటుచేయించి రాత్రిభాగములందు చదువుకొనవలయును ఆ యుపాధ్యాయునికి నిర్ణయమైన వేతనము యీసంఘమువారు యిచ్చుకొనుటకు బాధ్యులయివుంటున్నారు.

రాత్రికాలమునందు చదువుకుంటేగాని పెద్దలకు విద్య రాదు. గనుక పూర్వపు తెనుగు పెద్దబాలశిక్షలను పుస్తకములు తెప్పించుకొని మొదటినుండి అంతమువరకు పూర్ణముగా చదివినయెడల ప్రపంచజ్ఞానము, నీతి, నాగరికతయు పూర్ణముగా తెలియును.

పగటి చదువనునది పెద్దసంసారులు, ధనవంతులగు వారికితప్ప సాధారణ సంసారులకును బీదవాండ్లకును జరగదు. ఇదిగాక మనము పంటకాపులమై యున్నందున పగటికాలము నందు వ్యవసాయపు పనులందు పడియుందుము. అందువలన పెద్దలకుగాని పిన్నలకుగాని, తీరుబాటుకలిగియుండదు. మనలకు వృత్తిధర్మమైన వ్యవసాయమువదలిపెట్టి చదువుకొనుమంటే యెవరికిన్ని ఆశయుండదు గనుక సకలమయినవారున్నూ పగటి కాలమునందు తమ వృత్తిధర్మమును నడపుకుంటూ, రాత్రి కాలమునందు బాలురు, బాలికలు పెద్దవాండ్లుకూడా పట్టుదలగా రాత్రిపాఠశాలలందు చదువుకొనవలయును. ఉపాధ్యాయుల

యొక్క వేతనములు మనసంఘమువారు యిచ్చుచుంటున్నారు గనుక శ్రద్ధగలవారయి చదువుకొనవలయును.

ఈసంఘమువారివలన వసూలుకాబడే యావత్తు పైకము పైని వివరించినప్రకారము (Night Schools) రాత్రిపాఠశాలలనిమిత్తమే ఖర్చుపెట్టబడును. ఈ మహాకార్యము సానుకూలముగా నెరవేర్చగలందులకు మనకులము వారందరును అతిజాగరూకతతోను, శ్రద్ధతోను పట్టుదలతోను పాటుపడవలయునని సభాసదులందరును కోరబడుచున్నారు.

ఈ మహాకార్యము నెరవేర్చుటయందు మన కులము వారందరికీ సమానాధికారము కలిగియున్నది. "దేవుని పెండ్లికందరూ పెద్దలే" అను సామెత ననుసరించి సోదరధర్మములను పాటించి విద్యాభివృద్ధికై మీ మీ శక్తివంచనలు లేకుండా పాటుపడుచుండవలెనని కోరుచున్నాడను.

సమాప్తము.

గంజాం మండల రెడ్డిమహాజన సంఘము.

ఈమహాజనసంఘము స్థాపించుటకు కారణభూతులైన వారిద్దరు.

1 సుంకర నారాయణరెడ్డిగారు-ఛత్రపురం.

2 ఆసినీలాద్రిరెడ్డిగారు-లొద్దపుట్టి.

ఈయుభయులలో మొదటివారు ప్రసిడెంటుగను రెండవవారు సెక్రటరీగను వెలసి మొదటినుండి పట్టుదలతో పాటుపడి బంధుబృందమున కచ్చు నోటీసులు బంపిరి.

నీలాద్రిరెడ్డిగారు యిటీవల నుద్యోగముపైని కర్నూలుజిల్లాకు వెళ్ళినందున, నారాయణరెడ్డిగారు చాలా ప్రయాసపడి ఈ మహాజనసభ కూడునవరకు కృత్యాద్యవస్థల నొంది తుదకు కార్యనిర్వాహకులైరి.

1918 సం॥రం మార్చినెల తే 24,25 దీలను లొద్దపుట్టి గ్రామములో జరిగిన యీ ప్రథమ సభయందు :—

మ. రా. రా. ఆసి తమ్మయ్యరెడ్డిగారు, ప్రసిడెంటుగను
,, చాట్ల జగన్నాయకులు రెడ్డిగారు, సెక్రటరీగను
,, దల్లి జగన్నాయకులు రెడ్డిగారు మేనేజింగు మెంబరుగను

ప్రకృతము పని చేయుచుండుటకు బంధుబృందమువల్ల నియమింపబడిరి. యికముందు రాబోవుసభలో ప్రసిడెంటు, సెక్రటరీలుగ నుండుటకు తగినవారిని యేర్పాటు చేసుకొనుటకు సంఘమువారు యోచించుకొని అంతవరకు పైనుదహరించిన ముగ్గురివల్లను పనులు జరిగించుచుండుటకు సంఘమువారు తీరుమానించుకొనిరి.

గంజాం రెడ్డిమహాజన సంఘమువారు

1918 సం॥రం మార్చినెల తే 24, 25 దీలను ఇచ్ఛాపురప్రాంత లొద్దపుట్టి గ్రామములో జరిగించిన మహాజనసభలో తీరమానించుకొనిన వుద్దేశములు :—

I మన బ్రిటిషుచక్రవర్తియైన పంచమ జార్జిగారికి యీ రెడ్డి మహాజనసభవారు పరిపూర్ణ రాజభక్తిని జూపుచు త్వరితముగా మిత్రమండలమువారు ప్రస్తుతమహాయుద్ధములో జయమొందుదురుగాక యనిప్రార్థించుచున్నారు.

ఆశి తమ్మిరెడ్డి ప్రశిడెంటు

II రెడ్డిమహాజనసభ.

ఈ సభయొక్క ముఖ్యోద్దేశములు రెడ్డిసంఘము వారియొక్క విద్యాభివృద్ధి కొరకున్ను, సాంఘిక, అర్థిక, రాజకీయసంస్కరణోన్నతి సాధనముకొరకున్ను.

ii ఈ వుద్దేశములు తాలూకా కమ్మిటీవారివలనను జిల్లా ప్రతినిధ్యముఖ్య కమ్మిటీవారివలను ప్రతిసంవత్సరము జిల్లా సాముదాయముయొక్క సంవత్సరీక సంఘమువల్లను సఫలము కాగలందులకున్ను.

iii పయివుద్దేశములు నెరవేర్చుటకుగాను ఆయా తాలూకాల కమ్మిటీవారు వారివారిస్థానములయందు రెడ్డిమహాజనులకు పైవుద్దేశములు ప్రచారింపుచు విద్యాభివృద్ధి కొరకున్ను

సంఘసంస్కరణ కొరకున్ను పాటుపడుచు సావత్సరపు రిపోర్టు సెంట్రల్ కమ్మిటీవారికి పంపించుచుండవలయును.

III ప్రయిమరీ యెడ్యుకేషన్ — అనగా ప్రథమ విద్యావిషయము.

ప్రతి రెడ్డి మహాజనులున్ను ప్రారంభ విద్యాలయములు తమ గ్రామములలో స్థాపించి బాలురకు, బాలికలకు విద్యాభ్యాసము చేయించవలయును. ఇట్లు,

మ. రా. రా. సుంకర నారాయణ రెడ్డిగారు

మ. రా. రా. సాకి సారథి రెడ్డిగారు.

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. కాయి పాపయ్యా రెడ్డిగారు.

బలపర్చిరి :—

మ. రా. రా. చాట్ల పరశురామ రెడ్డిగారు.

బలపర్చిరి :—

IV బాల్య వివాహములు అనర్థములనిన్నీ దురాచారములనిన్నీ ప్రచురపరచ తగినంతవరకు మానిపించవలయును. ఇట్లు.

మ. రా. రా. చాట్ల జగన్నాయకులు రెడ్డిగారు

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. ఈదురు మల్లయ్యా రెడ్డిగారు.

బలపర్చిరి :—

మ. రా. రా. ఆసి జగ్గయ్యరెడ్డిగారు

పోషించిరి :—

V రాజకీయ విషయములలో గంజాంజిల్లా ప్రజా ప్రాతినిధ్య సంఘమువారితో తోడ్పడి వారితో సహకారిగా నుండవలసినది ఇట్లు.

మ. రా. రా. వడెమ దాసురెడ్డిగారు

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. సోడి చంద్రారెడ్డిగారు

,, దల్లిజగన్నాయకులురెడ్డిగారు

బలపరిచిరి :—

VI గ్రామపంచాయతీలందును, లోకలు బోర్డులందు, గవర్నమెంటు వుద్యోగములందును రెడ్డిమహాజనులకు తగినంత ప్రాతినిధ్యము **(Representations)** కావలయునని మ. రా. రా. శ్రీ కలక్టరుగారికిని గవర్నమెంటు వారికిని తెలియపర్చుటకు ఈ క్రిందనియమించిన కమ్మిటీవారిని, యేర్పాటు చేయడమయినది. సదరు కమ్మిటీవారు త్వరలోను గవర్నమెంటువారికి నొక **(Memorial)** అనగా జ్ఞాపకార్థమైన విజ్ఞాపననును పంపించుటకు అధికార మివ్వడమయినది.

ఇట్లు.

మ. రా. రా. యిసురు అప్పలస్వామిరెడ్డిగారు

ప్రస్తాపించిరి :—

మ. రా. రా. దక్కత బంకారెడ్డిగారు

,, పైల అప్పలస్వామిరెడ్డిగారు

,, బడే నీలయ్యరెడ్డిగారు.

బలపర్చిరి :—

అందుకు కమ్మిటీ.

మ. రా. రా. ప్రసిడెంటు ఆసి తమ్మయ్యరెడ్డిగారు,

1	మ. రా. రా.	యిసురు అప్పలస్వామిరెడ్డిగారు.
2	,,	చాట్లజగన్నాయకులురెడ్డిగారు.
3	,,	చాట్ల పరశురామరెడ్డిగారు.
4	,,	దల్లి జగన్నాయకులురెడ్డిగారు.
5	,,	పైల అప్పలస్వామిరెడ్డిగారు.
6	,,	సుగ్గు బాలాజీరెడ్డిగారు.
7	,,	బుడ్డాన లత్సయ్యరెడ్డిగారు,
8	,,	లంక అప్పయ్యరెడ్డిగారు.
9	,,	వడ్డెము దాసురెడ్డిగారు,
10	,,	కాయి పాపయ్యరెడ్డిగారు.
11	,,	వుప్పాడ తోగులురెడ్డిగారు.
12	,,	బడే నీలయ్యరెడ్డిగారు.
13	,,	రెడి రామస్వామిరెడ్డిగారు.

గంజాం రెడ్డిమహాజన సంఘము

వారితరపున తగుమనుష్యుల శుభాగమనమును గురించి

సభా కార్యదర్శిగారు చదివిన.

పద్యములు.

ప్రెసిడెంటు ఆసి తమ్మయ్య రెడ్డిగారినిగూర్చి,

సీ॥పం॥ మహితమైనట్టి గంజాముమండలమున
బరగుసీలొద్దపుట్టిని భవ్యముగను
గూడు రెడ్ల మహాసభగూర్చి యాసి
తమ్మయాఖ్యుండు పడుపరితాపమంత
సార్థకంబయ్యె నితడెంత సద్యశుండొ.

సీ॥ తల్లిదండ్రులబుణంబెల్ల దీర్పగజాలు
ఘనులనందనులను గాంచినావు
సౌమ్యతతో బంధు సమ్మేళనమొనర్చి
మంచియశంబును గాంచినావు
నయమార్గమునుదప్పనని బూనిశపథంబు
పట్టిపట్టినపట్టు మెట్టినావు
బంధుబృందంబును బహుప్రీతితోడరా
ఖించియశంబును గాంచినావు
భళిరనీవంటి సాహసభరితుడైన
దాతవర్ధిల్లవలయునా తారకముగ

కలితశ్రీయాసివంశాబ్ధి కులపవిత్ర
కీర్తిహిమధామ తమ్మయమూర్తినామ 2

సీ॥ ఏయింటజూచిన నెమిలతోడవివాహ
సన్నాహసంభ్రమ సరణియుండె
అరయనెవ్వారిమాట లాలకించిన రెడ్ల
సభవార్తవిశుల సరగజొచ్చె
మనపురంబుననెప్డు మహితమా సభమాట
వినగనలేదను వెలదిగములు
కనులారజూతుము గడుసంతసమునని
బల్కిగంతులువైచు బాలకులును
పరమసంతోషభరితులై బరగుచుండ్రి
పుడమిలోపలనీ లొద్దపుట్టియందు
ఆసికులవార్ధి చంద్రుండుననగనొప్పు
తమ్మిరెడ్డెంతధన్యుడో ధరణిలోన 3

మ. రా దా పాకల నారాయరావునాయుడుగారు

B. A., B. L.

సీ॥ పరమపావనమైన పాకలవంశాబ్ధి
చంద్రుడౌశ్రీకృష్ణసాంద్రయశుని
గాదిలితనయుండు ఘనగుణుండనుపమ
సరససుధావచో సాగరుండు

నిరుపమగంభీర నీతికోవిదుడును
చాతుర్యవాగ్జాల పటులధార
రాజితాకార నారాయణరాయప
రాక్రమశాలియు విక్రముండు.
ఆ॥గీ॥ దర్శనంబొసంగి ధన్యతజేసిరి
సాదరమున రెడ్డి సంఘమిపుడు
సుస్వభావులెలమి సూటిగసత్కార్య
ములకుసదుగు ముందువెలయనిక్క.

మ. రా. రా. కోకా అప్పారావునాయుడుగారు.

B. A., B. L.

,, యిమ్మానేనినట్రాజారావు నాయుడుగారు.

గీ పం॥ రహినికోకాన్వయుం డప్పారావునిమ్మ
నేనినట్రాజరావులు నేగుదెంచి
వసుధలోపల మ్మానసభవర్ధిలంగ
జేయమృదుమాధురీ వచోజృంభణముల
నీతిదెల్పిరిమాకు సంప్రీతిగాగ.

మ. రా. రా, రాయసాహెబ్. అ. పరశురామపాత్రులుగారు.

B. A., B. L.

తే॥గీ॥ శ్రీకరంబగు ననఘులచెల్మియరయ
క్షీరనీరపునాయంబు చెందుగాదె

పాత్రిపుగోరితిమింక మీపజ్జనిప్పుడు
రాయసాహెబు శ్రీపర్శురామపాత్రి.

సీ॥ అవనిగౌరవనీయులగుచు ఖ్యాతినిబొంది
రాయసాహేబుయి రహింజలంగి
ఇంగ్లాండుమొదలగు నెల్లదేశంబుల
గాంచిసత్కీర్తిని బొందిమరియు
నాంధ్రదేశంబున సాంద్రతగల్గిన
ప్రజలకునుపకార పథముజూప
సన్నిటసభలలో నగ్రాసనాధిప
త్యములనువహింయించి యశముగాంచు
నన్నెపుకులాబ్ధి చంద్రుడీయనఘవరుడు। రాయసాహేబు
శ్రీపర్శురామపాత్రి। మాళివిద్వేయరెడ్ల సమాజమిపుడు
పరమహానసమొందెనో భవ్యులార. 2

తే॥గీ। రమ్యమైనట్టి గంజాము రాజ్యలక్ష్మి। ఫాలమునసుందు
కస్తూరితిలకమనగ। బరగునన్నెపుకులజుడు భవ్యయశుడు
పర్శురామావతారుడే బరగనితడు. 3

తే॥గీ॥ అలగునీరెడ్లసంఘమీ యవనిగోన। వృద్ధిగానుండురీతి
సమృద్ధిగాను। నేర్పిపుణ్యంబు గనుమయ్యనీతిచరిత
రాయసాహేబు శ్రీపర్శురామపాత్రి. 4

తే॥గీ। రాజితంబగు నీబంచరత్నమాల। జగతిలోపలనీరెడ్డి
సంఘమిపుడు! మీకునర్పణజేసిరి ప్రాకటముగ
రాయసాహేబు శ్రీపర్శురామపాత్రి. 5

లొద్దపుట్టి ది 25-3-18. సభాకార్యదర్శి.

"ఆంధ్రపత్రికాశిక" మార్చి తే27 దీని ప్రచురమునుండి

గంజాము మండలములోని రెడ్డిసోదరులు, ఇచ్ఛాపురము దగ్గరనున్న లొద్దపుట్టి గ్రామమున, శ్రీయుత ఆసి తమ్మయ్య రెడ్డిగారి యాజమాన్యముక్రింద రెడ్డిమహాజనసభ నొక దానిని నిర్వహించినట్లు ఇపుడే తంత్రీసందేశమువలన తెలియవచ్చినది. గంజాముమండల రెడ్డిసోదరులందరు మావందనములకు పాత్రులు ఈ రెడ్డిసోదరుల ప్రోత్సహించిన శ్రీయుత రా॥ సా॥ పాత్రుడుగారు, కోకా అప్పారావునాయుడుగారు మొదలుగాగల బ్రాహ్మణేతర ప్రముఖులందరు స్తుతిపాత్రులు.

గంజాం రెడ్డిమహాజనసభ.

బ్రాహ్మణేతర మహావ్యక్తి గంజాము మండలముగూడ తేజోవంతము రూపించుట యానందజనకమగుచున్నది. ఈ మహావ్యక్తికి దైవబలము కలదు. దైవబలముగల వ్యక్తికి ఆటంకములు తృణప్రాయములు ఈ వ్యక్తినొకరిజెరపబట్టలేదు తన్నాశ్రయించిన వారిని బాగుచేయుటయే యీ వ్యక్తియొక్క యుద్యమము, కాబట్టియే యీ వ్యక్తిమాటువడక, నిర్భీకరమై, నిష్కళంకమయి, నిశ్చలమయి, నిరంతరాభినివేశపూరితమై, నిఖిలజన సమాదరపాత్రమయి, నిత్యానంద సంధాయకమై ప్రతిమండలమందును వ్యాపించుచున్నది. ఇదియిట్లగుట బ్రాహ్మణేతర మహాజనసంఘముల పుణ్యఫలమని భావించుచున్నారము.

గంజాము మండలమునంగల రెడ్డిమహాజన సోదరులు మేలొక్కని, ఇచ్ఛాపురము దగ్గరనున్న లొద్దపుట్టిగ్రామములో, గొప్పమండప మొకటి నిర్మించి, దాన, శ్రీయుత ఆసి తమ్మయ్య రెడ్డిగారి యాజమాన్యముక్రింద నొక రెడ్డి మహాజన సభనుగావించి యీ క్రింది విషయములంజూర్చి యేకగ్రీవముగ, తీర్మానములంజేసిరని వ్రాయుటకు జాలసంతసించుచున్నారము.

తీర్మానవిషయములు.

1. రాజభక్తి.
2 విద్య.
3. బాల్యవివాహములు.
4. ఉద్యోగములయందు రెడ్డి ప్రాతినిధ్యము
5. స్థానిక ప్రతిష్ఠాపనములయందు రెడ్డిప్రాతినిధ్యము.
6. మండలసభా నిర్మాణము.

ఈ రెడ్డిమహాజన సభ ఈ నెల 24, 25 న తేదులను బహుజనప్రదముగ జరిగినట్లు తెలియుచున్నయది, గంజాము మండలములో గల యన్నితాలూకాల నుండియు, నీ మహాజనసభకు ప్రతినిధులు వచ్చియుండిరి, ప్రతినిధుల సంఖ్య 2000 రా॥సా॥ పాత్రుడుగారు, కోకా అప్పారావునాయుడుగారు, నారాయణరావు నాయుడుగారు, నటరాజరావునాయుడుగారు. రామమూర్తిపట్నాయకుగారు రెడ్డిసోదరులకీవిషయమునజాల తోడ్పడిరని వినుటకానందభరితుల మగుచున్నారము. సభ

మహోత్సవముతో నిర్వహింపబడెను. రెడ్డిమహాజనసభకు, రాబోవు పదాదికి, నౌపడా వాస్తవ్యులగు శ్రీయుత సాడి అప్పలస్వామిరెడ్డిగారు అగ్రాసనాధిపతిగ నెన్నుకొనబడిరి. రాబోవు రెడ్డిమహాజనసభ యిచ్ఛాపురమున జరుగును, 2 వ తేది సాయంకాలము లొద్దపుట్టి గ్రామములో గొప్ప యూరేగింపు ఉత్సవము జరిగెననియు, దదుత్సవము తమ్మయ్యరెడ్డి, అప్పారావు నాయుడుగార్ల యాధిపత్యమున జయప్రదముగ నిర్వహింపబడెననియు తెలియుచున్నది. ఇంగ్లీషుబ్యాండు రెండుదినములు వినోదముగ మేళము సేయుచుండెననియు గంజాముమండల బ్రాహ్మణేతర మహాజనసోదరులు దాసీనమును వదలిరనుట కీ రెడ్డిమహాజనసభయే తార్కాణమనియు గంజాముమండల విలేఖకుడు వ్రాయుచున్నాడు.

ఆ న ం ద ము ! అ త్యా న ం ద ము !

బ్రహ్మానందము! నెల్లూరు రెడ్డిసోదరులి: నలుకే యున్నామనిరి. ఆంధ్రమండలము లందలి రెడ్డిసోదరులు, మంపలగంజాము రెడ్డిసోదరులను మార్గప్రదర్శకులుగ గైకొని తక్షణముస్వసంఘోద్ధరణముంగూర్చి సహాయము సేయుట సమంజసమని చేయుచున్నారము. శ్రీయుత కోకా అప్పారావు నాయుడుగారు, గోదావరిజిల్లా రామచంద్రపురము తాలూకాలోని రెడ్డిసోదరులకీ సందేశముం దెలిపెదరుగాక యని వేడుచున్నారము.

EXTRACT FROM "JUSTICE"

REDDY CONFERENCE AT LODDAPUTTI

Loddaputti is a small village. 2 1/2 miles distant from Ichapur, mostly inhabited by Reddies and a central place for the Reddy villages. The population of the village does not exceed 1,000 and all the houses are tached ones In such an unimportant place, a conference of Reddies of Ganjam District was held on the 24th and 25th instants.

The Conference held its sittings in a cross shaped pandal erected for the purpose in a cluster of fields just at the entrance into the Village of Loddaputti, to accomodate about 3,000 persons. It was tastefully decorated and the whole ground was well matted. Tricoloured flags were flying in front of the pandal. A separate shed was constructed for feeding purposes.

FIRST DAY'S PROCEEDINGS

Before the appointed time, representative Reddies from all quarters poured in large numbers. The passenger train from Berhampur brought a large contingent of Reddies from Berhampur, Golanthra, Ichapur and other places and also the following gentlemen from Berhampur—Messrs. Koka Apparao Naidu, Vakil; P. Narayana Rao Naidu, Vakil and I. Natrajarao Naidu, landholder, who specially came to co-operate with the organisers to make the conference a success. Some 2,500 people, assembled in that pandal with eager hearts and smiling faces, with all the simplicity of Indian peasantry but yet with the ambition to rise and assert their position and status in every day life. The

Reddy ladies of the village of Loddaputti gathered in numbers and sat at the south eastern wing of the pandal to witness the proceedings.

Just at 3-15 P. M. the proceedings began. Sunkara Narayana Reddy of Chatrapur, in a neat speech, proposed M. R: Ry. Asi Tammayya Reddigaru, Karji of Loddaputti, to the chair It was duly seconded by Chatla Jaganaikulu Reddy of Ichapur and supported by Dalli Jaganaikulu Reddy of Ballipoda Then the President took the chair amidist cheers, Mr. Koka Appa Rao Naidu offerred a short prayer in Telugu invoking Him to bless the Sabha. After a few remarks made by the President. Mr. Behara Ramamurthi Patnaik of Anakapally who took active interest in the conference, read a very interesting paper on the history of the Reddies wherein he dealt at length how Reddies were rulers at one time, how the community produced poets like Malla Reddy, a native of Bicavolu. In the days of Ibrahim. one of the Golconda Nawabs, and how 500 years back, during the time of Rajha Niladri Reddy whose, conquests extended as for as Simhachalam, Calingapatnam Chikati and Chilka Lake, some of the Reddies migrated to this district, thereby concluding that the Ganjam Reddies are kinsmen of Reddies in other parts. Then he described a few of the social evils rampant among the Ganjam Reddies and said that education is the panacea for these evils and exhorted them to educate their children. Mr. P. Narayanarao Naidu addressed the audience and dwelt at length on the non-Brahmin movement and the work of *Justice* and *Andhraprkasika* and explained how this conference was only an offshoot of the non-Brahmin movement. Mr. K. Appa Rao Naidu spoke appreciating their idea of holding a conference to discuss their needs and grievances and social evils. Then the conference came to a close for the day.

Second Day's Proceedings.

On the 2nd day, the assembly increased in numbers. On this day the organisers were assisted by Rai Saheb A. P. Patro, K. Appa Rao Naidu, I. Natarajarao Naidu and Ramamurthy Patnaik. The President and Mr. Patro and others were taken in procession to the pandal with English band playing and the proceedings began at 1 P. M Then Mr. Patro addressed the audience for 45 minutes winning their applause. He dealt at length with the low position in which the non-Brahmin communities in general, and the Reddies of Ganjam in particular have been placed, how they were shut out hitherto from the portals of education, how they suffered so long under the yoke of the spiritual tyrant and how it was high time for the Reddies to shake off the trammels and assert their position amongst the other castes and communities. He afterwards mentioned some of the social evils amongst Ganjam Reddies—early marriage and drinking—and advised them to refer their disputes to the panchayats instead of rushing into courts. Then the following resolutions were taken up one by one and explained at length by Mr. Koka Appa Rao Naidu and passed.

(1) This conference of Reddies, while conveying its deep devotion and steadfast loyalty to His Majesty Emperor George V prays for the success of the allied arms in this war, (2) (a) The chief object of the Reddy Mahajana Sabha Ganjam are to promote the educational, social, political and material progress of the Reddy community of Ganjam

(b) These objects should be attained by the Taluk Cammittees and a District Central Committee and by holding an annual Conference.

(c) That the taluq committees should delegate the above objects amongst the Reddies their respective taluqs and work for the educational and social uplift of the community and that they should send annual reports of their work to the District Central Committee.

Moved by Sunkara Narayana Reddy.

(d) That primary education at least should be imparted to every Reddy boy and girl by starting primary schools in Reddy Villages.

Moved by Sadi Sarathi Reddy.

(4) This conference resolves that the evil custom of early marriage is injurious to the community and it should be abolished.

Moved by Ch. Jaganaikulu Reddy.

(5) That this Sabha should co-operate with the Ganjam District Peoples Association in all political matters.

Moved by V. Bapu Reddy.

(6) A committee of the following gentlemen should be formed to draw up a memorial with regard to the inadequate representation of Reddies in services, Panchayats and Local Boards and submit the same to the Madras Government and the Collector of Ganjam.

Moved by I Apppalaswmy Reddy Secondly.

At this stage the conference rose for lunch. Again the conference met at 3 45 P. M and elected Mr. Sady Appalaswamy Reddy. an influential landlord of Naupada as President and a central committee was formed. The conference was invited for the next year to Ichapur. In the end Mr K. Apparao Naidu addressed them to continue the work begun so enthusiastically and not to alter on the onward march of progress and described the evils of drinking and advised them to subscribe for 'Andhraprakasika'. A few verses in praise of the President were read by Ramamurthy Patnaik and he and Appa Rao Naidu were garlanded. Then the conference came to a successful close at 5 P. M. A grand procession was arranged through the 2 main streets of the village of Loddaputti with the English Band in attendance.

The arrangements made for visitors and delegates were splendid and all credit is due to Messrs Sunkara Narayana, Asi Niladri Reddy and Thammayya Reddy and Chatla Jaganaikulu Reddy who worked heart and soul for the success of the conference.

Printed at S. S. Sindhu Press, Berhampore

శుద్ధపత్రిక.

		తప్పు.	ఒప్పు.
V.	7.	కృతార్థుడ	కృతజ్ఞుడ
VII.	11.	అప్పలస్వామి	అప్పలస్వామియు.
		"ఉపన్యాసములో",	
1.	7.	నీడెప్రెపె	నీదుప్రేపె.
3.	18.	కషంబులు	కష్టంబులు.
		"చరిత్రములో",	
12.	9.	ఈ వంశము	ఈ హంశము.
14.	7.	భవంతిచి	భవంతిచ.
,,	10.	లక్ష్మణో	లక్షణో.
17.	18.	మివాండ్లు	మీవాండ్లు.
26.	22	పవిత్రంబులె	పవిత్రంబులై,
33.	6.	కకాస్రష్టి	కలాస్రష్టి.
41.	20.	నవలంభించుట	నవలంబించుట.

END OF
TITLE